# తెలుగు జ్యోతి

తెలుగు కళా సమితి వారి సారస్వత మాస పత్రిక

# Telugu Jyothi

A Literary Magazine from
The Telugu Fine Arts Society, Inc.








లక్ష్మీం క్షీరసముద్రరాజ తనయాం
శ్రీ రంగధామేశ్వరీం||
దాసీభూత సమస్తదేవ వనితాం
లోకైక దీపాంకురాం||
శ్రీ మన్మంద కటాక్ష లబ్ధ విభవ
బ్రహ్మేంద్ర గంగాధరాం||
త్వాం త్రైలోక్య కుటుంబినీం
సరసిజాం వందే ముకుందప్రియాం||

మాణిక్యవీణా ముపలాలయంతీం
మదాలసాం మంజుల వాగ్విలాసాం||
మహేంద్ర నీలద్యుతి కోమలాంగీం
మాతంగకన్యాం మనసా స్మరామి||
చతుర్భుజే చంద్రకళావతంసే
కుచోన్నతే కుంకుమరాగశోణే||
పుండ్రేక్షు బాణాంకుశ పుష్పచాపహస్తే
నమస్తే జగదేకమాతః||

యా కుందేందు తుషార హార
ధవళా యా శుభ్ర వస్త్రాన్వితా||
యా వీణా వరదండ మండిత కరా
యా శ్వేత పద్మాసనా||
యా బ్రహ్మాచ్యుత శంకర
ప్రభృతిభి ర్దేవై స్సదా పూజితా||
సా మాంపాతు సరస్వతీ భగవతీ
నిశ్శేషజాడ్యాపహా||

## పాఠకులకు దేవీ నవరాత్రి, దసరా, దీపావళి శుభాకాంక్షలు

## Devi Navarathri, Dasara & Deepavali greetings to our readers

[redacted]

TFAS Home Page: www.tfas.net

Bulk Rate
US Postage
[redacted]

Address Service Requested

August/September 2000

# ABSON IMPORTS, INC.

1628 Oak Tree Road, Suite #4
Edison, NJ 08820 (opp. Burger King)
TEL: (732) 205-1515; FAX: (732) 205-1516

email: absil@aol.com

On other days by appointment only

నాణ్యత కలిగి అపురూప నైపుణ్యతతో తీర్చిదిద్దిన
మా షోరూమును సందర్శించండి
మీ సలహాలు మాకు అత్యంత ప్రీతికరం

We carry Freshwater Pearls, Coral, Goldstone, Jade & Semi-Precious Beads, Readymade Semi-Precious Stone Necklaces ... and much, much more! You are invited to come and visit our new showroom and

## TAKE ADVANTAGE OF OUR GOOD QUALITY & PRICES

*On Other Days By Appointment Only*





1096/997

తె.క.స. సభ్యులకు,

నమస్కారములు. ఏప్రిల్-మే నెల తెలుగుజ్యోతి పత్రిక మధ్య పేజీలలో తె.క.స. క్రొత్త రాజ్యాంగ విధానములను ప్రకటించినాము. ఇంతవరకు ఎవరినుండీ మాకెటువంటి ప్రశ్నలు, అభ్యంతరములు లేవు. కనుక - దీపావళి కార్యక్రమంరోజున క్రొత్త 'బై లాస్' అమలులోకి రాగలవు.

'కుంటి ప్రశ్నలు' శీర్షిక ముగించడమైనది. వచ్చే సంచికలో 'పాటలోని మాట' శీర్షిక ప్రారంభించనున్నాము. ఆగస్టు 13వ తేదీన జరిపిన వనభోజనమునకు చలి, వర్షం ఉన్నప్పటికీ 75 మంది రావడం విశేషమే! సెప్టెంబరు 2,3 తేదీలలో 'డాలస్' నగరంలో తానా ప్రాంతీయ సభలు జయప్రదంగా జరిగినవి. ప్రఖ్యాత సినీకవి శ్రీ వేటూరి సుందర రామమూర్తి గారు తానా సభల ఆహ్వానంపై అమెరికాయాత్ర చేసి తిరిగి వెడలినారు. (వివరములు తె.క.స. వార్తలలో)

నవంబరు, డిసెంబరు నెలలో తె.క.స. వారు ఇ-మైల్ ప్రోగు చేస్తున్నారు. మీ ఇ-మైల్ అడ్రసులతోబాటు, త్రైరాష్ట్రములలో మీకు తెలిసిన తెలుగువారి ఇ-మైల్ అడ్రసులుకూడ activities@tfas.netకు పంపగలరు. సాంస్కృతిక-సారస్వత కార్యక్రమములకే కాక, అత్యవసర పరిస్థితులలో - త్రైరాష్ట్రములలోని తెలుగువారందరికి ప్రత్యేక వివరాలు స్వల్ప వ్యవధిలో అందజేయాలంటే, ఇ-మైల్ తెలిసిఉండటం మంచిది. చిరునామాలను భద్రంగా దాచి బ్లైండ్ కాపీ నోట్సు పంపగలము.

సెప్టెంబరు నెలలో దేవీ నవరాత్రుల ఉత్సవాలతో పాటు త్రైరాష్ట్రములలోని తెలుగువారికి సినీతారల ప్రోగ్రాం, వెంపటి నృత్యం, ఆనంద్ బృందగానం, పి.సుశీల కచేరి, గుజరాతీ వేడుకలు- విరామం లేకుండా జరిగాయి. పెద్ద కార్యక్రమములన్నీ ఇలా వరుసగా ఈదేశం వచ్చి క్రమం తప్పకుండా న్యూయార్కు, న్యూజెర్సీలలో ప్రోగ్రాములివ్వడంలో చాలవరకు కార్యక్రమాలు ఆర్థికంగా దెబ్బతిన్నాయి. త్రైరాష్ట్రములలోని ప్రవాసాంధ్రులకు కళాపోషణతో పాటు నిత్య జీవితావసరములు తీర్చుకోవలసిన బాధ్యత కూడ ఉన్నదని ఇండియా నుండి విరివిగా వస్తున్న కళాకారులు తెలుకుకోవడం మంచిది.

16 సంవత్సరాల చరిత్రలో తొలిసారిగా 2000 సంవత్సరములో తె.క.స పూర్తి తానా సభ్యత్వం తీసుకున్నది. తానా సభ్యత్వం దేశవ్యాప్తంగా పెరిగి అమాంతంగా 6,000 నుండి 16,000 కు చేరింది. "ఇంతింతై, మరియు తానింతై, ప్రభారాశిపైనంతై, చంద్రునికంతయై" అంటూ పోతనగారు వామనుని వర్ణించినట్లు- సభ్యుల సంఖ్య ఆకాశాన్ని అందుకునేలా ఉన్నది. కానీ పెరుగుట విరుగుటకొరకే అని సుమతి శతకములో చదివినట్లు గుర్తు. తె.క.స. జీవితి సభ్యులందరికీ ఎన్నికల బాలెట్లు డిసెంబరు నెలలో రానున్నవి. మీ ఓటును జాగ్రత్తగా వాడుకోండి.

రాజకీయాలు మన ప్రవాసాంధ్రుల జీవితాలలో ముఖ్యమైన ఆట-వేట. దూరంగా వుండాలని మనం పారిపోయినా నీడలా వెంటాడే రాజకీయాలను, పట్టించుకోకుండా వదిలేస్తే అవి దూరమైపోవు. అపుడపుడు ఎదిరించి నిలబడి, విషయం పూర్తిగా గ్రహించి సమయానుకూలమైన చర్య తీసుకోవలసిన ఆవశ్యకత బాధ్యత మనకందరికీ ఉన్నదని గ్రహించండి.

గత రెండు సంవత్సరాలలో ఇండియాలో వరదలు, క్షామం సంభవించినమాట సర్వవిదతమే. అవిగాక తరచూ హృద్రోగం, లుకీమియాలంటూ వుత్తరాలు వ్రాస్తుంటారు. ముఖ్యంగా అమెరికాలో అకాలమరణం పాలవుతున్న వారి మృతదేహములను ఇండియా చేర్చటం మన బాధ్యత. ఇవన్నీ చూచి, తె.క.స. తరఫున ఎమర్జెన్సీ ఫండ్‌ను ప్రస్తుతం రెండువేల డాలర్లతో సృష్టించాము. సంవత్సరాంతంలోగా విరాళముల నివ్వకలిగినవారందరూ తె.క.స.కు ఇవ్వగలరు. సభ్యుల సహకారంతో జరిపిన బాలునైట్ కార్యక్రమం ఎమర్జెన్సీ నిధికి తోడ్పడింది.

తె.క.స. దీపావళి కార్యక్రమం నవంబరు 5వ తేదీన ఆదివారం 12:30 గంటలకు, మిడిల్‌సెక్సు కౌంటీ వొకేషనల్ టెక్నికల్ స్కూలులో జరుగనున్నది. మిలినియం సంవత్సరములో మేము జరుపనున్న యీ తుది కార్యక్రమమునకు మీరందరూ వచ్చి, పాల్గొని జయప్రదం చేయగలరని నమ్ముతున్నాను.

సభ్యుల కోరికపై తె.క.స. సంక్రాంతి సంబరాలు- జనవరి 14వ తేదీన పిల్లల కార్యక్రమం జరుపనున్నాము. వివరాలు వచ్చేసంచికలో..........

-జనని

---

**American Telugu Women's Organization**

(Tax ID: 11-3450928)

cordially invites you to the

**Third Annual Fund Raising Dinner**

**Indo American Cancer Institute and Research Center (IACIRC), Hyderabad**

on

Saturday, November 04, 2000

**Reception:** 5:30 p.m. to 7:00 p.m.

**Program:**
**Highlights of IACIRC**
**Keynote Speaker - Mr. Joseph Crowley**
**US Congressman**

**Entertainment**
**Dinner:** 9:30 p.m.

Donation: $200 per couple & $125 per person

**Grand Bay Marina Restaurant**

One Worlds Fair Marina
Flushing, Meadow Park
Flushing, New York

(718) 898 – 3663

*Call any trustee for reservations and directions.*

**Event Sponsor**: Drs. Roonie & Devineni Ratnam

# తెలుగు జ్యోతి


సంపుటి:16 ఆగస్ట్-సెప్టెంబర్2000 సంచిక: 6

The Telugu Fine Arts Society, Inc.
(A tax exempt and not for profit corporation)
10 Taylor Run, Holmdel, NJ 07733

తెలుగు కళా సమితి

**Editor:** Kidambi Raghunath, 1 Woodlake Drive, Piscataway, NJ 08854, P: (732) 463-0876, F: (732) 463-1221, email: kidambi1@aol.com

**Telugu Jyothi Committee:** Dr. Kidambi Raghunath, Dr. Murty P. Bhavaraju, Mrs. Bharati Bhavaraju, Mr. Bose Bethanapalli, Mr. Ramakrishna Chalikonda, Mr. Shanthikumar Chilumala, Dr. Prasad Chodavarapu, Dr. Janani Krishna, Mr. Diwakar Peri, Mr. Rao Potharlanka, Mrs. Prabha Raghunath, Dr. K. V. Rao, Dr. Devarakonda Srinivasa Rao, Dr. Kalasapudi Srinivasa Rao, Dr. Pemmaraju Venugopala Rao, Dr. Satyam Upadrashta, Mr. Anantha Sudhakar Uppala,



**Board of Trustees 2000 & 2001**

**President**
*Dr. Janani Krishna*
10 Taylor Run
Holmdel, NJ 07733
(732) 957-0404
president@tfas.net

**Vice-President**
*Mr. Neppalli Prasada Rao*
(732) 251-8326
vicepresident@tfas.net

**Secretary**
*Mr. Patri Raghava*
9/14 Stratford Apts.
Oldbridge, NJ 08857
(732) 316-9380
secretary@tfas.net

**Treasurer**
*Mr. Thoga Viswam*
(732) 396-4860
treasurer@tfas.net
826 Inman Ave
Edison, NJ 08820

**Annual Events**
*Dr. Satyaveni Rao*
((973) 335-7671
annualevents@tfas.net

**Membership Services**
*Mr. Seethala Ramakrishna*
(609) 936-9195
membership@tfas.net

**Community Affairs**
*Mrs. Avatapalli Seetha*
(609) 275-2802
communityaffairs@tfas.net

**Youth Affairs**
*Mrs. Kasinadhuni Radha*
(973) 366-2177
youthaffairs@tfas.net

**IT Services & Special Projects**
*Mr. Chilumula Shanthikumar*
(732) 389-3008
info@tfas.net

**Advsior**
*Mr. Dama Venkaiah*
P: (718) 762-7173
F: (718) 886-7007
vdama@aol.com


## మామాట

నా చిన్నతనంలో (నలభై సంవత్సరాల్క్రితం) దసరా దీపావళులంటే నెలరోజులు రకరకాల బొమ్మలకొలువుల తోనూ బాణసంచా సరంజామాతో ఎంతో సరదాగా సందడిగా ఉండేది.. మొన్న హైదరాబాదు వెళ్ళినప్పుడడుగతే ఆ సరదాలన్ని ఇప్పుడేమీలేవు. విపరీతమైన ధరలు.. కావాలంటే టి.వి.లో అన్నీ చూస్తాముగదా అని చప్పరించేసారు. ఆ పరిస్థితులలో పెరిగినవారు ఈనాడు అమెరికాకు అధిక సంఖ్యలలో వస్తున్నారు కదా. మరి వారికి ఈ సరదాలు తెలుసా. తెలుసుంటే మరి ఈ దేశంలో వారి పిల్లలకు వీటి విశేషాలను చెప్పి ముందు ఈ దేశంలో ఆ పండుగలను చేసుకుంటారా? అన్న అనుమానం వస్తోంది. ఆగష్టు/సెప్టెంబరు నెలలో హైదరాబాదులో డా. ఏ..మంజులత (డైరెక్టరు, తెలుగు అకాడెమీ), డా. ఎన్. గోపి (ఉపకులపతి, తెలుగు విశ్వవిద్యాలయం), డా. సి. నారాయణ రెడ్డి (రాజ్యసభ సభ్యులు, ఆంధ్రప్రదేశ్ సాంస్కృతిక మండలి చైర్పర్సన్) గారలను కలుసుకోవడం జరిగింది. అందరూ అనేదేమిటంటే తెలుగుమీద తెలుగువాళ్ళకు మమకారం తగ్గిందని, విశ్వవిద్యాలయాలలోనూ, పాఠశాలల్లో కూడా విద్యార్థులు ఏ భాషనైనా తమ పాఠ్యాలుగా తీసుకోవచ్చునని, అందుకని, హిందీ, సంస్కృతము, లాటిన్ లాంటివి గనుక తీసుకుంటే, మార్కులు ఎక్కువగావచ్చి ఉన్నత శ్రేణి ఉత్తీర్ణులౌతామనే ఆశతో తెలుగును పాఠ్యాలుగా ఎన్నుకోవడం లేదని.. వీటిని కని వింటూంటే మనం భాష విషయంలో ఎందుకు వెనుకడుగు వేస్తున్నామో తెలియడంలేదు. ఏ సంస్కృతైనా కలకాలం నిలబడాలంటే వేష భాషలు ముఖ్యం. మనం ముఖ్యంగా తమిళు, గుజరాతీ, మలయాళీ, వంగదేశీయుల వద్ద చాలా నేర్చుకోవాలి. వారి కార్యకలాపాలలో భాషకు చాలా ప్రాధాన్యం ఇస్తారు. ఇక్కడ పుట్టిన పిల్లలుకూడా పెద్దలతో సమానంగా వేషభాషల ననుకరించడం చూస్తూంతే ఎంతో ముచ్చట వేస్తుంది. ఒక రకంగా గర్వకారణము కూడా. మన మనం ఆ స్థితికి ఎప్పుడైనా రాగలమా? అనేది ప్రశ్నగానే ఉండిపోతుందేమో నని భయం. మన దేవాలయాలకు అమ్మాయిలు ముచ్చటగా చీరలతోనో, సల్వార్ కమీజ్‌లతోనో వస్తోంటే ప్రక్కన అబ్బాయిలు షార్ట్సులలోనూ, రకరకాల అక్షరాలతో నిండిన టీ షర్టులతో రావడం ఎబ్బెట్టుగా కనిపిస్తుంది. ఆదివారాల్లో చర్చ్‌లకు వెళ్ళేవాళ్లను చూసి మనవారంతా నేర్చుకోవాలి, డీసెన్సీ అండ్ డెకోరమ్ అంటే ఏమిటో!!!!!

ఇట్లు.......మీ నేస్తం... కిడాంబి రఘునాథ్

## విషయసూచిక


| | | |
|---|---|---|
| 1. | From the President.......... | 3 |
| 2. | మామాట..... | 4 |
| 3. | తె.క.స. వార్తలు, విశేషాలు....... | 7 |
| 4. | దేవీ నవరాత్రులు ... మల్లాది మంగతాయారు | 8,9 |
| 5. | కలము-కదలిక... గేయం... సుప్రభ...... | 9 |
| 6. | Dussera - A Festival....... | 11 |
| 7. | తేడా... కథ.... వేదగిరి రాంబాబు ........ | 12,13 |
| 8. | ఆనాడు - ఈ నాడు... గేయం... ఇందిరి కొల్లి | 13 |
| 9. | శ్రీమతి జమునా రమణారావు తో ఇంటర్వ్యూ... జనని...... | 14,15 |
| 10. | మెఱుపులు.... వేమూరి వేంకటరామనాథం..... | 16,17 |
| 11. | ధర్మం - అధర్మం...11.. సీరియల్... బేతనపల్లి బోస్... | 18,19 |
| 12. | లఘు శతావధానం... శ్రీ మాడుగుల నాగఫణి శర్మ...... | 20,21 |
| 13. | అంతర్యామి అంతరంగం.. గల్పిక....... జననీ కృష్ణ.... | 23-25 |
| 14. | నన్నయ కవిత... పూడిపెద్ది జగన్నాధరావు...... | 25 |
| 15. | ఆశ... కథ........ రాధిక నోరి......... | 26-29 |
| 16. | కలత... గేయం.... ఉమా రామానుజం.... | 31 |
| 17. | పొందుట... గేయం... విశ్వనాథ అచ్యుతదేవరాయలు | 31 |
| 18. | Application Form...... | 32 |
| 19. | Matrimonials.... | 32 |
| 20. | సారీ! సో సారీ!!! గల్పిక..... ళళి | 33 |
| 21. | క్షణం ఆగండి... గేయం.. గురజాడ సత్యకుమారి... | 35 |
| 22. | చరణస్మరణం... మంత్రవాది శ్రీరామమూర్తి..... | 35 |
| 23. | పదవీ విరమణం.. గేయం... సన్యాసి.. | 37 |
| 24. | గతం పుటలు.... గేయం... డాక్టర్ తెన్నేటి సుధ.... | 38 |
| 25. | దివ్య దీపావళి... గేయం... చల్లా సత్యవతి...... | 37 |



ADVERTISEMENT DONATIONS:
Inside full page: $300, Half Page:$175, Quarter Page: $100 per year. For cover ads please calll the editor. Our year starts in January and we usually prorate the ads thru December.

The articles published and the views expressed are those of the authors only and not necessarily reflect the opinions of either the editors or The Telugu Fine Arts Society.


అట్టమీదిబొమ్మ: దేవీనవరాత్రుల సందర్భంలో 'రామకృష్ణ ప్రభ' నుండి వారి సౌజన్యంతో పునర్ముద్రితం. ద్వారం మంగతాయారు గారి రచనను 8.9వ పేజీలలో చదవండి.


We acknowledge with thanks Mr. Kanuri Jagadish Prasad, Editor and the Management of Andhra Jyothi weekly and Mr. K.V. Govinda Rao, Editor of Wisdom Magazine for permitting us to publish articles from their magazines.........TFAS & TJ Committees.

****************************************************

# TELUGU FINE ARTS SOCIETY

# తెలుగు కళా సమితి

## *DEEPAVALI FESTIVAL CELEBRATION*

****************************************************

Date: **Sunday Nov 5th 2000, at 12.30pm**
Venue: **Middlesex County Vocational Technical HighSchool**
112, Rues Lane, East Brunswick NJ 08816

**Registration & Lunch: 12.30pm** **Cultural Program: 2.00pm (Sharp)**

### Cultural Program

Group Dances: Film and Folk
Light Music by your favorite 'Geetha Malika' group
Skit & Drama ---- BUDUGU---- All time favorite story.
Classical Dances : ( Solo) ---- Asish Nehru
MAGIC SHOW ---- Don't Miss It

WIN A LUCKY DIP – 1 OUNCE OF GOLD : *People who become life members of TFAS during 2000 ( January through November program) will enter the Lucky Dip; Drawn on site during the program .*

*Door Raffle and Lucky Dip drawn at 5 pm.*

### Registration & Lunch

**Members**: $10 ; **Non-Members**: $12 ; **Seniors & Children**(5-18yrs): $6; **Children under 5yrs**: Free

### For Information Contact

| | | | |
|---|---|---|---|
| Dr. Janani Krishna | 732-957-0404 | Mr. Neppalli Prasada Rao | 732-251-8326 |
| Mr. Patri Raghava | 732-316-9380 | Mr. Thoga Vishwam | 732-396-4860 |
| Dr. Satyaveni Rao | 973-335-7671 | Mr. Seethala Ramakrishna | 609-936-9195 |
| Mrs.Avatapalli Seetha | 609-275-2802 | Mrs.Kasinadhuni Radha | 973-366-2177 |
| Mr. Chilumula ShanthiKumar | 732-389-3008 | Mr. Raveendra Garbham | 732-967-1763 |

### Directions

1. GSP North or South take exit to NJ Tpk South and follow (3)
2. From 287 South take exit to Route 1 South and follow (6)
3. From NJ Tpk, take exit 9 to **Rt 18 South**, make Right on to **RUES LINE** ( Olive Garden)
4. Middlesex County Vocational Technical HighSchool is behind "**Macy's**"
5. From 18 North, make a Left onto RUES LANE thru jug-handle before SHELL GAS.
6. From Route 1 North or South get onto Route 18 South – follow (3)

For more information and other activities visit our website www.tfas.net and http://www.desinewjersey.com/TFAS

With Best Compliments from THOGA VISWAM

# VISWAM FINANCIAL SERVICES

FINANCIAL STRATEGIES
FOR THE NEW MILLENIUM

**BUSINESS * EXECUTIVE**
**PROFESSIONAL * PERSONAL**

**COMPENSATION**
**BENEFIT**
**INVESTMENT**
**COLLEGE FUNDING**
**PRE-RETIREMENT**
**ESTATE**
**PLANNING**

826 INMAN AVE.
EDISON, NJ 08820
Phone: (732) 396-4860 Fax: (732) 396-9569
E-mail Address: Tviswam@aol.com

Our ***Financial Services Team*** is a group of experienced advisors dedicated to the responsibility of offering all clients (Personal, Business, and Employer) quality **PROFESSIONAL, FINANCIAL, INVESTMENT, AND INSURANCE SERVICES.**
We are associated with the **NORTHWESTERN MUTUAL LIFE** and a large number of other *Quality* Insurance carriers and Investment Firms.

**INSURANCE PRODUCTS**

* Life Insurance
* Insured Savings/Investment Plans
* Disability Income Plan
* Estate/Second-to-die Plan
* Health Insurance Plan
* Long Term Care Plan
* Visitor's Medical Insurance

**INVESTMENT PRODUCTS**

* Stocks, Bonds, Mutual Funds
* CDs, Money Market Funds
  Zero Coupon Bonds

**RETIREMENT PLANS**

* IRA , SEP IRA, ROTH IRA
* Pension Plan
* Profit Sharing Plan
* 401(k) Plan

◆ Funding Options
  Securities & CDs

**ANNUITIES**

* Fixed & Variable
  Annuities

You can call us with complete confidence that you are getting the best.
Our mission is to enhance the overall financial well-being of our clients.

## తె.క.స. వార్తలు:

ఆగస్టు 12, 2000:, తె.క.స. కోశాధికారిగా ఉంటూ కాలిఫోర్నియా తరలివెళ్ళిన ప్రియమిత్రులు శ్రీ పోతర్లంక పూర్ణచంద్రరావు, శ్రీ మతి శోభ గార్ల ప్రథమ పుత్రిక డా.ప్రతిభ వివాహం బంధుమిత్రుల సమక్షంలో ఘనంగా జరిగింది. నూతన వధూవరులకు తె.క.స. శుభాకాంక్షలు.

ఆగస్టు 13, 2000: తె.క.స. వనభోజనం సుందరవనం-కమ్మని భోజనం- కానీ ప్రకృతిమాత అనుకూలించలేదు. రోజంతా చలి-చినుకులు ఉన్నప్పటికీ డెబ్బయి అయిదుమందికి పైగా హాజరైనారు. వచ్చినవారంతా స్థలాన్ని మెచ్చుకున్నారు.

ఆంధ్రా యూనివర్శిటీలో తెలుగు విభాగమునకు శాఖాధికారిగా (డీన్) గా ప్రశంసలందుకున్న డా.మలయవాసిని గారి గౌరవార్థం సారస్వత సభ శ్రీ కాశీనాథుని ప్రసాద్ గారింట జరిగినది. మలయవాసిని గారు ఆడవారి పాటలలో దాగిన రామాయణ రహస్యాలను క్రోడీకరిస్తూ ఉపన్యసించారు. సభానంతరం మలయవాసినిగారు వనభోజనానికి హాజరైనారు.

ఆగస్టు 19,2000: ఏటేటా జరుగుతున్న భారతస్వాతంత్ర్య దినపు వేడుకలు మరింత గొప్పగా జరిగినవి. న్యూయార్కులో జరిగిన ఎఫ్.ఐ.ఎ. పెరేడ్ లో మన తెలుగు సంఘములన్నీ కలిసి ప్రప్రథమంగా ప్రత్యేకించి ఒక ఫ్లోటును నడిపారు. అందులో సినీతార జయప్రద, నటులు మురళీమోహన్ గార్లు పాల్గొనడం మరింతవిశేషం.

సెప్టెంబరు 23, 2000: డాలస్ మహానగరంలో తానా యువసభలు, ప్రాంతీయసభలు దిగ్విజయంగా జరిగినవి. 'శ్రీ పద పారిజాతం' నృత్యరూపకం కన్నులపండువుగా ఉండినది. శ్రీ వెంపటి సత్యంగారికి 'లైఫ్ టైమ్ ఎచీవ్‌మెంట్ అవార్డ్' యిచ్చి పుష్పవృష్టి కురిపించారు. ప్రముఖగాయని శ్రీ మతి చిత్ర గారి పాటలు, శ్రీ ఆనంద్ గారి బృంద లలితసంగీతం- రెండురోజులు హాయిగా ఉండినవి. 'Smile please' అంటూ ఇండియానుండి వచ్చిన సినీ కళాకారుల కార్యక్రమం మొదటిరోజున పేలవంగా ఉన్నప్పటికీ, రెండవరోజున కొంత రక్తికట్టింది.

సెప్టెంబరు 17,2000: శ్రీ వేంకటేశ్వరాలయం వారి ఆధ్వర్యంలో వెంపటి సత్యంగారి శ్రీ పద పారిజాతం నృత్య రూపకం విజయవంతంగా జరిగింది. ఇదే కార్యక్రమం న్యూయార్కు, ఫిలడల్ఫియా నగరాలలో ఉన్నప్పటికీ ఐదువందలమందికి పైగా ప్రేక్షకులు రావడం న్యూజెర్సీ తెలుగువారి కళాభిమనాన్ని తెలియజేసింది.

సెప్టెంబరు 23,2000: 'నాసా కౌంటీ కొలసీయమ్' లో భారతీయ విద్యాభవన్ వారు జరిపిన ఎ.ఆర్.రెహమాన్ కార్యక్రమం 15,000 మంది ప్రేక్షకులతో దిగ్విజయంగా జరిగింది. నేపథ్యగానంలో, లలితసంగీతంలో పేరెన్నికగన్న అతిరథమహారథులందరూ ఇండియానుండి అరవైమందికి పైగా వచ్చారు. (ఆర్కెస్ట్రాతో పాటు) కానీ మూడుగంటల కార్యక్రమములో బాలు-చిత్ర గార్లు ఉండికూడ ఒక్క తెలుగు పాటైనా పాడకపోవడం తెలుగువారందరినీ నిరుత్సాహపరిచింది.

సెప్టెంబరు 24,2000: ప్రఖ్యాత సినీ కవి శ్రీ వేటూరి సుందరరామమూర్తి గారు తానా సభల ఆహ్వానంపై అమెరికా విచ్చేసిన సందర్భంగా వారి గౌరవార్థం తె.క.స. అధ్యక్షురాలు జనని కృష్ణ గారింట పుర ప్రముఖులందరితో సభ జరిగినది. శ్రీ వేటూరి సుందరరామమూర్తి గారి వక్తృత్వంతోబాటు వారి నిరాడంబరత అందరినీ ఆకట్టుకున్నది.

సెప్టెంబరు 30,2000: తె.క.స. సభ్యులు, మిత్రులు, డెలవేర్ తెలుగు సంఘపు మాజీ అధ్యక్షులు డాక్టర్ అక్కరాజు శర్మ గారి ద్వితీయ పుత్రిక చి.సౌ. మంజులకు శ్రీ కలపటపు కోటేశ్వరరావు, శ్రీ మతి ప్రసూనగార్ల తృతీయపుత్రుడు డా. రామకృష్ణతో వివాహం బంధుమిత్రుల సమక్షంలో న్యూజెర్సీలోని ది పాలెస్ మెర్సెర్‌విల్‌లో అతివైభవంగా జరిగింది. నూతన వధూవరులకు తె.క.స. హార్దికాభినందనలు........

## NRI KUCHIPUDI DANCE FESTIVAL IN HYDERABAD

In order to provide an opportunity for Non-Resident In order Indians to exhibit their talents and also to show them the glimpses into Telugu Culture, Andhra Pradesh State Cultural Council along with Andhra Pradesh Department of Tourism is organizing a Kuchipuid Dance Festival for Non-Resident Indians at Hyderabad, AP, India in Ravindra Bharathi on December 24 (Sunday) and December 25 (Monday).

The organizers of the Fourth World Telugu Federation will select a couple of entries to be presented at their conference on December 28/30, 2000 at Visakhapattanam, AP, India.

Following are the eligibility requirements.

1. The participants, male and female, should be between the ages 15 and 25 years and should be residents outside of India for at least 10 years. An affidavit duly notarized should be submitted.
2. Items should be presented in Kuchipudi style only and should not exceed a total of 25 minutes.
3. Items could be presented with taped or live music.
4. Make up person and special light effects, if requested before December 1, 2000, could be arranged.
5. A list of four items to be performed along with the duration of each item should be submitted. Two items will be selected from among the four in order to avoid duplication.
6. Biodata, along with the guru's name, duration of training, awards etc. should be submitted before November 15, 2000.
7. Participants will be honored with a memento and a certificate of participation.
8. There is no entry fee. All Travel, Lodging and Entertainment expenses, including round trip to Hyderabad and travel within India should be borne by the participants. All reservations etc. are the responsibility of the participants.
9. Complying with passport, visa and customs' requirements is the responsibility of the artistes and their accompanists.
10. Participants should arrive at least a day before their performance.

Please send the entries postmarked by November 15, 2000 to Dr. Kidambi Raghunath, 1 Woodlake Dr., Piscataway, NJ 08854.

**Coordinators in USA**

Dr. Kidambi Raghunath, P: (732) 463-1220, F: (732) 463-1221, email: kidambi1@aol.com
Mr. Ravi Pattisam, P: (610) 837-1026, F: (610) 837-6749, email: rpattisam@hotmail.com
Mr. Ramakrishna Chalikonda, P: (732) 873-3773, F: (732) 873-1807, email: rchalikonda@hotmail.com

# "దేవీ నవరాత్రులు"

ప్రతిమతంలోను పండుగులున్నాయి. అవి జరపడంలో అనేక కారణాలున్నాయి. పండుగలన్నీ పరమార్థంతో కూడినవే. ఒక జాతియొక్క విజ్ఞానము - మతము - సభ్యత - నాగరికత, ఆచార - వ్యవహారాలు, రీతి-నీతి తెలియాలంటే ఈ పండుగలే మనకి ఆధారాలు.

మన భారత దేశం వేదశాస్త్ర పురాణాలు పుట్టిన దేశం. భక్తికి - ముక్తికి నిలయం. మనకొక జాతివుంది. ప్రత్యేక సంస్కృతి ఉంది ఏడాది పొడుగునా వచ్చే ఎన్నో పండుగలు - పర్వాలూ, నోములూ వ్రతాలూ ఉన్నాయి.

నవరాత్రి తొమ్మిది రోజుల పండుగ. ఈ పండుగ రోజుల్లో ఊరూనాడూ కలకల్లాడుతూ చూడముచ్చటగా ఉంటుంది. దేవిని ఆరాధిస్తారు కాబట్టి 'దేవీనవరాత్రులని, శరత్కాలంలో చేస్తారు కనుక శరన్నవరాత్రులని' అంటారు. దీన్నే 'విజయ దశమి' అనికూడ అంటారు.

"రాముడు రావణుని మీదికి యుద్ధానికి వెళ్లిన దినం కనుక ' విజయదశమి' అయిందని,"

"పరాశక్తి మహిషాసురుని వధించిన దినం కనక 'విజయదశమి' అయిందని,"

విజయుడు అనగా అర్జునుడు అజ్ఞాతవాసానంతరం జమ్మిచెట్టులో దాచిన ఆయుధాల్ని తీసికొని శత్రువుల్ని వోడించిన దినం కనుక 'విజయదశమి' అయిందని రకరకాల వాదనలు ఉన్నాయి. ఇంతే కాక ఈ దేవీ నవరాత్రుల్నే 'దసరా' — అనడం వాడుక. - ఈ దసరా పండుగ హిందువుల పండుగల్లో అనాది సిద్ధమైంది. 'దసరా' — 'దశపాప హరా' అన్నారు.... అనగా పదిపాపాలను పరిహరించేదని, రావణుడి పదితలలు పది పాతకాలని, అట్టి పదితలల రావణుని వధించి శ్రీరాముడు ధర్మాన్ని ప్రతిష్ఠించాడు కనుక అది 'దశహరా' అయిందని కాలక్రమేణ దాన్నే 'దసరా' అనడం జరిగినట్లు ప్రతీతి.

అశ్వనీ నక్షత్రంతో కూడిన పౌర్ణమి కలమాసం ఆశ్వయుజమాసం. ఇది శరదృతువులలో మొదటి నెల. అశ్వయుజ శుద్ధ పాడ్యమి మొదలు నవమి వరకు నవరాత్రులని, దశమిని విజయదశమని పండుగ చేసుకుంటారు.

చైత్ర - ఆశ్వయుజ మాసాల్లో శుద్ధ పాడ్యమి మొదలు నవమి వరకు పరమేశ్వరుని పూజించాలని అవి పరదేవతా ప్రీతికరమైన రోజులని పురాణాలు చెబుతున్నాయి. ఎందుకంటె, — వసంత కాలము, శరత్కాలము రెండూ యమధర్మరాజు కోరలట. అకాలాల్లో రకరకాల అంటు వ్యాధులు వ్యాపిస్తాయి. జననష్టం హెచ్చుగా ఉంటుంది. అందునల్ల ఆ తరుణాల్లో దేవీపూజలు జరిపినట్లయితే, లోకక్షేమమని, శత్రుభయం, - మృత్యు భయం ఉండవని, కరువు కాటకాలు ప్రమాదాలు రావని, సకల శుభాలు కలుగుతాయని అంటారు.

అందుకనే ఈ దేవీనవరాత్రుల్ని కుల మత భాషా భేదాలు లేకుండ దేశమంతట ఎంతో వేడుకగా, - భక్తితో ఆసక్తితో జరుపుతారు........ ఆ పరాశక్తిని పూజిస్తారు.

'పరాశక్తి' — అంటే ఎవరు? — బ్రహ్మ విష్ణు శివాత్మిక. సృష్టి స్థితి లయకారిణి. ఆమే మూలప్రకృతి.

ఆమె మొదటి స్వరూపం దుర్గ...... శివ ప్రియ, సర్వశక్తి స్వరూపిణి.

రెండో రూపం లక్ష్మి....., వైకుంఠనివాసిని, - లోక కల్యాణి.

మూడో రూపం సరస్వతి.... వాక్కు - విద్య - జ్ఞానాలకి అధిష్ఠాన దేవత.

బ్రహ్మ - విష్ణు మహేశ్వరులు గూడ ఆ పరాశక్తికి లోబడి ఉండవలసిన వారే. శక్తి సాయంలేని నాడు వారూ నిస్సహాయులే.

శక్తి అంటే బలము - యోగ్యత. సమర్థత. ఏ పని చేయాలన్నా శక్తి కావాలి. అంతేకాదు..... ధనబలం, జనబలం, మేధాబలం ఉన్నా దైవబలం లేకపోతే నానాయాతన్లు పడాల్సిందే.

అందుకనే నలుడు వంటలవాడయ్యాడు. హరిశ్చంద్రుడు అమ్ముడుపోయాడు.

దైవబలం ఉన్నవారు కృతార్థులౌతారనడానికి నిదర్శనమే — ప్రహ్లాదుడు — ధ్రువుడూను.

కాబట్టి దేవీ నవరాత్రుల్లో దుర్గ - లక్ష్మి - సరస్వతీ రూపాల్లో ఉన్న ఆపరాశక్తిని ఆరాధించాలి. ఆమె ఇచ్ఛాశక్తి - జ్ఞానశక్తి - క్రియాశక్తి అయిన శ్రీ రాజరాజేశ్వరిదేవి. నవరాత్రి పర్వఘడియల్లో ఆ దేవిని పూజిస్తే సమస్త దేవతలను ఆరాధించిన ఫలితం దక్కుతుంది.

దేవీ మహాత్మ్యం గురించి అనేక కథలు చెబుతారు. శ్రీరామ చంద్రుడు రావణ వధ కోసం దుర్గను పూజించినట్టు, అప్పుడు దేవి కరుణించి రాముడికి రావణవధకు సంబంధించిన రహస్యం చెప్పినట్లు, — వో కథ.

సీతారామలక్ష్మణులు గంగానది దాటేటప్పుడు తామంతా వనవాసంనుంచి సలక్షణంగా తిరిగి వచ్చినట్లయితే, ఉత్సవం చేయిస్తానని గంగ రూపంలో ఉన్న పరాశక్తికి సీత మ్రొక్కినట్లు మరోకథ.

విరాటనగరంలో అజ్ఞాతవాసం చేయబోయేటప్పుడు ధర్మరాజు పరులు తమను గుర్తించకుండా ఉండేటట్లు చేయమని దుర్గను వేడుకొన్నట్లు వేరొక కథ.

కురుపాండవ యుద్ధానికి ముందు అర్జునుడు ఆదిశక్తిని ఆరాధించినట్లు ఇంకో కథ.

అజ్ఞాత వాసానంతరం ఉత్తర గోగ్రహణ సమయంలో విజయదశమినాడే జమ్మిచెట్టును పూజించి ఆ చెట్టుపై దాచిన ఆయుధాలు తీసుకుని పాండవులు కౌరవులతో పోరాడి, విజయం పొందారని అందరూ చెప్పుకునే కథ.

ఒక నిర్ధనుడు గుంపెడు పిల్లా జెల్లాతో నానా అగుచాట్లుపడుతూ, దేవీ నవరాత్రి పూజ మహిమవిని, శ్రద్ధా భక్తులతో యధాశక్తని దేవిని ఆరాధించి సకల సంపదలూ పొందాడట.... ఇలా మన పురాణాల్లో దేవీ మహిమను గురించి చెప్పే ఎన్నో కథలున్నాయి.

ఆదిశంకరులు, మూకకవి, కాళిదాసు, శ్రీరామకృష్ణ పరమహంస మొదలైన మహనీయులెందరో ఆ జగజ్జననిని స్తుతించి, సేవించి తరించినవారే.

లోకాలను పీడించే దుష్టశక్తుల్ని అణచి, శాంతి భద్రతలను నెలకొల్పేందుకు ఆ పరమేశ్వరి (1) మహాకాళి (2) మహిసాసురమర్దిని (3) మహా సరస్వతి (4) చాముండి (5) రక్తదంతి (6) శాకంభరి (7) దుర్గ (8) మాతంగి (9) భ్రామరి అనే తొమ్మిది అవతారాలెత్తి రాక్షస సంహారం గావించింది. దుష్టశక్తుల్ని హతమార్చింది.

ఆశ్వయుజ శుద్ధ పాడ్యమినాడు దేవ్యారాధకులు కలశ స్థాపనచేసి దేవిని ఆవాహనం చేసి, నవమినాటి రాత్రివరకు యధావిధిగా దీక్షతో దేవీ పూజలు చేస్తారు. ఆనాటితో నవరాత్రివ్రతం సమాప్తమవుతుంది. దశమినాడు దేవీ విసర్జనోత్సవం చేస్తారు. ఉత్తర భారతదేశంలో రౌద్రమూర్తిగాను, దక్షిణ భారతదేశంలో శాంతస్వరూపిణిగాను అంబను ఆరాధించడం ఆనవాయితీ.

నవరాత్రి తొమ్మిది రోజులు సుమంగళీ పూజ, కుమారీ పూజలు చేస్తారు. ముత్తయిదువులకు

వాయినాలిచ్చుకుంటారు. పదేళ్ళలోపు ఆడపిల్లలకు తలంటిపోసి, పిండివంటలతో భోజనంపెట్టి, క్రొత్త బట్టలు కట్టబెట్టి సత్కరిస్తారు. ఇళ్లల్లోను - గుళ్లల్లోను దేవీపూజలు, కలశపూజలు, చండీహో మాలు ఇత్యాదులు శాస్త్రోక్తంగా చేస్తారు.

ఇళ్లు శుభ్రం చేసుకోవడమూ, వాకిట ముగ్గులు పెట్టడమూ, గడపలకు పసుపుకుంకాలు దిద్దడమూ, ద్వారానికి మావిడాకుల తోరణాలు కట్టడమూ, ఇహపోతే, — తలంట్లు. క్రొత్త బట్టలు, పిండి వంటలు ప్రతి పండక్కి ఉండే తతంగమే.

భారతదేశంలోని వివిధ రాష్ట్రాల్లో ఈ పండుగ అతివైభవంగా జరుపుతారు. తమిళ — కన్నడ — ప్రాంతాల్లో నవరాత్రులకె బొమ్మలకొలువు పెడ తారు. బొమ్మలకొలువు పెట్టడమన్నది కూడా వోరకమైన పూజావిధానమే. అంతేకాదు..... అది స్త్రీల కళానైపుణ్యానికి తార్కాణం.

బొమ్మలు పెట్టి పేరంటం చెయ్యడంలో ఎంతో పరమార్ధమిమిడి ఉంది. బొమ్మలుపెట్టిన యింట భోగభాగ్యాలుంటాయని, ముంగిట ముగ్గు పెడితే ముప్పరాదని, ముత్తయిదులకు పండు తాంబూ లాలు ఇచ్చుకుంటే పదికాలాలపాటు పచ్చగాఉండే రని, పువ్వులిచ్చుకుంటే పుత్రశోకం ఉండదని, పసుపుకుంకానికి పిలిస్తే పదిఆమడల దూరమైనా సరే వెళ్లాలని పెద్దలమాట.

ఆంధ్రదేశంలో దసరాలకి పిల్లల హడావిడి ఎక్కువ. బడిపిల్లలు ఎల్లంబులు, కొయ్యిహను మంతుడి బొమ్మలు పుచ్చుకుని రామదండులా బయల్దేరి.......... "జయ విజయీ భవ........ దిగ్విజయీ భవ" — అంటూ నినాదాలు చేస్తూ, బుక్కాయి కొట్టుకుంటూ, — "శ్రీరస్తు విజ యోస్తు — దీర్ఘాయురస్తు, ఆరోగ్యమస్తు మీ కైశ్వ ర్యమస్తు సకలశుభమస్తు.................... బాల కుల దీవెనలు బ్రహ్మదీవెనలు," — అంటూ పిల్లలు పెద్దల్నిదీవించడం, — "అయ్యవారికి చాలు - ఐదు వరహాలు, పిల్లవాండ్రకు చాలు - పప్పుబె ల్లాలు" - రేపురా మాపురా మల్లిరమ్మనకు, — అంటూ పెద్దలకు నచ్చజెప్పి, తమ ఉపాధ్యాయు లనుకానుక లిప్పించడం. దసరా పద్యాలు పాడుతూ ఇంటింటికి వెళ్లి పప్పుబెల్లాలు తినడం. (అటుకులు, సెనగపప్పు, బెల్లం కలిపి) — పెద్దల సంబరం చూసితీరాలి. ఇంకా కోలాటాలు.... బలప్రదర్శ నాలూ, వినోదాలూ, విచిత్ర వేషధారణలూ జరుగుతాయి.

తెలంగాణాలో దసరాకి బతకమ్మ పూజ విశేషం. బెంగాల్లో దుర్గాపూజకి ఎంతో ప్రత్యే కత....... ఉత్తర భారతదేశంలో — విజయదశ మినాడు రాంలీలా' అంటూ రాముడు సీత లక్ష్మ ణుడు భరత శత్రుఘ్నులు, ఆంజనేయుడి వేషాలు వేసుకుని, రావణ - కుంభకర్ణుల బుట్టబొమ్మలు చేసి ఊరేగించి ఆ బొమ్మల్ని తగులబెట్టి ఆనం దిస్తారు.

ఈ విధముగా దేశమంతటా వారివారి మతా చారాలకి అనుగుణంగా దేవీపూజలు చేయడం పరిపాటి.

ఈ దసరా మొదట రాజుల పండుగగా ప్రారం భమైందిట. పూర్వరాజులు దండయాత్ర చేసేం దుకు అదే తరుణంగా భావించే వారట. పారువేట చేయుటం, శమీ శమయతే పాపం 'అని జమ్మిచెట్టుని పూజించడం వంటి ఆచా రాలు కద్దు.' మూలనక్షత్రం సప్తమినాడు సర స్వతీ పూజ, అష్టమి దుర్గాపూజ (దుర్గాష్టమి) నవమినాడు ఆయుధపూజ చేయడం లోకాచారం. విజయదశమినాడు క్రొత్తపన్లకి నాంది పలుకుతారు. విజయదశమినాడు ఏ పని ప్రారంభించినా....... దానికి విజయం తధ్యమని మనకి నమ్మకం...

ఈ పండుగలన్నీ జాతిసమైక్యతకు పట్టుగొ మ్మలు.

అవిద్య - అత్యాశ - అవినీతి - అశాంతి - అస హనం - అహంకారాదుల్ని రూపుమాపి లోకంలో ప్రతిమనిషి సుఖంగా జీవించేందుకు కావలసిన శారీ రక - మానసిక బలమూ, ధనమూ, జ్ఞానమూ పొందడంకోసం అందరూ నవరాత్రివ్రతం చేసు కుని, దేవిని ఆరాధించి, ఆ జగన్మాత కరుణా కటాక్షానికి పాత్రులు కావాలని ఆశిద్దాం:

"సర్వరూపమయీదేవీ - సర్వం, దేవీమయం జగత్
అతోహం విశ్వరూపాం, తాం నమామి పరమేశ్వ- రీమ్"

అని స్తుతించుకుందాం.

---

ఒక మిత్రుడు చెప్పిన ఉదంతమిది.

హెన్రీ ఫోర్డ్ ఒకసారి బ్రిటిష్ చక్రవర్తి సందర్శనార్థమై వెళ్లాడట.

'అదేమిటయ్యా మీ ఫోర్డ్ కారులో రాక, రోల్స్‌రాయిస్‌లో వచ్చావు?' అని ప్రశ్నించాడట అయిదవ జార్జి.

"మా మేనేజరుని - నాకొక కారు అట్టేపెట్టు - అని ఎప్పుడు అడిగినా, యిది ఈసారి రెడీ అవగానే మీకే - అంటాడు. తీరా, రెడీ అయాక, మరెవరికో యిచ్చేస్తాడు. అంచేత, నెక్స్‌ట్ బెస్ట్ రోల్స్‌రాయిస్‌లో వచ్చాను" అన్నాడట హెన్రీ ఫోర్డ్.

—ఆర్ కుముదిని విశాఖ-3

---

## కలము - కదలిక

కలముకు కదలిక యిటవస్తే
కవితల పరుగులు అవియైతే
మనసున పొంగెడి భావములన్నీ
మాటగ పాటగ వెలికొస్తే
కవనము కాదా బ్రతుకంతా
కవులము కామా మనమంతా
కలముకు కదలిక యిటవస్తే
కవితల పరుగులు అవియైతే
వెతలను నిండిన బ్రతుకుల్లు
కనులను కారెడి కన్నీళ్ళు
ఎదలను ఆరని మంటల్లు
కథలుగ మారక ఉంటాయా
పృథిపై చదివిన పాఠకుల
కరుగగజేయక ఉంటాయా?
కలముకు కదలిక యిటవస్తే
కవితల పరుగులు అవియైతే
అనుభవసారమ్మది కూర్చి
అనవరతమ్ము వ్రాయునులే
అవనిని మనిషికి నేర్పంగ
కవనము రీతిని పాఠాలు
కలముకు కదలిక యిటవస్తే
కవితల పరుగులు అవియైతే
నింగిని సాగే తెలిమబ్బు
కొండల నురికే సెలయేరు
గాలికి కదిలే చిగురాకు
హాయిని గొలిపే కిరణాలు
అందములొలికే విరిబాల
చిందులువేసే హరిణాలు
పెదవులపై నీ చిరునవ్వు
హృదయము లోనీ గుసగుసలు
అన్నీ కావా కవనాలు
అలరగజేయగ భువనాలు .....

\- సుప్రభ

---

"107వ నెంబర్ బస్సు రద్దీగా వుంది. ఒక లావాటి ఆవిడ పక్కనున్న వంశీతో "మీరు నిజంగా మగవారయితే లేచి నిల్చున్న ఆడవాళ్లలో ఒకరికి సీటి స్తారు!" అంది.

"మీరు నిజంగా ఆడవారయితే లేచి నిల్చుని అక్కడ నిల్చున్న నలుగురు ఆడవాళ్లని మీ సీట్లో కూర్చోనిస్తారు!" అన్నాడు వంశీ.

'- పి.వి.మురళీకృష్ణ

# LIVINGSTON PEDIATRICS

**RAMALAKSHMI YERRAMILLI**
**M.D., F.A.A.P.**

*Child HealthCare You Can Trust*

**Board Certified in Pediatrics**
**Limited to infants, children and adolescents**

345 Livingston Ave.
New Brunswick, NJ 08901
(732)-246-7171

77 Brunswick Woods Dr.
East Brunswick, NJ 08816
(732)-238-6644

**Affiliated with:**
St. Peter's University Hospital
Robert Wood Johnson University Hospital

Evening, Daytime and Weekend hours available in both offices for your convenience

Over 20 Healthcare Insurance Plans accepted

Multi lingual staff
(hindi, tamil, telugu and spanish)

## Dussera, A Festival

In India, Dussera is celebrated for 10 days all over India during the months of Ashwayuja Shuddha Padyami (1st day) to Ashwayuja Shudda Dasami (10th day) following Lunar Calendar (September/October of Roman Calendar). In some regions of the country dolls are exhibited in stands called "Bommala Koluvu". On the sixth day, Saraswathi, Goddess of Learning is worshipped. On the seventh day, in parts of Andhra Pradesh, school children visit their gurus and get their blessings.

On the eighth day Goddess Durga, then-armed Goddess of Fertility and plants is worshipped. The legend goes that an army of demons, under the leadership of Mahishasura, a green-skinned Buffalo defeated Indra, the God of heavens and occupied his throne with the help of his army of elephants and charioteers. All the Gods, driven out of heaven, went to see the three supreme Gods, Brahma, Vishnu and Maheswara. On hearing their plea, The face of Lord Visnu flushed with anger and there emanated a brilliant flood of light. soon the faces of Lord Shiva and Lord Brahma burned with the same luminescence and great fires engulfed the heaven, earth and the nether world.

At a single point, the energy of all the fires coalesced and a young woman was born. Her face was from the light of Shiva. Her ten arms were from Lord Vishnu. Her legs were from Lord Brahma. They christened Her Durga, praised her and bestowed her with heavenly gifts. Shiva gave her a trident, Vishnu - the disc; Varuna, the rain god - the conch; Agni , the fire god - the missile; Vayu, the wind god - the arrows; Indra - the thunderbolt; Airavata, Indra's consort - the bell; Yama, the god of death - Rod; Samudra, the ruler of seas - a noose, Himavantha, the god of mountains - Jewels and a magnificent lion to ride on; Viswakarma, the architect of heavens - a bright axe and magic armor. Equipped with the fearsome armory she defeated the generals of Mahisasura. Angered by the killing of his generals, Mahishasura reverted to his own form of Buffalo and charged at Durga. Durga's lion, angered by the presence of demon-buffalo, attacked him. While he was thus engaged, Durga threw her noose around his neck. To escape this trap, Mahishasura discarded the buffalo form and assumed the form of a lion. Durga beheaded the lion, a demon escaped in the form of a man. Without hesitation, Durga dispatched the man with a flight of sharp arrows. Yet again, the demon escaped taking a shape of huge elephant which battered Durga's lion with a tusk. With Her sword Durga hacked at the tusk until it was broken. Weakened, the demon revered to his own form of wild buffalo. Durga jumped on him, pushing him to the ground with her left leg. She grasped his head in one hand, pierced him with the sharp spear held in another and with yet another of her ten hands she wielded her sword beheading him. The Gods rejoiced and returned to the heaven and sang in praise of Goddess Durga. This day is celebrated as Durgashtami.

On the ninth day called Maharnavami Lakshmi, Goddess of Wealth is worshipped.

On the Tenth day, Vijayadasami is celebrated as a day of victory. In Northern part of India, it is the day on which King Rama defeated the demon king Ravana. In Southern part of India, it is the day Arjuna received the divine arrows to defeat the Kauravas. Many important projects are started on this day hoping that they will prove to be victorious.

Our festivals always start with taking a head - shower, wearing new clothes, visiting a temple, seeking the blessings of gurus and ending up with a sumptuous dinner.

**(excerpts from Omkriya group)**

## WHAT A COINCIDENCE?

**Abraham Lincoln vs John F. Kennedy**

Abraham Lincoln was elected to Congress in 1846.
John F. Kennedy was elected to Congress in 1946.

Abraham Lincoln was elected President in 1860.
John F. Kennedy was elected President in 1960.

The names Lincoln and Kennedy each contain 7 letters.

Both were particularly concerned with civil rights.
Both wives lost children while living in White House.

Both Presidents were shot on a Friday.
Both Presidents were shot in the head.

Both were assassinated Southerners.
Both were succeeded by Southerners named Johnson.

Andrew Johnson, who succeed Lincoln was born in 1808.
Lyndon Johnson, who succeed Kennedy was born in 1908.

John Wilkes Booth, assassin of Lincoln, was born in 1839.
Lee Harvey Oswald, assassin of Kennedy was born in 1939.

Both assassins were know by their three names.
Both names are composed of fifteen letters.

Booth ran from the theater and was caught in a warehouse.
Oswald ran from the warehouse and was caught in a theater.

A week before Lincoln was shot, he was in Monroe, Maryland.
A week before Kennedy was shot, he was with Marilyn Monroe

**Collected by Guru Brother Baluji of Omkriyayog.**

# తేడా

- వేదగిరి రాంబాబు, **Hyderabad, AP**

పిహెచ్.డి వైవాకి తేదీని నిర్ణయిస్తూ ఉత్తరం రాగానే నా పేరుకు ముందు 'డాక్టర్' అని తగిలించి విజిటింగ్ కార్డ్స్ ప్రింటింగ్‌కి ఆర్డరిచ్చాను.

ఎగ్జామినర్స్‌వి థీసిస్ మీద రిపోర్టులు రాగానే - కాండిడేట్‌తో వైవా నిర్వహించి, నువ్వు ఈ విషయాన్ని ఎందుకు ఎన్నుకున్నావ్? ఎలా అధ్యాయాల్ని వివరించి, ఏఏ విషయాలు చెప్పావ్ ? అలా ఎందుకు చెప్పావ్ ? మొదలైన ప్రశ్నల్ని అడుగుతారు. అది నామమాత్రంగా జరిగే మౌఖిక పరీక్ష. థీసిస్ చదివిన ఎగ్జామినర్స్ సూచించిన విషయాలేవైనా ఉంటే ఆ విధంగా మార్పుల్ని చేసి మరీ థీసిస్‌ని ప్రింట్ చేయాలి అంటారు. ప్రింట్ చేయడానికి ఆ మార్పులు చేయమంటారు కాని అప్పుడు ఆ థీసిస్‌కి డిగ్రీ ఇవ్వడానికి అవి అడ్డంకులు కావు. ఆ మార్పులు చేస్తానని అభ్యర్థి హామీ ఇస్తే చాలు డాక్టరేట్‌ని డిక్లేర్ చేసేస్తారు. ఇది మా విశ్వవిద్యాలయం పద్ధతి !

ఇలాంటి పద్ధతుల్నే మిగతా విశ్వవిద్యాలయాలూ నిర్వహిస్తున్నాయేమో నాకు తెలీదు.

అందుకే మా విశ్వవిద్యాలయంలో పిహెచ్.డి.వైవా అనగానే ఆరోజుకి జవాబు చెప్పాల్సి వస్తే ప్రశ్నలకు జవాబులు సిద్ధం చేసుకునే కన్నా - వైవా ముగియగానే ఎలాగూ డాక్టరేట్ డిక్లేర్ చేస్తారు కాబట్టి డిపార్టుమెంట్ స్టాఫందరికీ స్వీట్లు, హాటు కాఫీలతో సెలబ్రేట్ చెయ్యాలని వైవాకే వెంట స్వీట్ల ప్యాకెట్లు, కారాప్యాకెట్లు తెచ్చుకోవడంతోపాటు ముందే డిపార్టుమెంట్ ప్యూన్‌కి వైవా కాగానే అందరికీ ఈ స్వీట్లు, హాట్లు పంచడంతోపాటు కాఫీ, టీలని సప్లయ్ చెయ్యమని ఉద్యోగికి ముందే డబ్బిచ్చి ఆ ఏర్పాట్లన్నీ సిద్ధం చెయ్యమంటారు.

డిపార్టుమెంట్లో ఎవరి వైవా జరుగుతున్నా అక్కడికి వచ్చిన వాళ్ళందరికీ ఇవి సర్వ్ చేస్తారు.

వైవా కమిటీలో ఉన్న నల్గురూ నాలుగు ప్రశ్నలడిగారు. హెడ్ ఎగ్జామినర్స్ రిపోర్టు చదివి, ప్రింట్ చేసేటప్పుడు ఈ మార్పుల్ని తప్పక చేయాలన్నారు.

అలాగేనన్నట్లు తలూపారు.

వైవా ముగిసింది.

పార్టీ ముగిసింది.

అందరూ కంగ్రాట్యులేషన్స్ చెప్పడంతో మనసు ఆనందతరంగాలలో తేలిపోయింది.

అందరికీ కృతజ్ఞతలు చెప్పి బయటపడ్డాను.

అక్కడినుంచి సరాసరి ప్రెస్‌కి వెళ్ళాను.

నా విజిటింగ్ కార్డులు సిద్ధంగా ఉన్నాయి. నా ముందు డాక్టర్ సంబోధనతో మెరిసిపోతూ ! రంగు రంగుల అక్షరాలతో కార్డ్ ! చక్కటి విజిటింగ్ కార్డ్స్, ఎన్నో వేయించాను కానీ అవేవీ ఇవ్వని 'కిక్' ఈ కార్డ్ ఇస్తోంది. కారణం. నా పేరుకు ముందు 'డాక్టర్' అని మెరుస్తుండడమే!

కేవలం నేను చూసుకుని మురిసిపోవడానికి ఈ కార్డులు వేయించుకోలేదు. నాన్నగారికి వీటిని ఎంత త్వరగా చూపిస్తానా అనేదే నా తపన! బహుశా ఈ కోరికతోనే అయి ఉంటుంది. ఎంత బిజీగా వున్నా అతి తక్కువ సమయంలో థీసిస్ పూర్తిచేసి, కాపీలు చేసి సబ్మిట్ చేశాను. ఇదంతా యుద్ధ ప్రాతిపదికతో పూర్తి చేశాను.

ఏ ప్రియురాలికో చూపించడానికి కాదు ఇంత అర్జంటుగా ఈ విజిటింగ్ కార్డ్ ప్రచురించింది. అర్జంటుగా నాన్నగారికి చూపించాలి.

"నాకు డాక్టరేట్ చేయాలనే కోరిక ఉంది. దయచేసి నన్ను పోస్ట్ గ్రాడ్యుయేషన్ అయినా చెప్పించరూ?" అని నాన్నగార్ని అడిగాను డిగ్రీ ఫస్ట్ క్లాస్‌లో పాస్‌కాగానే.

"నాకున్న ఆరుగురు కొడుకుల్లో హెచ్చు తగ్గులు చూపించదల్చుకోలేదు. రేపు ఒకడొచ్చి, నాకన్నా వాడికి ఎక్కువ చెప్పించావని నన్ను నిలబెడితే నేను భరించలేను. అందుకే అందరికీ డిగ్రీ మాత్రమే చెప్పించాలనుకున్నాను. దయచేసి ఆపైన చెప్పించమని నన్ను కోరవద్దు.... నన్నర్థం చేసుకో..." అన్నారు కచ్చితంగా.

నాల్గయిదు రోజులు భోజనం చేయకుండా హంగర్ స్ట్రయిక్ చేసినా లాభం లేకపోయింది. ఆయన గుండె కొద్దిగా కూడా కరగలేదు.

"అంతగా చదువుమీద ఇంటరెస్ట్ ఉంటే ఉద్యోగం చేస్తూ కూడా ఏ నైట్ కాలేజీలోనో చదువుకోవచ్చుగా..." అన్న నాన్నగారి మాటలు నా ఆవేశాన్ని రెచ్చగొట్టాయి. తీవ్రమైన కోపాన్ని తెప్పించాయి.

కానీ, అనువుగానిచోట అధికులమనరాదు...... అంద కోపాన్నీ లోపలే అణచుకున్నాను. ఆ ఇంట్లోంచి ఎంత త్వరగా బయటికి వెళ్ళిపోవాలా అన్న కోరికతో ఉద్యోగాల వేట తీవ్రతరం చేశాను.

మా నాన్నగారు నా విషయంలో కరుణించకపోయినా, దేవుడు కరుణించాడు.

ఉద్యోగం వచ్చింది. నాన్నగారు రిటైర్ అయ్యారు. అందర్నీ సమానంగానే చదివించాను కదా అందరూ సమానంగా తనని చూస్తారనేది భ్రమ అని అతి తక్కువ కాలంలోనే ఆయనకి తెలిసింది.

"నేను తరచూ టూర్స్ మీద తిరుగుతుంటాను. నా దగ్గర ఉంటే సమయానికి నీకు మెడికల్ ఎయిడ్ కూడా అందడం కష్టం. అందుకని తమ్ముళ్ళెవరిదగ్గరైనా కొన్నాళ్ళుండు. తరువాత నేను తీసుకెళ్తాను." పెద్ద కొడుకు అభ్యర్థన.

"మీ కోడలికి ఒంట్లో బాగుండడంలేదు నాన్నగారూ. మీరూ, అమ్మ మిగతావాళ్ళెవరిదగ్గరైనా కొన్నాళ్ళు ఉంటే నేను ఎప్పుడు తీసుకెళ్ళేదీ చెప్తాను." రెండో కొడుకు నెమ్మదిగా తండ్రి పక్కన జేరి గొణిగాడు.

"నాకు మీ ఇద్దర్నీ వెంటనే తీసుకెళ్ళాలనే ఉంది కానీ, మా ఆవిడ మొండి. సరిగా చేస్తుందని నమ్మకం లేదు. ఈ డబ్బున్న వాళ్ళని కోడళ్ళుగా తెచ్చుకోవద్దని ముందే చెప్పాను. మీరు వినిపించుకోలేదు. మంచి సంబంధం, మంచి సంబంధం అని ఉవ్విళ్ళూరి మరీ ఈ సంబంధం చేశారు" తప్పంతా తండ్రిదేనన్నట్లు మూడో కొడుకు బాంబు పేల్చాడు.

అయిదో కొడుకుకి అప్పుడే పెళ్ళయింది. అప్పుడు వాళ్ళదగ్గరకు వెళ్ళడం ఇద్దరికీ ఇష్టం లేదు.

ఆరో కొడుక్కి పెళ్ళి కాలేదు. ఎక్కడో దూరంగా ఉద్యోగం చేస్తున్నాడు. "పొరపాటునో, గ్రహపాటునో మీ ఇద్దరలో ఎవరికైనా బాగుండకపోతే నేనున్న చోట సరైన వైద్యం కూడా దొరకదు. వెంటనే వీళ్ళెవ్వరి దగ్గరికైనా తీసుకు రావడం కష్టం.... త్వరలో నాకూ ఈ రాష్ట్రం ట్రాన్స్‌ఫరవుతుంది. అంతవరకూ మిగతావాళ్ళ ఎవ్వరిదగ్గరైనా ఉండండి" ఆఖరివాడి సలహా.

నేను రచయితని. ఫామిలీ ప్లానింగ్ లేకుండా ఎక్కువ మంది పిల్లల్ని కంటే వచ్చే కష్టాల్ని ఎన్నో కథలుగా రాశాను. కానీ ఎక్కువమంది పిల్లలుంటే తమ బర్డెన్.... కాదు బాధ్యతని .... ఎవరికి వారు పక్క వాళ్ళమీదికి తోసేస్తారు. ఎంత ఎక్కువమంది పిల్లలుంటే అంతటి అనాధ జీవితాన్ని గడపాల్సిన కష్టం వస్తుంది అని అప్పుడే తెలుసుకున్నాను. ఒక్కడే కొడుకైతే కష్టమో నిష్ఠూరమో

అతడే భరించాల్సిన పరిస్థితి వస్తుందని అర్థమైంది.

ఇంతమంది పిల్లలున్న వాళ్ళు అలా అనాథలుగా అలమటించకూడదు. కష్టమో, నిష్ఠూరమో వాళ్ళ బాధ్యతని నేనే స్వీకరించాలి. అమ్మ, నాన్నగార్లని మా యింటికి తెచ్చుకున్నాను.

వాళ్ళు మా ఇంట్లోనే ఉంటున్నారు.

వాళ్ళు ఉంటున్నందుకు నాకేమీ బాధనిపించడంలేదు గానీ వాళ్ళు - ముఖ్యంగా నాన్నగారు నన్ను పోస్ట్ గ్రాడ్యుయేట్ చేయించి వుంటే నేను వాళ్ళని ఇంకా బాగా చూడడానికి అవకాశముండేది కదాఅనే నా బాధ నామనస్సుని పట్టి పీడిస్తూనే ఉండేది.

నీ ఇతర కొడుకులెవరూ పట్టించుకోకపోయినా నేనే చూస్తున్నాను. నువ్వు చదివించుకోకపోయినా, నేనే పోస్ట్‌గ్రాడ్యుయేషన్ చేసి, డాక్టరీ పట్టా కూడా పొందాను. అని ఆయన అసమర్థతను ఎత్తి చూపాలనే ఆలోచన నా అంతరాంతరాళాలలో ఎక్కడో ఉంది.

అదే నన్ను పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తిచేసి, పట్టుదలగా డాక్టరేట్‌ని పొందేటట్లు చేసింది.

నాన్నగారు తన మాటల్ని ఎప్పుడో మరచిపోయి ఉండవచ్చు. కానీ అవి అప్పటినుంచి నా చెవుల్లో మారుమోగుతూనే ఉన్నాయి. ఆ కారణంతోనే డాక్టరేట్ పొందడంతో పాటు గర్వంగా ఈ విషయాన్ని ఆయనకి చెప్పాలని ఆ రోజుకే వచ్చేటట్లు విజిటింగ్ కార్డ్సు వేయించాను.

ఈ కార్డ్ చూడగానే ఆయన ముఖం మాడిపోతుంది. అది చాలు - దానికోసమే నేనింత పట్టుదలగా డాక్టరేట్ సాధించాను.

ఇంటికి వెళ్ళగానే గుమ్మంలోనే ఎదురయ్యారు నాన్నగారు.

"వైవా అయిందిరా ..." అడిగారు.

"వైవా అవ్వడమే కాదు. డాక్టరేట్ డిక్లేర్ చేశారు. గర్వంగా విజిటింగ్ కార్డ్‌ను ఆయనకు అందచేశాను. దాన్ని చూడగానే ఆయన ముఖం మాడిపోలేదు. వెయ్యి కాండిల్ బల్బులా వెలిగిపోయింది.

"ఈ కార్డ్‌ని నా జేబులో పెట్టుకుంటాను" అన్నాడు. ఆకార్డ్‌ని భద్రంగా జేబులో పెట్టుకున్నారు ఆయన.

నా ఇంట్లోనే ఉంటారు. నా విజిటింగ్ కార్డ్ ఆయనకక్కరలేదు. అయినా జేబులో పెట్టుకున్నారు. తన కొడుకు పేరు ముందు డాక్టర్ అని పదే పదే చదువుకోవడానికి.

ఈ ఆలోచన రాగానే ఆయన ముఖం కాదు - నా ముఖం మాడిపోయింది.

తన అసమర్థతతో చెయ్యలేని పనిని కొడుకు చేశాడని ఆయన ముఖంలో గర్వం !

నువ్వు నాకు పెద్ద చదువులు చెప్పించకపోయినా నేను చదువుకున్నాను అన్న అహంకారం ఆయన అమాయకత్వం, ప్రేమ ముందు నా అహంకారం ప్రతీకార ధోరణి తలవంచేశాయి.

తండ్రి, కొడుకు కన్నా ఆర్థికంగా, అధికారికంగా ఎంతటి తక్కువవాడైనా అభిమానాన్ని కుమ్మరించడానికి, ప్రేమని పంచివ్వడానికి ఎంతటి పెద్దవాడో అర్థమైంది.

'నువ్వు చెప్పించకపోయినా నేను పోస్ట్ గ్రాడ్యుయేషన్ చేసి, డాక్టరేట్ కూడా పొందాను చూశారా? అని సవాలు విసరాలనుకున్న నా నోటి నుంచి "అంతా మీ ఆశీర్వాదబలం నాన్నగారూ... లేకపోతే చదువు మానేసి ఉద్యోగం చేసుకుంటున్న నేను, ఇంత పట్టుదలగా డాక్టరేట్ సాధించగలిగేవాణ్ణా" అనే మాటలు వెలువడ్డాయి. ఈ మంచి మాటలు రావడానికి కారణం ఆయన మంచితనమే !

## ఆనాడు - ఈనాడు

ఆనాడు
కృతయుగంబందు
అవనీతలమొక
నందనవనమట.

అట
చతుష్పాదియై
ధర్మదేవత
నడయాడెనట

తదుపరి
త్రేతాయుగంబందు
రచ్చగెలుచుటయె
రాజసమనుకున్న రాముడు
సీతనడవికంపి
ఇంటిసంగతి మరచె

నాడె
మొదలాయె పిదప బుద్ధులన్ని
మనువింట పుట్టి పెరిగిన
మా మనంబులందు
మానవమాత్రులము
మేము మరి

సరి, సరి
ఇక

ద్వాపరయుగంబందు
కృష్ణుటి సంగతందురా
పచ్చిదొంగ యతడు
వానికతను
కంచికంపుటే యుచితము

అక్కటా
కలియుగంబిది
ఏకపాదియై ధర్మదేవత
కనులు మూసుకొనియె
రచ్చసంగతి
గాంచ నిచ్చగించక

అయినా
ఈనాడు
ద్వెపాదులు
ఇంటగెలువ
మార్గమొక్కటి కలదు
దంపతులిరువు
"అర్ధనారీశ్వరమె"
ఆదర్శమనుకొంటె
కాదా ఈ భువియొక
భూతలస్వర్గము

- ఇందిర కొల్లి
Suffern, NY


వాస్తుశాస్త్ర సంప్రందింపులకై
**VASTU CONSULTANCY**
**Mr. Sivsankar Buddiga**
**P: (512) 358-8646**
**email: sivashankarb@hotmail.com**


తేడా (ముగింపు)

ఆయన మాత్రం ఇవేవీ వినిపించుకోకుండా "డాక్టర్" విజిటింగ్ కార్డ్‌ని జేబులోంచి మరోసారి బయటికి తీసి. పైకి చదివారు. అలా చదువుతుంటే ఆయన కళ్ళలోంచి ఆనందబాష్పాలు.... ఆయననలా చూస్తున్న నా తల సిగ్గుతో వాలిపోయింది. నా కళ్ళ వెంట నీళ్ళు ధారగా కారసాగాయి. ఇవి పశ్చాత్తాప బాష్పాలు.

తనవల్ల చేతకాని పనిని కొడుకే స్వయంగా సాధించగలిగాడనే తృప్తి ఆయనదైతే, నువ్వు చెయ్యకపోయినా నా అంతట నేను సాధించగలిగాననే కసి నాది ! ఆయన ధోరణిలో హుందాతనం, నా ప్రవర్తనలో సిగ్గుమాలిన తనం ! కానీ రెండింటికీ మధ్య ఎంత తేడా !

(రచయిత అనుమతితో, ఈనాడు సంపాదకులకు కృతజ్ఞతలతో)

## ప్రఖ్యాత సినీతార - ''ప్రజానటి''
## శ్రీమతి జమునా రమణారావు గారితో ముఖాముఖీ

*జనని: నమస్తే! జమున గారు ముందుగా మీ పూర్తి పేరు, తల్లి దండ్రులు, చదువు వగైరా వివరాలు తెలియచేయండి.*

జమున: నాజన్మరాశి ప్రకారం ఏదైనా నదిపేరు రావాలని చెప్పారు. నా అసలు పేరు - పూర్తిపేరు కూడ జమున. మా అమ్మగారు కౌసల్యాదేవి సంగీతవిద్వాంసురాలు . మా నాన్న గారు నిప్పాణి శ్రీనివాసరావు గారు. హంపి కర్ణాటకలో పుట్టాను. దుగ్గిరాలలో పెరిగాను. నేను SSLC వరకూ చదువాను.

*జనని: మీ సినీరంగప్రవేశం ఎలా జరిగింది?*

జమున: నేను చిన్నప్పుడు వేసిన స్కూలు డ్రామాలలో నా నటన చూసి మెచ్చుకుని ఆనాటి దర్శకుడు డా॥రాజారావు గారు నన్ను సినీరంగంలోకి ప్రవేశ పెట్టారు. మొదటి చిత్రం పుట్టిల్లు - 1952 లో అప్పటికి నా వయసు 15 సం॥లు.

*జనని: ఇంతవరకు మీరుఎన్ని చిత్రాలలో, ఎన్ని భాషలలో నటించారు? చిట్టచివరి సినిమా లేమిటి?*

జమున: తెలుగు, హింది, అరవం, కన్నడం నాలుగు బాషలలో దాదాపు 200 చిత్రాలలో నటించాను. నా చివరి సినిమా రామ పట్టాభిషేకం. 'అక్బరు - సలీం - అనార్కలి' 1982లో, 'రాజ్ తిలక్' హిందీలో 1983.

*జనని: నిర్మాతగా మీరు తీసిన చిత్రాలున్నాయా?*

జమున: 1978 డా॥మమత చలన చిత్రనిర్మాణం ప్రారంభించి బాలు,సుశీల గార్లతో పాటలు కూడ పాడించి రికార్డు చేశాము. కారణాంతరాల వల్ల అది అసంపూర్తిగా మిగిలిపోయింది. యిర్వై సంవత్సరాల తర్వాత ఆ కథకు మా అమ్మాయి ''స్రవంతి'' ని హీరోయిన్‌గా పెట్టి టెలివిజన్ సీరియల్‌గా తీసి( 13 ఎపిసోడ్స్) దూరదర్శన్‌లో విడుదల చేశాము.

*జనని: మీది ప్రేమ వివాహమా?*

జమున: మాది పెద్దలు కుదిర్చిన సంబంధం. మా వివాహం 1965లో జరిగింది. ఆరోజులలో మాశ్రీవారు డా॥రమణారావు గారు Phdచేసి, రిసెర్చి చేస్తూండేవారు. ఉస్మానియా యూనివర్సిటీలో జువాలజీ ప్రొఫెసర్ గా పనిచేసి రిటైరైనారు.

*జనని: పెద్దలు కుదిర్చిన వివాహాలపై మీ అభిప్రాయ మేమిటి?*

జమున: నాకు సాంప్రదాయాలంటే గౌరవం ఎక్కువ. మా అమ్మాయికి కూడ సాంప్రదాయ బద్ధమైన వివాహం చేయాలనే ప్రయత్నం. నిజమైన ప్రేమ భార్యాభర్తల మధ్య పెళ్ళైన తర్వాతనే కలుగుతుంది.

*జనని: మీ పిల్లల గురించి వివరాలు చెప్పండి*

జమున: మా అబ్బాయి ''వంశీకృష్ణ'' 1969లో పుట్టాడు. యూనివర్సిటి ఆఫ్ Massachusettesలో మాస్ కమ్యూనికేషన్‌లో Phdచేసి NewHampshireలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పని చేస్తున్నాడు. మాకోడలు కాలిఫోర్నియాలో MSచదువుతున్నది. మా అమ్మాయి 'స్రవంతి' ఈ సంవత్సరమే డిగ్రీ కాలేజీలో చేరింది.

*జనని: మీరు సినీ జీవితం నుంచి ఎందుకు విరమించుకున్నారు?*

జమున: తల్లిపాత్రలు కాక హీరోయిన్ పాత్రలతోనే రిటైరవాలని కావాలనే సినిమాలలో నటించడం తగ్గించాను.

*జనని: మీరు నటించిన సినిమాలలో మీకు బాగా నచ్చిన పాత్ర లేమిటి?*

జమున: నటనా శక్తిని నిరూపించగల బరువైన పాత్రలంటే నాకు చాలా యిష్టం. చిరంజీవి, రాంబాబు, మంగమ్మశపథం, మూగ మనసులు, ముద్దుబిడ్డ, పుట్టిల్లు, మిస్సమ్మ, చిరంజీవులు, బంగారుతల్లి, తులాభారం, మూగనోము, యశోదకృష్ణ .... వగైరా.

*జనని: మీకు పెంపుడు జంతువు లంటే చాలా అభిమానమని విన్నాము. చాలా కుక్కలున్నాయట?*

జమున: నిజమే. నాకు చిన్నప్పటినుంచి జంతుప్రేమ విపరీతం. జింక, ఉడుత, గుర్రం, రాబిట్, రామచిలుక, 23 కుక్కలుండేవి. ప్రస్తుతం 8 కుక్కలున్నాయి. WildLifeAnimalsచూడాలని ప్రత్యేకించి South Africa ప్రయాణం చేశాము.

*జనని: మీ అభిమాన హీరో ఎవరు?*

జమున: శివాజీగణేశన్

*జనని: ప్రఖ్యాత నటుడు శ్రీకొంగర జగ్గయ్య గారు మీకెలా పరిచయం?*

జమున; శ్రీ జగ్గయ్యగారు మాకు హైస్కూలులో మాష్టారు.

*జనని: సినీ రంగంలో మీకు వచ్చిన బిరుదులు, గుర్తింపుల గురించి తెలియచేయండి?*

జమున: సాంస్కృతిక సభల నుంచి వచ్చిన అవార్డులు సత్కారాలు కాక 10-12సార్లు నేషనల్ అవార్డులు, ఫిలిం అవార్డులు అందుకున్నాను. మిలన్ చిత్రంలో (హిందీ) నాకు ఉత్తమనటిగా ఫిలిం ఫేర్ అవార్డు వచ్చింది. వంద సంవత్సరాల చరిత్ర ఉన్న చెన్నపురి ఆంధ్రమహాసభవారు నాకు ''కళాభారతి'' అన్న బిరుదునిచ్చారు.

పాతికేళ్ళ నా సినీ జీవితానికి గుర్తుగా హైదరాబాద్ కల్చరల్ అసోసియేషన్ వారు 1978లో నాకు ''ప్రజానటి'' అన్న బిరుదు నిచ్చారు. ఇది అరుదైన గుర్తింపు. నటిగా ప్రజాసేవకురాలిగా గుర్తింపు తెచ్చుకున్నాను.

*జనని: వృత్తి కళాకారులకై మీరు చేస్తున్న సేవ గురించి వివరాలు చెప్పండి?*

జమున: 1977లో నేను ఆంధ్రప్రదేశ్ రంగస్థలవృత్తి కళాకారుల సమాఖ్య అధ్యక్షురాలి నయ్యాను. అప్పటికి రాష్ట్ర వ్యాప్తంగా 800 మంది సభ్యులున్నారు. ఆ సంస్థకు 26 శాఖలు తెరిపించి, 10,000 మంది సభ్యులను చేర్పించాను. నాటక, జానపద, సంగీత, తోలుబొమ్మల, హరిదాసులు, సురభిసంస్థలు వగైరా కళాకారులందరికీ న్యాయం చేకూర్చాలని ఆర్థిక వైద్య సహాయంతో బాటు, ఇళ్ళస్థలాలు, పెన్షనులిప్పించాను.

*జనని: నాటక అకాడమీ అధ్యక్షురాలిగా మీరేంచేసారు?*

జమున: నాటక రంగ చరిత్రలో మరపురాని ఘట్టం శ్రీ బళ్ళారి రాఘవ గారి శత జయంతి సందర్భంగా బళ్ళారి రాఘవ గారి స్టాంపును కేంద్రప్రభుత్వం ద్వారా ముద్రింపచేయడం. అంతవరకూ తెలుగు కళాకారులకు ఇంత గుర్తింపు లేదు. ''పృథ్వీరాజ కపూర్'' స్టాంపు వుండినది.

*జనని: సినీకళాకారులకై మీరు చేస్తున్న సేవలు తెలియచేయండి?*

జమున: నటి సావిత్రి, శ్రీనాగయ్య గార్ల ఆర్థిక పతనం నన్ను కలవర పెట్టింది. చితికి పోయిన వృద్ధ సినీ కళాకారులకై ''జమున చారిటబుల్ ట్రస్టు''ను ప్రారంభించాను. చందాలు వసూలుచేసి, చేతనైనంతవరకు వీరందరికీ సహాయపడాలని నాతాపత్రయం.

*జనని: 'సత్యభామ' పాత్రను మీరెంతో అభిమానిస్తారని విన్నాను.*

జమున: నిజం-మా ట్రస్టుకు ధనసహాయం కోసరం ''కృష్ణతులాభారం'' నాటకం (2 గంటలు) వేశాము. ''వీర సాత్రాజితి'' టెలీఫిలిం కాడా తీశాను. సత్యభామ పాత్రపై నాకున్న మమకారం కొద్దీ రెండింటి లోనూ సత్యభామగానేనే వేశాను. రెండింటినీ దూరదర్శన్ వారు ప్రదర్శించారు.

*జనని; మీరాజకీయ జీవితం ఎలాప్రారంభమైంది?*

జమున: 1983 ఆగష్టు నెలలో నాకు శ్రీమతి ఇందిరా గాంధి గారినుంచి రాజకీయాలలో చేరమని పిలుపు వచ్చింది. ఆహ్వానం మన్నించి కాంగ్రెస్ పార్టీ కార్యవర్గ సభ్యురాలిగా 5 సం॥లు పని చేసాను. తర్వాత2 సం॥లు 1989-91 ఇందిరా కాంగ్రెస్ పార్లమెంటు మెంబరుగా సేవచేసాను. తెలుగు, యింగ్లీషు, హిందీభాషలలో దేశమంతటా తిరిగి ఉపన్యాసము లిచ్చాను. 1994-95 సం॥లలో మహిళా కాంగ్రెసు అధ్యక్షురాలిగా భాధ్యతలు చేపట్టాను. రాజీవ్ గాంధీగారి అస్తమయంతో పార్టీ శిథిలావస్థలో నున్న కారణంగా రాజకీయ జీవితానికి స్వస్తి చెప్పాను.

*జనని: ఆనాటి సినిమాలకు ఈనాటి సినిమాలకు ఉన్న వ్యత్యాసం చెప్పండి?*

జమున: ఆ రోజుల్లో సినీ కళాకారుల మధ్య నటనా సామర్థ్యం పట్ల ఆరోగ్యకరమైన పోటీ ఉండేది. సినిమాలు కళాత్మకంగా, ప్రభోదాత్మకంగా ఉండి, వినోద ప్రాధాన్యమైన చిత్రాలు కూడ కథాబలంతో సాగేవి. సాంఘిక వ్యవస్థలనెదిరిస్తూ, దేశభక్తి పరంగా ఉండేవి. ఈనాటి చిత్రాలు హీరో, హీరోయిన్లబలంతో నడుస్తున్నాయి. భాషలో శ్లేష, పోరాటాలు, ఎక్కువయి దిగజారుతున్న సినీ వ్యవస్థ యువతరానికి విచ్చల విడితనం, తిరుగు బాట్లు నేర్పుతున్నాయి.

*జనని: ఆనాటి నాయికా నాయకులకు, నేటి హీరో హీరోయిన్లకు వ్యత్యాసమేమిటి?*

జమున: యీనాటి సినిమాలలో గూండా నాయకులు, నాయకుని లోనే గూండాలు. నాయకుడే ''రేపు'' చేయడం మామూలై పోయింది. ఆనాటి చిత్రాలలో నాయికలను, కరుణ-ప్రేమ, క్షమ - ఓర్పు, పొందిక, ఆదరణ, కట్టుబాట్లు, ఆత్మాభిమానం ఉండి, మూర్తీభవించిన భారత స్త్రీగా రూపొందించేవారు. యినాటి సినిమాలలో హీరోయిన్లు అర్ధనగ్నంగా, వాంపులకు, హీరోయిన్లకు వ్యత్యాసంలేకుండా విచ్చలవిడితనం ప్రదర్శిస్తున్నారు.

*జనని: అమెరికా లోని ప్రవాసాంధ్రుల సంస్కృతిపై మీ అభిప్రాయం ఏమిటి?*

జమున: వివిధ రంగాలలో ఉన్నతి సాధించిన ప్రవాసాంధ్రులందరికీ తెలుగు సంస్కృతిపై మాతృభూమిపై మమకారం ఎక్కువగానే ఉంది. ఇక్కడ పిల్లలందరు చక్కగా నృత్యం చేస్తారు. ఇండియా నుండి నాట్యబృందములను పిలిపించ నవసరం లేదు. కానీ పిల్లలపై తల్లిదండ్రుల ప్రభావంకన్నా పరిసరాల ప్రభావం ఎక్కువగా ఉంది.

*జనని: మీరు చెప్పదలచుకున్న ఆఖరి విషయం ఏమిటి?*

జమున: ఏరంగంలోనైనా తమ గౌరవాన్ని నిలుపుకోవడం, పోగొట్టుకోవడం స్త్రీల చేతులలోనే ఉంది. అవగాహన - క్రమశిక్షణ ఉంటే పరిస్థితులనెదిరించవచ్చు. సినిమా పరిశ్రమలో ఉంటున్న స్త్రీలకు వ్యక్తిత్వం - ఆత్మ గౌరవం నిలుపు కోవడం కష్టమే కానీ అసాధ్యం కాదు. కొన్ని క్లిష్ట పరిస్థితుల నెదిరించ వలసిరావచ్చు. కానీ టేలంటు ఉండి, ఆత్మ బలముంటే జయించి నిలబడవచ్చు. దాని కి నేనే సాక్ష్యం. నావివాహం - సంసారం - శ్రీ సాయిబాబా గారి పరిచయం నాపూర్వజన్మ ఫలం.

# మెఱుపులు : పరిష్కారం కాని సమస్యలు

- వేమూరి వేంకట రామనాధం, **Piscataway, N.J.**

నౌకకు జెండా ఎటువంటిదో మానవ జీవితానికి సమస్య అటువంటిది. ఇదిలేక జీవితంకాని ప్రపంచం కాని కుతూహలజనకంగా ఉండదు. "నాకు ఏ సమస్య లేదు" అనే మనిషి భూలోకంలో ఉండడనుకుంటాను. స్వర్గంలోనైనా ఇంద్రునికీ రెండు నిరంతర సమస్యలున్నాయి: ఒకటి, తన ఆధిపత్యం పోయే పరిస్థితులను నయానానో భయానానో ఎలా తప్పించుకొనటం; రెండు, తనకున్న దురదృష్టం, పరస్త్రీ వాంఛ. ఇది ఆ మహారాజును కోడిని కూడా చేస్తుంది.

జెండా లేనిదే నౌకను ప్రభుత్వపు చిత్తాలో ఎక్కించరు; అలాగే సమస్యలేని బ్రదుకు - మనిషిదైనా, దేశానిదైనా - చరిత్రలో దొరకదు. అయితే ఒక సమస్య పరిష్కరించబడినట్లుంది, కాని మఱొకటి ఉంటూనే ఉంటుంది. జాగ్రత్తగా ఆలోచించండి, పెళ్ళి కూడ అంతే.

అయితే మానవజీవితంలో ధ్యేయం ఏమంటే పసిగట్టిన సమస్యను పరిష్కరించటం. ఇది యెంత సులభం కాదో మూడు జీవితరంగాలను తావలంగా తీసికొని వివరిస్తాను: సంఘ సంస్కృతి; ఆర్థికవ్యవస్థ; రాజకీయ పరిస్థితి.

సంఘ సంస్కృతి: ఈ శీర్షిక క్రింద - మిగత శీర్షికల సందర్భుంగావలెనే-ఎన్నో అంశాలు తీసికోవచ్చు. ఇది స్థలపరిమితమైన మెఱుపు కనుక ఒక్కటి మాత్రం చర్చిస్తాను, మన నివాసస్థానానికి చాల సన్నిహితమైనది: డ్రగ్సు-మత్తుమందులు. ఈ సమస్య అమెరికాలో ఎంత విస్తృతంగా ఉన్నదో, దీనిని తొలగించటానికి ప్రభుత్వం ఎన్నివిధాలుగా ప్రయత్నిస్తున్నదో చాలమందికి తెలియనేతెలుసు. నా వ్రాత యొక్క లక్ష్యం ఏమంటే, కొంత విశ్లేషణను సరఫరా చేయటం.

ఆర్థికశాస్త్రం రీత్యా, ఏ వస్తువైనా వినియోగదారుడు ఉంటేనే ఉత్పత్తి అవుతుంది. లేదా, ఉత్పత్తిదారుడు దివాలా తీస్తాడు. ఒక వస్తువు మంచిదికాదు అని ప్రభుత్వం నిర్ణయించినప్పుడు దాని వినియోగం అరిగట్టటం ఉత్తమతమమైన మార్గం. అది అంతగా వీలుకానప్పుడు- ఉ. డ్రగ్సు, తుపాకులు- ఉత్పత్తిని అవరోధింటటం ఒక మార్గం. ఇదీ అంత తేలిక కాకపోవచ్చు; కాని మనదేశంలో మన ఉత్పత్తివిధానం మీద - నిర్వచనరీత్యా - మన ప్రభుత్వానికి శాసించే, అరిగట్టే, నియంత్రించే శక్తి ఉంటుంది. ఇది సరిగా ఉపయోగించుకొనకపోవటం ఒక కారణం, ఇది పరిష్కారం కాని సమస్యక్రిందకు రావటానికి.

సరే, యీ వస్తువు ప్రజలకు అందుబాటులో ఉండకుండా చేయాలంటే, స్వదేశంలో దాని ఉత్పత్తిని నిరోధించినా బైటనుండి వచ్చే దిగుమతులను అరిగట్టవలసి ఉంటుంది. అమెరికాకు ఇక్కడే పెద్దసమస్య ఉంది. కొలంబియా తీసుకుందాం. ఇది దక్షిణ అమెరికాలో ఒక దేశం; అంత:కలహాలకులోనైనది; తిరుగుబాటుదారులు - గోరిల్లాలు, తీవ్రవాదులు- ప్రభుత్వం మీద ఎగపడడానికి వలసిన స్తోమత పేర్చుకోటానికి ధనం మద్దతుకావాలి. ఇది ఎలా వస్తుంది, వాటాదారులను వాల్‌స్ట్రీట్‌లో అర్థించటానికి వీలులేదు; కొలంబియాలో కూడ బహిరంగంగా ఎవరూ ధనసహాయం చేయరు, పైగా ధనంగల ఖామందులు ప్రభుత్వంవైపు ఉంటారు గదా. ఇక ఈ ఎదురీతగాళ్ళకు ఒక మంచి అవకాశం ఉంది, అమెరికా పుణ్యమా అని: డ్రగ్సు ఉత్పత్తిచేసి, అవి అమెరికాకు పంపి, ఇక్కడ దొటికే అమ్మకం ధనాలను సేకరించి, వాటి సాయంతో తమ రాజకీయ లక్ష్యాలను కొనసాగించుకోటం. ఎంత డొంకతిరుగుడుగా కనిపించినా, నిజం ఇది. అమెరికా కొలంబియాకు ప్రత్యక్షంగా డ్రగ్సు "పంట" ను పరిమార్చటానికి గాని, ఆ "వ్యవసాయదారుల" ను అణచే పుష్టిని అక్కడి ప్రభుత్వానికి కలిగించటానికి గాని, ధన సహాయం చేస్తున్నది. ఒక ముచ్చటైన అంశం ఏమంటే, ఎంత యెక్కువగా పంట పండిస్తే అంత మంచిది అక్కడి ఉత్పత్తిదారులకు. అంతకు తగినట్లుగా అమెరికానుండి ధనసహాయం రావచ్చు.

ఇంతకు సమస్య ఏమంటే, మన బంగారం మంచిదయితే కమసాలిని అనటం ఎందుకు, అన్నట్లు,
అమెరికాలో డ్రగ్సు వినియోగం లేకపోతే ఇతర దేశాలవారు దానిని ఎగుమతి చేసి యేంలాభం గణిస్తారు? ఇక్కడి వినియోగదారులను అదుపులో పెట్టగల సంపూర్ణదార్ఢ్యం ప్రభుత్వానికి కలగాలి. ఇది ఎలా అన్నది పెద్ద సమస్య. గొప్పగొప్ప వారు కూడ 'ఆ నేను ఎప్పుడో ఒక మారైనా డ్రగ్సు సేవించాను' అన్న తీరున ఉన్న దేశంలో ఇది తేలిక కాదు. పైగా ఇదొక బంగారు గని. ఆ కొలంబియాలోని బీద 'రైతు" లతో పాటు, దారిలో వినియోగదారుని చేతిలోని ఆ మందు వచ్చేలోపుగా ఎందఱు అదృష్టవంతులు ఇతరులు మేడలు కడుతున్నారో, ఇక్కడగాని ఏ "పనామా" లోనైనా గాని!

ఈ సమస్యను గుఱించి మనం ఎన్ని దశాబ్దాలుగా వింటున్నాము! పరిష్కారం కాని సమస్యల తరగతిలో దీనిని చేర్చాలిగదా.

ఆర్థికరంగం : ఇంతకన్న అతాత్కాలికమైన సమస్య ఒకటి ఉంది. ఇది ఎన్నో ఆర్థిక పరిస్థితులన్నింటికి మకుటాయమానమయినది: ధనవంతులకు బీదలకు మధ్యగల అంతరాయం. ఈ ఆర్థిక-అసమానత్వం అనేక విధాలుగా నిరూపించవచ్చు.

ఒకదేశంలో, ఏనాటినుంచో ధనవంతులు అన్నవారు పేదలన్నవారు ఉంటూనే వచ్చారు. సమస్యాస్వరూపం ఏమంటే, వారి మధ్యనున్న అంతరాయం (గ్యాప్) క్రమంగా ఎక్కువవుతోంది కాని తగ్గటంలేదు. ఇది కేవలం వెనుకపడి ఉన్న దేశాలలోనే కాదు, అభివృద్ధినందిన ధనిక దేశాలలో కూడాను. ఒక చిన్న ఉదాహరణ: న్యూయార్కు పట్టణంలోని పెరుగుతున్న ఆదాయభేదాలు. 1987 నుండి 1997 కు 20,000 కాని అంతకు తక్కువగాని సంపాదించే వారి సంఖ్య (టాక్సులు కట్టేవారిలో) 33% నుండి 40% కు పెరిగింది. 125,000- ఒక మిలియను వారి సంఖ్య కొద్దిగా పెరిగింది; మిలియన్ పైన వారి సంఖ్య 4,100 నుండి 7,500 కు పెరిగింది. అంటే బీదవారి సంఖ్య-నిష్పత్తిగా-పెరిగింది, ధనికుల సంఖ్య-దానికి విచిత్ర ప్రతిబింబంలాగా పెరిగింది! (న్యూయార్కు టైమ్స్, జూన్2,2000, బి-5)

ఇక వెనుకబడ్డ దేశాల సంగతి చెప్పనే చెప్పనక్కరలేదు. ఫిలిపీన్సులో ఉన్న 74 మిలియన్లలో సుమారు మూడవ వంతు రోజుకు ఒక డాలరుకన్న తక్కువ సంపాదించేవారు. గార్బేజి గుట్టల నీడలలో బ్రదుకుతూ- అవి కూలితే చస్తూ-ఆ పర్వతాలలో ఏవైనా అమ్మదగిన "స్క్రాపు" (scrap) ఉన్నదా అని వెదుకుతూ ఉండే జనులెందఱో!

ఇండియాలో కూడ పేదతనం గీతకు క్రిందుగా వచ్చేవారు సుమారు మూడవవంతు. చాలమందికి తెలుసు, ఎందఱో నెలకు 20, 30వేల రూపాయల జీతాలలో ఉన్నారని; అదినిజమే, ఇదీ నిజమే, మురికి కుప్పలలో పుట్టి, పెరిగి, చచ్చేవారి సంఖ్య కూడ పెద్దదే.

ఇంకొక తెలిసికోవలసిన విషయం ఏమంటే: ధనిక దేశాలు మొదలయిన సభలలో ఉపన్యాసాలు చేస్తున్నా, అభివృద్ధి పొందిన దేశాలకు మిగత దేశాలకు గల ఆర్థిక తారతమ్యాలు పెరుగుతున్నాయి గాని తఱగడం లేదు. వీరి అప్పులు అగ్నిపర్వతాలలో ఎదుగుతున్నాయి, నిద్రలేకుండా. ఇవి "సున్న" అయే మార్గం ఒకటే. వాటిని "కొట్టివేయటం". అర్థశాస్త్ర విద్యార్థులకు సుపరిచితమే, యీ సమస్య ఒక నాటిది కాదు, తిరిగి తిరిగి తలనెత్తతూనే ఉంటున్నదని.

రాజకీయ పరిస్థితి : ఈ శీర్షిక క్రింద అత్యుత్తమ-ఉదాహరణ మన కాశ్మీరు సమస్యయే. ఏనాడు జవహర్‌లాల్ నెహ్రూ, మౌంటుబాటను సలహాతో, దానిని యునైటెడ్ నేషన్సుకు పంపాడోగాని, అది అక్కడి అజెండాలో శాశ్వతంగా నిలిచిపోయింది. దీని వివిరాలు చదువరులకు విశదీకరించనక్కరలేదు. బహుశః, ఇక్కడే పుట్టి పెరిగిన వారొకటి తెలుసుకోవాలి, అది ఇండియాలో ఒక రాష్ట్రం - కాని ప్రత్యేకస్థాయి గలది. అందులో ముస్లింల సంఖ్య అధికశాతం. వారు ఇండియాలో ఉండవలెనని ఇండియా వాదం, పాకిస్తానుకు చెందాలని పాకిస్తాన్ వాదం; పైగా కాశ్మీరులో కొంతభాగం పాకిస్తాన్ ఎప్పుడో ఆక్రమించుకొని ఉంది. మూడురోజుల కొకమారు పాకిస్తాన్‌కు ఇండియాకు కాశ్మీరు కారణంగా యుద్ధం- గిల్లికజ్జానుంచి, పెద్దసంగరం దాకా. కాశ్మీరులో ఇండియా సైన్యం ఎంత ఎక్కువగా ఎప్పుడు నిలిచిఉంటుందో!

ప్రపంచ చిత్రపటం తెఱచి చూస్తే, ఇలాంటి సమస్యలెన్నో ఉన్నాయి- ఉదాహరణకు, శ్రీ లంక లో అరవవారి "స్వస్థాన సంగ్రామం", ఇరాకు, టర్కీ ప్రాంతాలలో బాధలు పడుతున్న "కర్డ్సు" (kurds) సమస్య, ఫిలిపీన్సు, ఇండొనీషియాలలో కొన్ని కొన్ని ద్వీపాలు స్వాతంత్ర్యం కోసం పోరాడుతూ ఉండటం, అంత గొప్ప యునైటెడ్ కింగ్‌డం లోను, నార్దరన్ ఐర్‌లండులో కాథలిక్-ప్రాటెస్టెంటుల నిరవధిక మారణహోమాలు!

ముగింపు : ఇంతవఱకు వ్రాసిన తర్వాత ఒకసారి తలయెత్తి చూశాను శీర్షికవైపు. అందులో "కాని" అన్న పదం ఉచితమా, "లేని" అన్నదా అని. దశాబ్దాలుగా పరిష్కారం కాని సమస్యను "లేనిది" గా వర్ణించవచ్చు. కాని చరిత్రయొక్క దీర్ఘకాల పరిధిలో అలా అనటం సమంజసం కాదు. మనమే అత్యుత్తమ-ఉదాహరణం; ఎన్ని దశాబ్దాలుగా పోరాడితే మన స్వాతంత్ర్యం సిద్ధించింది! ఈస్టరన్ టైమూరు వారు ఎన్ని హింసలకు లోనై ఇటీవలనే ఇండొనీషియానుండి విడిపోయి స్వతంత్రరాజ్యం అయినారో!

విశ్లేషణాత్మకంగా పరిశీలిస్తే, సమస్యకు పరిష్కారం లేదనుకొనటం నిరుత్సాహానికి నిరాశాదృక్పథానికి త్రోవతీస్తుంది. ఇది మానవునికి అయుక్తమే కాక, అసహజం కూడ. ఆశావాదానికి మానవుడు మనస్సును లగించినన్నాళ్ళు పరిష్కారం "లేనిది" అనుకొనకుండా, ఇంకా "కానిది" అన్న దృష్టితో ప్రయత్నం సాగించాలి. ఈ విధంగా చూపు పెంచుకుంటే కలిగే ప్రయోజనాలలో ఒకటియేమంటే, పరిష్కారానికి త్రోవదీసే ఉపాయాలను ఏర్పరచే నేర్పును సంపాదించుకొనటం. పరిష్కారం "లేని" సమస్య అని నీళ్ళు నమిలినన్నాళ్ళు, సాధ్యమయిన పరిష్కారం కూడ అలబ్ధం అవుతుంది. నిరాశ పెరిగి యత్నం తఱిగిన కొలది లబ్ధి కూడ దూరమవుతుంది.

అయితే ఒక పరిమితి ఉంది. ఉట్టినెగరలేని అమ్మ స్వర్గానికెగర చూచిందన్న ప్రాత సామెత గుర్తు తెచ్చుకుందాం, సాధ్యతానాభవత ఉన్నదా లేదా అన్న ప్రశ్నను ఆవేశం లేకుండా వేసికొని, పక్షపాతం లేకుండా సమాధానం చెప్పుకోవాలి. కాని రాజకీయదృష్ట్యా ఇది సర్వత్రా సాధ్యంకాదు ఏమంటే, ప్రతి ప్రభువుకు తన పదవి ఎన్నాళ్ళు ఉంటుందా అన్న ఆలోచన ప్రధానంగా ఉంటుంది. అంతకు మించిన విశాలశ్రేయస్సు ఏదా అని ఆలోచించటం, ఆలోచించినా ఆచరణలో విధానాలు ప్రవర్తింపజేయటం లోపించినంత కాలం ప్రతి సమస్యకు పరిష్కారం ఉందన్నది వ్యర్థమైన మోత అవుతుంది. కాని యిదొక తికమక. సరియైన విధంగా పరిష్కారం చేయాలన్నా, తిరిగి సమస్య తలయెత్తకుండా ఉండేట్లు పరిష్కారం చేయాలన్నా, ప్రభుత్వం దృష్టిలోను ఆచరణసూత్రాలలోను పరిపక్వత ఉండాలి. ఇదొక్కడే చాలదు. నలుగురిని కట్టుకునే తెలివితేటలు అవకాశం ఉండాలి. ఇది అంత సులభం కాదు, లెక్కలేనన్ని పార్టీలు చెలరేగిన ఇండియావంటి దేశంలో మఱీను.

దురదృష్టవశాత్తు ఎన్నో పరిష్కారం "కాని" సమస్యలు పరిష్కారం "లేని" సమస్యలుగా అంతమవుతాయి. కాని, అలా పరిష్కార కర్తలు పైకి చెప్పరు.

చిట్టచివరకు వైద్య పరిభాష నుండి ఒక ఉదాహరణ గుర్తుచేస్తాను. కొన్ని కొన్ని జబ్బులను "టెర్మనల్ డిసీజస్" అని వర్ణిస్తారు. అంటే, ఇక వాటికి నికరమైన శాశ్వతమైన చికిత్స లేదు అని. కాని వీటిలో కూడ, వైద్య పరిశోధనల పుణ్యమా అని కొన్ని అస్వస్థతలు క్రమంగా చికిత్సకు లొంగుతున్నాయి. మఱి కొన్ని లొంగవు గాని వాటి ఉధృతం కొంతగా అరికట్టబడుతుంది, ప్రాణంపోయే క్షణం మరింతగా దూరం చేయబడుతోంది. వైద్యుల ప్రజ్ఞావంతమైన దృష్టిలో కొన్ని వ్యాధులు- ముదిరిపోయిన కాన్సరులాంటివి-పరిష్కారం లేనివే.

ఈ ఉపమలో రూఢి అయేదేమంటే, మన సమస్యలలో-పరిష్కారం కానివనుకున్నవాటిలో-కొన్ని పరిష్కారం ఉన్నవి, కాని పరిష్కరింపబడనివి; కొన్ని పరిష్కారం కల్గగల్గినవి, కాని మనకింకా ఉపాయం దృఢంగా తెలియనివి; కొన్నిమాత్రం పరిష్కారంలేనివి. ఈ విభజనను మనసులో పెట్టుకొని సమస్యలను ఎదుర్కోవాలి, వ్యక్తులైనా ప్రభుత్వాలైనా........ 000

## APPAJOSYULA - VISHNUBHOTLA FOUNDATION OF AMERICA, INC.

(A not for profit trust)

గేయకర్తగా, యక్షగానకర్తగా, సంగీతదర్శకునిగా, వాగ్గేయకార పరిశోధకునిగా విశేషకీర్తి నార్జించుకొన్న **కళాప్రపూర్ణ శ్రీ బాలాంత్రపు రజనీకాంతరావుగారికి** ''2001 వ సంవత్సరపు ప్రతిభామూర్తి లైఫ్‌టైం అచీవ్‌మెంట్ అవార్డు" నఱ 2001 జనవరి 7వ తేదీన భీమవరంలో జరగబోయే తమ వార్షికోత్సవంలో అప్పాజోస్యుల - విష్ణుభొట్ల ఫౌండేషన్ (యు.ఎస్.ఏ) వారు 75,000 రూపాయల నగదు, ప్రశంసాపత్రం, జ్ఞాపికలతో ప్రదానం - చేయబోతున్నారు. ఆయన 1942 లో మద్రాసు ఆకాశవాణి కేంద్రంలో నిలయకళాకారునిగా చేరి వివిధ పదవులు నిర్వహించి 1970లో అహమ్మదాబాద్ రేడియోకేంద్రానికి, 1971-1976 వరకు విజయవాడ కేంద్రానికి డైరెక్టరుగా పదవీబాధ్యతలు నిర్వహించి, 1978లో పదవీవిరమణ చేశారు. అనంతరం తిరుపతిలో శ్రీ వేంకటేశ్వర కళాపీఠ నిర్దేశకులుగానూ, ఆకాశవాణి హైదరాబాదు కేంద్రంలో ఎమిరిటస్ ప్రొడ్యూసర్‌గానూ, తెలుగు విశ్వవిద్యాలయానికి సలహాదారుగానూ, పరిశోధకులకు సాహిత్య ఆచారునిగానూ తమ నిశిష్టసేవలందించి, 1990 నుంచి విశ్రాంతి పొందుతూ విజయవాడలో స్థిరపడ్డారు. ఆయనకు తెకస అభినందనలను తెలుపుతున్నది.

ఫౌండేషన్ వ్యవస్థాపకులైన ఆచార్య అప్పాజోస్యుల సత్యనారాయణ గారు తెకస శాశ్వత సభ్యులు. పెక్కు కార్యక్రమాలలో పాల్గొంటూనే ఉన్నారు.

# ధర్మం - అధర్మం - 11

-బోస్ బేతనపల్లి, Fairlawn, NJ.

(గత సంచిక తరువాయి)

శామ్యూల్ రాత్రి పది గంటలకు ఇంటికి వచ్చాడు. అప్పటికే, రీటా నిద్రపోయింది. నిశ్శబ్దంగా ఉంది అపార్టుమెంటు. డైనింగు టేబుల్ మీద భోజనసామాగ్రి, మంచినీళ్ళు, ప్లేటు, ఆ ప్రక్కనే ఆరోజు వచ్చిన మెయిలు నీట్‌గా సర్దివున్నాయి. కరెంటు బిల్లు, వీసా బిల్లు, వద్దంటున్నా అప్పు ఇస్తామంటూ వచ్చిన బాంక్ ఉత్తరాలు, జంక్ మెయిలు చూస్తూ నవ్వుకున్నాడు. స్నేహితులు, చుట్టాలు ఎవరు మర్చిపోయినా వీళ్ళుమాత్రం నెల తిరక్కుండానే 'హాయ్' అంటూ క్రమం తప్పకుండా పలకరిస్తారు. అప్పుడు కన్పించింది అడుగున అమ్మ ఉత్తరం ఆత్రంగా ఓపెన్ చేశాడు.

సాలూరు
మే 6, 2000.

చిరంజీవి శాంకు ఆశీస్సులతో అమ్మ వ్రాయునది. నీవు కొంతకాలంగా అక్కదగ్గర నుండి వెళ్ళిపోయి విడిగా ఉంటున్నావు. ఎందుకు అక్క దగ్గరనుండి వెళ్ళిపోయి విడిగా ఉంటున్నావో మీ ఇద్దరిలో ఒక్కరూ వ్రాయలేదు. ఒంటరిగా ఉన్న నీకు జత కుదిర్చి పెళ్ళి చేశాను. ఎలా ఉంటున్నావో కనీసం ఒక్క ఉత్తరం ముక్కయినా వ్రాయలేదు. తల్లి అల్లం, పెళ్లాం బెల్లం అనుకొనేది నీ విషయంలో సరిగ్గా సరిపోయింది. అమెరికా వెళ్ళిన తరువాత నువ్వు మారిపోయావురా. అమ్మను మర్చిపోయావు.
స్వంతంగా ఉంటున్నాడు గదా! సంపాదిస్తున్నాడు గదా! నువ్విక్కడ తిండికి ఇబ్బంది పడుతున్నా పట్టించుకోడా? కొడుకు డబ్బులు పంపడా? అని చాలామంది మొఖం మీదే అడుగుతున్నారు. నలుగురూ ఆడే మాటలకు నేను చచ్చిపోతున్నాను. నాకు చాలా చిన్నతనంగా ఉంది. కోపంగా ఉంది. నీకు కొమ్ములు వచ్చాయి. అయినా నువ్వు చల్లగా ఉండాలని ప్రభువును వేడుకొంటూనే ఉన్నాను.

ప్రేమతో,
అమ్మ.

ఉత్తరం మొదలు, చివర బాగానే ఉన్నాయి. మధ్యలో మేటర్ మాత్రం మేకులు గుచ్చుతున్నట్లుగా ఉంది. అమ్మ మాటలు జ్ఞాపకం వచ్చాయి. "అక్క మన పాలిటి దేవతరా. అది కష్టపడుతుందో, సుఖపడుతుందో తెలియనీయదు. మిషనరీ హాస్పిటల్‌లో పనిచేస్తున్నపుడు మిషనరీని పెళ్ళి చేసుకొని ఒంటరిగా అమెరికా వెళ్ళిన ధైర్యశాలి. నీ బీదతల్లి కష్టాన్ని తప్పించిన కరుణామయి. గొప్పవాళ్ళకు గొప్పదేవుళ్ళు, చిన్నవాళ్ళకు చిల్లరదేవుళ్ళు అన్నారు. హిందువుల్లో తక్కువైన మనకు ఏదేవుడూ దారి చూపించలేదు. శాపగ్రస్తుల్లా వున్న మనల్ని మిషనరీ రూపంలో ఆ క్రీస్తు ఆదుకొని దారి చూపించాడు." దేవుడు అక్కకు దారి చూపిస్తే, అక్క తనకు దారి చూపింది. అమెరికాలో హైస్కూలు చదువు తరువాత పైచదువుల నిమిత్తమో, ఉద్యోగాల నిమిత్తమో చాలామంది పిల్లలు తల్లిదండ్రులకు దూరంగానే బ్రతుకుతారు. అక్క పిల్లలే అక్క దగ్గర లేనప్పుడు, తను అక్క దగ్గర ఎలా ఉండగలడు? ఉండడానికి ఎంత సిగ్గనిపించిందో! అమ్మకు ఎలా వ్రాయగలడు? ఏమి వ్రాయగలడు?

తరువాత వాక్యం "ఒంటరిగా వున్న నీకు జత కుదిర్చి పెళ్ళిచేశాను" అన్న చోట ఆగిపోయాడు. కొడుకు ఒంటరిగాడు. సుఖంలేక చిక్కిపోతున్నాడు అనుకొని రీటాతో పెళ్ళిజరిపించింది. రీటావైపు జాలిగా చూస్తూ 'ఎవరి సుఖంకోసం చేసినట్లు ఈ పెళ్ళి? ఉదయం వెలుగుతో పనికి వెళ్ళిన నేను రాత్రి ఆలస్యంగా గాని ఇంటికి రాను. ప్చ్! నేనే ఒంటరి అనుకుంటే ఈ పెళ్ళితో మరోమనిషి ఒంటరిదయింది. ఇద్దరం భార్యాభర్తలం, ఒకే కప్పుక్రింద నివసించే మనుష్యులం. అమ్మకైనా, నాకైనా ఎంత స్వార్థం! ఒంటరి జీవితం కోసమేనా రీటాను పెళ్ళి చేసుకున్నది?'

మళ్ళీ ఉత్తరం చదవటం ప్రారంభించాడు. "తల్లి అల్లం, పెళ్ళాం బెల్లం" అన్న వాక్యంలో ఆలోచనలో పడ్డాడు. కని, పెంచి చదువు చెప్పించి పెళ్ళి చేయడం తల్లిదండ్రుల బాధ్యత. పిల్లలు తల్లిదండ్రులతో ఉండే టైమ్‌కంటే వాళ్ళ జీవిత భాగస్వాములతో ఉండేటైమ్ ఎక్కువ. పెళ్ళిచేసుకొని జీవితమంతా భాగస్వామిగా ఉండాలని వచ్చేమనిషికి ఇచ్చే గౌరవం, ప్రేమ- 'బెల్లం' అని ఆరోపణ. క్రూరంగా ఉందామాట!

అమెరికా వెళ్ళిన తరువాత తనను మారిపోయావు అంటుంది అమ్మ. కొడుకు బాగుపడితే ప్రార్థనలు చేసిన అమ్మ- తను చేసిన చిన్న పనికైనా 'మాబాబు బంగారు' అంటూ పొంగిపోయిన అమ్మ, తనకు చిన్న దెబ్బతగిలితే విలవిలలాడిపోయిన అమ్మ, తనను గుండెల్లో దాచుకున్న అమ్మ. అలాంటి అమ్మను తను మర్చిపోయినట్లు వ్రాస్తుందేమిటి అనుకుంటున్న శామ్యూల్‌కు మనసు అదోలా అయిపోయింది. స్వంతంగా ఉంటున్నాడు గదా! సంపాదిస్తున్నాడు గదా! అది నిజం. అర్హతకంటే అవకాశం గొప్పది. ఇండియా నుండి డిగ్రీలు చేతపట్టుకు వచ్చి, పరీక్షలు పాస్‌కాలేక చిన్న చిన్న జీతాలతో జీవితం వెళ్ళమారుస్తున్న వాళ్ళు చాలామంది ఉన్నారు. గంపెడంత ఆశతో వచ్చి, ఉద్యోగ అవకాశాలు లేక, అమెరికాలో బ్రతకలేక, ఇండియా తిరిగి వెళ్ళలేక మొగ్గగా ఉన్నప్పుడే బుగ్గి అయిపోతున్నారు కొందరు. ఈ విషయాలు అమ్మకు తెలుసా? వాళ్ళందరికంటే తన కాళ్ళమీద తను నిలబడి ఉండటం గొప్పే తనకు. ఎందుకో అమ్మ మాటల్లో వ్యంగ్యమే ఉందిగాని ఆర్తిలేదు.

తరువాత వాక్యంలో "నువ్వు తిండికి ఇబ్బంది పడుతుంటే కొడుకు పట్టించుకోడా" అని వ్రాసింది. ప్రపంచంలో ఎనిమిది వందల మిలియన్ల ప్రజలు తిండిలేక- కాస్త ఉన్న వారికి పోషక పదార్థాలు లేక అష్టకష్టాలు పడుతున్నారు. రోజుకి ఇరవై నాలుగువేల మంది ఆకలి చావులకు గురైపోతున్నారు. ఎంతమంది దీనులు- అనాథలు, అభాగ్యులు? యునైటెడ్ వే - స్పాన్సర్ ఎ ఛైల్డ్, రోజుకి అరవై తొమ్మిది సెంట్లు, నెలకు ఇరవై తొమ్మిది డాలర్లు. మనసులోనే అమ్మను స్పాన్సర్ చేసుకొని నెలకు 'ముప్పై' డాలర్లు పంపుతున్నాడు. ఈ మధ్యనే బాబూరావు వ్రాసిన ఉత్తరం ప్రకారం- నేషనల్ కెఫే లో హాయిగా సరిపోయే కప్పు భోజనం పన్నెండు రూపాయలు. అమ్మ మూడు పూట్ల తిన్నా తను పంపేడబ్బులో చిల్లర మిగలాల్సిందే. అయినా తను అందరు అనే మాటలకు చచ్చిపోతున్నట్లు వ్రాసింది.

'అమ్మా నీది ఏం అదృష్టం! ఉండటానికి గుడిసె ఉంది. తినడానికి పట్టెడన్నం ఉంది. గుడిసే మేడ, పట్టెడన్నమే పరమాన్నం అనుకునే మనసులేక నలుగురూ ఆడే మాటలకు చచ్చిపోతున్నావు. నేను కూడ ఇక్కడ నా కాళ్ళమీద నిలబడలేక చచ్చిపోతున్నాను.' అని గట్టిగా అరవాలనిపించింది శామ్‌కు. అమ్మది ఒకరకం చావు. తనది ఇంకోరకం చావు. ఇద్దరం చచ్చిపోతున్న వాళ్ళమే. 'అమ్మా, నువ్వు నాకోసం ప్రభువుని ప్రార్థిస్తున్నట్లే నేను నీ గురించి ప్రార్థిస్తూనే ఉంటాను. హాపీ మదర్స్ డే!'

ఆ పైన శామ్ మనసు వికలమై పోయింది. చిన్నప్పుడు అమ్మ ఒళ్ళో తలపెట్టుకు పడుకొన్నట్లు రీటా ఒళ్ళో తలపెట్టుకు పడుకొని సేద తీరాలనుకున్నాడు. మెల్లగా బెడ్‌వైపు నడిచాడు. నిశ్చలంగా నిద్రపోతూఉంది రీటా. రీటా మోము లేతగా, తేటగా, నిర్మలంగా, ఎంతో సుందరంగా ఉంది. బెడ్ దగ్గరే ఆగిపోయాడు. రీటానే చూస్తున్నాడు. రీటా సన్నని పెదవుల మీద ఎందుకో చిరునవ్వు కదలాడుతూ ఉంది. పసిపాపలా నిద్రపోతున్న రీటాకు నిద్రాభంగం కల్గించేదానికి మనసు రాలేదు శామ్యూల్‌కి. ఇంతకు ముందులా రీటా రాత్రిళ్ళు మేల్కొని ఉండటం లేదు. మేలుకొని ఉంటే బాగుణ్ణు అన్న కోర్కె శామ్ మనసులో లేక కాదు. జీవితపు బరువు బాధలతో రీటా మనసును బాధించకూడదని, తొందరగా పడుకోమని చెప్పడం రీటాను తప్పించుకోవడం కాదా? మనిషికి మనిషికి ఎన్ని అడ్డుగోడలు? ఎందుకో సాలూరులో, ఇంటి ప్రక్కవాళ్ళ కుక్క లూసీ జ్ఞాపకం వచ్చింది. ప్రేమించడం ఒక్కటే పని అన్నట్లు- శుచి శుభ్రం, కష్టసుఖాలు, స్థితిగతులు, అపరాత్రి అర్ధరాత్రి అని, సమయాసమయాలతో నిమిత్తం లేకుండా- కన్పించిన ప్రతిసారి ఆనందంతో పొర్లిపోయి చంగ్ మని ఒళ్ళోకి గెంతి కూర్చుని ఒళ్ళంతా నిమరందే వదిలేది కాదు.

వీకెండ్ వచ్చింది. వెళ్ళింది. మదర్స్‌డే వీకెండ్‌ట. విశేషమున్న రోజు రీటాకు హుషారుగా ఉంటుంది. మదర్స్ డే గురించి ఘనంగా ప్రసంగించాడు పాస్టరు. ఇండియాలో జరుపని పండుగ ఇది. దాన్ని గురించి బాగా తెలుసుకోవాలని శామ్యూల్ని అడిగింది వివరంగా చెప్పమని. "ఏముంది? ఇండియాలో సంవత్సరానికి అరవై పండుగలు. అమెరికాలో ఆరు పండుగలు. మరీ తక్కువ అయిపోయాయని, పండుగ పండుగ మధ్యలో కాస్త హుషారు కల్గించాలని, ఆడవాళ్ళు అల్పసంతోషులని కనిపెట్టి మదర్స్‌డేని క్రియేట్ చేశారు. ఆరోజు పువ్వులు, పళ్ళు, చాక్‌లెట్స్‌కి మంచి గిరాకి. చాలామంది దూరప్రయాణం చేసి వాళ్ళ మదర్స్‌ని కలుస్తారు 'ఐ లవ్ యు మామ్' అని రెండు ముద్దులు పెట్టి, చాక్‌లెట్ చేతిలో పెట్టి. 'బైమామ్ సీ యూ నెక్స్‌ట్ ఇయర్' అని సెలవు తీసుకుంటారు వాళ్ళ తల్లుల దగ్గరనుండి. అక్కడ నర్సింగ్ హోమ్స్‌లో తల్లులు మురిసిపోతారు. ఇక్కడ బిడ్డలు తల్లి సంగతి మర్చిపోతారు. పండుగ ఫేడ్ అవుతుంది. బిసినెస్ డల్ అవుతుంది. ప్రేమ ఒక సంగతి అయితే బిసినెస్ మరో సంగతి. బిసినెస్ లేనిదే పండుగ లేదు. ఉండదు. అందుకని రాబోయే మరో పండుగ కోసం సన్నాహాలు మొదలవుతాయి. ఇది అమెరికా పద్ధతి. నాకు అర్థం కానిది."
శామ్యూల్ గొంతులో విసుగు, చికాకు గుర్తించిన రీటా మరోప్రశ్న వెయ్యలేదు. అదే రాబర్టు అయితే, ఏ విశేషం లేకపోయినా ఉన్నట్లే హుషారుగా చెబుతాడు. ఏది వద్దు అనుకుంటే అదే జరుగుతుందన్నట్లు ఆలోచనలు రాబర్టు దగ్గరకు వచ్చి ఆగాయి. తలుచుకునే కొద్దీ ఏదో భయం, బెరుకు చోటు చేసుకుంటున్నాయి రీటా మనసులో. నడుస్తూవున్న రీటా ఠక్కున ఆగిపోయింది ఎదురుగా వస్తున్న మనిషిని చూసి. నడక పరిచయం. మొఖం మారింది మాసిన గడ్డం, పెరిగిన జుట్టు, నలిగిపోయి, వెలిసిపోయిన బట్టలు, లోతుకుపోయిన కళ్ళు, మట్టికొట్టుకుపోయిన శరీరం. "అరే! ఏం ఇలా అయిపోయావ్ రాబర్టన్నా" అంది ఆత్రంగా, ఆశ్చర్యంగా. భయం, బెరుకు పోయాయి రీటా మనసులోనుండి.

"వారం రోజులుగా జ్వరంగా ఉంది. ఈ రోజే తగ్గింది. బార్లి జావ కాచుకుందామని గ్రోసరీస్ కి వెళ్ళివస్తున్నా" అన్నాడు నీరసంగా నవ్వుతూ.

రీటా మనసు చలించిపోయింది. ఎంతో సహాయం చేసినవాడు, ఎప్పుడూ ఏమీ కోరనివాడు-అలాంటి స్థితిలో ఉన్న రాబర్టుకు జావచేసి ఇవ్వడం ధర్మం అనుకొంది. ఏ ఆలోచనా లేకుండా రాబర్టు చేతిలో సంచీ అందుకొని అపార్టుమెంటుకి తీసుకెళ్ళింది.

రాబర్టు సిగరెట్టు వెలిగించి జావకాస్తున్న రీటా వైపు చూస్తూ "అటు క్రిములు, ఇటు కెమికల్స్ కి మధ్య మనిషి శాండ్‌విచ్ అయిపోతున్నాడు. గాలిలో ధూళి, పొలిన్, వైరస్, నీటిలో క్రిములు, టాక్సిక్ కంటామినేషను తినే పళ్ళు, కూరలు తాజాగా కన్పించడానికి కెమికల్స్, నిలువ ఉండటానికి కెమికల్స్, రుచిగా ఉండటానికి కెమికల్స్. తింటున్నది నిజమైన తిండా? లేక కెమికల్సా? దీనికితోడు పెస్టిసైడ్స్, ఇన్‌సెక్టిసైడ్స్, వీటిమధ్య మనిషి ఆరోగ్యంగా ఉన్నాడు అంటే 'ఆరోగ్యం మహా భాగ్యం' అని పెద్దవాళ్ళు చెప్పింది ఎంత సత్యమో తెలుస్తుంది. బ్రతికి బట్టకట్టడం అంటే ఇదేకాబోలు."

వింటున్న రీటా "ఇప్పుడు కూడా సిగరెట్టు తాగాలా? ఆర్పిరా." అంది. చిత్తం అంటూ సోఫాలోనుండి లేచి బాత్‌రూమ్ వైపు వెళ్ళాడు.

జావతాగుతూ "సంసారి సుఖ: సన్యాసి దుఖ: అన్నా, జరిగితే జ్వరం అంత సుఖం లేదన్నా ఇలాగే ఉంటుంది కాబోలు. తొందరగా అమ్మాయి కుదిరితే బావుణ్ణు. పెళ్ళి చేసుకోవాలన్న కోర్కె ఎక్కువ అవుతూంది" అంటూ మాటలు ప్రారంభించాడు రాబర్టు. మాటలు ఎటు వెళ్తున్నాయో తెలిసిన రీటా మనసులోకి భయం, బెరుకు ప్రవేశించాయి మళ్ళీ. మాట్లుడుతున్న రాబర్టుని ఆపుజేసి "మాట్లాడి నీరసం పెంచుకోకు. ఇంటికి వెళ్ళి రెస్టు తీసుకో అని మిగిలిన జావ కంటెయినర్ లో పోసి చేతికి ఇచ్చింది. చిన్నపిల్లాడిలా తలాడిస్తూ "నీ చేతి వంట పడిందిగా! వచ్చే సోమవారం నాటికి బంతిలాగా గెంతుతూ నీకు కన్పిస్తాను. థాంక్స్! రీటా" అని వెళ్ళిపోయాడు. రీటా ఎంతో రిలీఫ్ ఫీలయింది.

టైమ్‌తో పరిగెత్తే వాళ్ళకు తెలియకుండానే రోజులు పరిగెత్తుతాయి. మిగతా పనులతో అలసిపోయిన శామ్యూల్‌కి ఆదివారం ఒక వరం. శారీరకంగా కష్టం లేని రోజు. అమ్మ ఉత్తరం వచ్చి పదిరోజులు దాటినా మనసులో అశాంతి పోలేదు తనకి. ఆలోచిస్తూనే అపార్ట్‌మెంటు వ్యాక్యూమ్ చేస్తున్నాడు. గోడకు దగ్గరగా ఉన్న సోఫాను దూరంగా జరిపాడు. తెలియకుండానే కళ్ళు దేనికోసమో వెదికాయి. నేను నీకోసమే ఇక్కడ ఉన్నాను అన్నట్లు సిగరెట్టు నుసి ఉంది. క్రిందటి వారం క్లీన్ చేస్తున్నప్పుడు ఏమీ చూడనందుకు సంతోషించాడు. తొందర పడి రీటాను అనుమానించి మాటలు అననందుకు అభినందించుకున్నాడు. మరి, ఇప్పుడు చూస్తున్నదేమిటి? నుసి ఇక్కడికెలావచ్చింది? అశాంతిగా ఉన్న మనసు అదుపు తప్పుతున్నట్లుగా ఉంది కోపంతో వెనుతిరిగి చూశాడు. రీటా బాత్‌రూమ్‌లో ఉంది. ఆలోచించడానికి ఏమీ లేదు. రీటా సిగరెట్టు కాల్చడానికి ప్రయత్నిస్తూంది. ఏమి చెయ్యడం? ఎలా ఆపడం? ఈ దొంగచాటు వ్యవహారం ఎంత కాలం? విరాగిలా నవ్వాడు. గబగబా అల్యూమినం ఫాయిల్‌లో నుసి వుంచి జాగ్రత్తగా మడతపెట్టి వాకిన్‌క్లాసెట్‌లో భద్రం చేసి వచ్చాడు. ఆప్పటికి రీటా స్నానం చేసి వచ్చింది. ఎప్పటిలాగానే ఎంతో ప్రశాంతంగా ఉంది. ఏమార్పు ఉన్నట్లు లేదు. మోము చూస్తుంటే రీటా సిగరెట్టు కాల్చింది అంటే వమ్మబుద్ధి కావడం లేదు. ఏమో! 'లుక్స్ కెన్ బి డిసీవింగ్' అన్నారు. చర్చి అయిపోయిన తరువాత, బిల్డింగ్ ముందు 'నీవు లోపలికి వెళ్ళు. ఇప్పుడే వస్తాను అని చెప్పి, కొద్దిసేపట్లోనే తిరిగివచ్చాడు. ఆరోజంతా అన్యమనస్కుడుగానే ఉన్నాడు. రేపు ఉదయం రీటా మాట్లాడుతుంది. ప్రార్థన చేసుకొని రోజుకంటే తొందరగానే నిద్రపోయాడు శామ్.

ఒంట్లో బాగాలేదేమో! ఏ సంగతి నోరు విప్పి చెప్పడు. తెలుసుకొనేంత చొరవ గాని ధైర్యంగాని లేవు రీటాలో. చిరాకు పడేవాళ్ళతో మాట్లాడటానికి ఎవరికి మనసు ఉంటుంది? .......సశేషం.

# శ్రీ నాగఫణి శర్మగారి లఘు శతావధానం

## న్యూజెర్సీ, ఆగష్టు 29.1998

**అవధాని శ్రీ శర్మగారు తొలుదొల్తగా ఓంకారంతో ప్రారంభించారు. ఓంకారం పూర్ణ స్వరూపం. క్లీం కారం ఆకర్షణ బీజం. శ్రీకారం ఐశ్వర్య బీజం. ఐంకారం సరస్వతీ రూపం. సంస్కృతాన ప్రార్థన శ్లోకంతో సభ ప్రారంభమయింది.**

**అహల్య, ఊర్మిళ, తార, మండోదరి,**

అమలంబా నృపకోటి భుక్తయె అహల్యా కాదులే, భూమి ఆ
సమరంబా, శరచంచదూర్మిళము, తృష్ణాశోక దుగ్ధాబ్ధి, వీ
రము శాంతస్థిరతా రసమ్ము, కనరారా, దౌష్ట్య మండోదరి
త్వముతో క్రుంగెదవో, వివేకి వగుచున్ ధర్మంబు పాటింతువో

**శోణి, శ్రేణి, వేణి, పాణి పదాలతో ఉత్తర గోగ్రహణార్థంలో ఉత్పలమాల**

శోణితమై ముఖమ్ము జయశోభకు విక్రమమున్ ఘటించె, ని
శ్శ్రేణిత శత్రు సైన్య పరిశీలన ఖేలన మాలమయ్యె, నా
వేణికి వేడి పుట్టి పరివేషము, వేషము మారె, నా నటత్
పాణి కిరీటియై, విరట పార్థివ సూతికి కీర్తి తెచ్చెడిన్

**ఆటవెలది, తేటగీతి, సీసము, కందము పదాలతో ఉత్పలమాల పై చంపకమాల**

పలుకుల కాటయై వెలది పల్కిన పల్కుల పుల్కరింతలై
ఒలికిన దివ్య గంధముల నుత్పల మాలిక తేటగీతియై
చిలికిన సీసమై తళుకు సేసలు జల్లిన యట్లు పూవులై
కలికి హసించినట్లు రస కందము కందముగా గ్రహింపుమీ

-- జవ్వాది రమణ

### 2. సమస్య

గృహస్థః కః సుఖీ భవేత్
దేహే శీర్షే తథా నారీ
ఆస్యే వక్షసి సా తథా
గృహిణే నేతృతా సర్వం

-- రాజాచార్యులు

### 2. సమస్యా పూరణం

**రామో భార్యాద్వయం త్యక్త్వా తృతీయంతు నిషేవతే**

మధ్యాం అర్థాం, తథా కామాం
చత్వా చాతుర్థ్య చక్షుషా
రామో భార్యాద్వయం త్యక్త్వా
తృతీయంతు నిషేవతే
పొరుగింటి పుల్లకూరె
వరరుచి సంపన్నమగును, వైభవమౌతాన్
భరతాంబ ప్రాతయైనది
విరి సొగసుల యమరిక యిటు ప్రియురాలయ్యెన్.

-- దంతులూరి రాజు

**చివరి ఆశువు, మంగళం, అమెరికా ప్రజలకు ఆశీర్వచనం**

అమరిన సత్కథా ప్రణయమద్భుతమై రస రంగ పూతమై
సమరస భావనానుహిత సంభృత మూర్తి రసార్ద్ర చిత్తులై, కీర్తులై
క్రమమున పార్వతిన్ శివుడు రమ్య శుభ ప్రణవైక దృష్టితో
అమెరికాలోని యాంధ్రులకు అందరకున్ శుభమిచ్చు సర్వదా

-- ఓరుగంటి వేణు

### 4. ఆశువు

On "terminator" seeds from multinational companies where the gene for further offspring of the crops is "terminated" with biotechnology. This has the grave potential of making farmers continually dependent on multinational companies.

విత్తం కోసం విత్తనాలనే లేకుండా చేస్తావా?

చైతన్యం ఆ మూల ప్రకృతిని సమూలముగ కోస్తావా?
నిన్నటి జీవం, జవమూ పోతే నువు ప్రాణం పోస్తావా?
లేని శక్తి నిర్మూలనం అయితే, రేఖలు నువు గీస్తావా?
ఇంతమంది మేమిక్కడ ఉండి ఎరుగనట్లు చూస్తామా?
విప్లవ హోమం భగ్గున మండే ఆజ్యమ్మును పోస్తామా ?
ఊరక చూస్తామా ? ప్రాణాలియ్యక చస్తామా ?

-- వాడపర్తి కుమార్

**మన సంస్కృతిలోని గుప్తభావాలు**

గుప్త భావాలు గుత్తిగా విస్తరించి
వెలుగు సంస్కృతి వెన్నెల విస్తరించి
అమృత కలశంబు ఆంధ్ర మాద్యంబు సుమ్ము
కల్చరన్నది రేపటి వ్రేల్చు సుశిఖ

-- చెరుకుపల్లి నెహ్రూ

### శతావధానం మచ్చుతునకలు

**గంగావతరణ**

బిర బిర పరుగుల పెరిగిన నురకల
విరి తరుణమ్ముల వంగెన్
విధి పొంగన్, శ్రీనిజ గంగన్
సురుచిర గురుతర సురవర విరిశర
ధర వరణమ్ములు చెందన్,
ధర కుందన్, స్థావర మందన్
అరుదగు వరుసల నరయుచు మెరయుచు
వర చరణమ్ముల రేగన్,
ద్యుతి సాగన్, వైద్యుతి మ్రోగన్
వరముల కురియగ విరిసిన సురఝరి
సిరుల రథమ్ముల తేరై
అరుదారై, చిందిన తీరై

ప్రహేళిక

తనదైనది, కననైనది
యెగయగ తానొరుల కొరకు నెసగున్ ఫలమై
తన చేతిలోని 'దీపము'
తన కన్నను వెలుగునిచ్చు తగ నితరులకున్

ప్రహేళిక

కాళ్ళు లేవట్ట దూరమ్ముగా చరించు (దేశాలు కడలు దాటు)
పలుక రానట్టి సాక్షర పండితుండు
మోము లేకయు చెప్పు సమ్మోహనముగ
అసలు రస రేఖ, కడదాక, అదియె "లేఖ"

-- పావులూరి సుప్రభ

**5. నిషిద్ధాక్షరి**

**ఆది శంకరునిపై ర లేకుండా**

భగవత్పద పాద మహో విభవం
విమలాద్వయతత్త్వ మనన్యభవం
ఘన దక్షిణ శిష్య మనంత ధియం
నిగమాగమ కల్పక మధ్య భజే

-- కాశీనాథుని మహేశ్వర ప్రసాద్


# Usha Avva, M.D.

Board Certified in Pediatrics

Specialized in Pediatric Asthma

New Patients Welcome

Most Insurances Accepted

**Middlesex Pediatrics**
908 Oak Tree Road, Suite C
South Plainfield, NJ 07080

**(908) 754-6556**

Flexible Hours for Working Parents
Evening and Weekend Appointments



**SRI RAJA LAKSHMI FOUNDATION**

6, Second Cross Street, T.T.K. Road, Chennai - 600 018
Phone : 4348017/4320765 Cable : KRUPA Fax : 91-44-4349777
e-mail : rrco@indiamail.com




2000 వ సంవత్సరపు రాజాలక్ష్మి పురస్కారం, లక్ష రూపాయల నగదు, ప్రశంసాపత్రము, సద్గురు శ్రీ శివానందమూర్తిగారికి నవంబరు 19, 2000 న జరుగు సభలో ప్రదానం చేయడానికి నిర్ణయింపబడినది. ఈ పురస్కార గ్రహీతకు అనుబంధంగా తెలుగు కళా సమితి ఆహ్వానంపై అమెరికాలో డా. కే.వి.రావు-డా. జ్యోతిరావు, రెండువేల డాలర్ల పురస్కారం స్వీకరించుటకు విచ్చేస్తారు ఆయన ప్రయాణవసతులను డా. కిడాంబి-ప్రభ రఘునాథ్ గారలు కల్పిస్తారు.

సద్దురు శ్రీ శివానందమూర్తిగారు సాహితీమూర్తులు, మానవతావాదులు. ఆయనకు ప్రపంచం నలుమూలలా శిష్యులు, ప్రశిష్యులు వున్నారు. ఆయనకు సంభవించిన కీర్తి, ప్రతిష్టలు ఆయన డెబ్బైయొకటి సంవత్సరాలవయస్సుల వలె తృణప్రాయమువంటివి. ఆయన పాటిస్తున్న ఉన్నత ప్రమాణాలు, చిన్నా పెద్దా లేకుంఇా అందరికి అందుబాటులో ఉండే తీరు పలువురికి మార్గదర్శకమై ఊరట కలిగస్తున్నాయి. శ్రీ శివానందమూర్తిగారు స్వచ్ఛందసేవకులు, సదాచారసంపన్నులు. ఆడంబరాలను ప్రాచుర్యాలను గర్హిస్తారు. ఆయన రచనలు, వ్యాసాలు సంస్కృతి, ఆర్ష ధర్మ సిద్ధాంతాలు ప్రతిబింబిస్తూవుంటాయి. ఆయన ఉపవ్యాసాలు, ఉపదేశాలు భారతీయ తత్త్వ వేదాంత, ఆధ్యాత్మిక చింతనలతో నిండి వుండి సదస్యులకు ఆత్మవిశ్వాసాన్ని, సంతృప్తిని కలిగస్తాయి. ఆయనలో మిశ్రమించిన సాంప్రదాయక, సమకాలీన విధులు సర్వజనులకు సమ్మతమే. ఆయనకు ఈ పురస్కారాన్ని గ్రహించుటకు అంగకరించడం రాజాలక్ష్మి ఫౌండేషన్ మాననీయంగా పరిగణిస్తున్నది.. సద్గురువులకు తె,క.స అభినందనలు

2000 లక్ష్మి రాజా వైదిక పురస్కారం, ముప్పైవేల రూపాయల నగదు, ప్రశంసాపత్రాలను, వేదశాస్త్రపారంగతులు, వేదోధ్యయనసంపన్నులు అయిన శ్రీ దెందుకూరి వెంకటప్ప యజ్ఞనారాయణ పౌండరీక యాజులుగారికి, శ్రీ సామవేదుల గోపాలశాస్త్రిగారికి ఆగష్టు 15, 2000 న హైదరాబాదులోని రవీంద్రభారతి మినీ థియేటర్లో సద్గురు కందుకూరి శివానందమూర్తి, శ్రీ జె. రాంబాబుల సమక్షంలో బహూకరించబడిందని, శ్రీ రాజాలక్ష్మి ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టీ శ్రీ రమణయ్యరాజాగారు తెలియజేశారు. నవంబరు 19, 2000 జరుగు సభలో పాల్గొనడానికి మీరెవరైనా వెళ్ళదలచుకుంటే, రఘునాథ్, (732) 463-1220, కె..వి. రావు (718) 886-4647 గారలను పిలవండి.

# HEART & HAND FOR THE HANDICAPPED

***An Association For The Benefit of Handicapped (Differently Able) Children***





## ANNUAL DINNER

## On Saturday, December 9, 2000 at 4:00 PM

**Come join us for an <u>EXTRAORDINARY</u> evening of entertainment**

## POPULAR FILM MUSIC

***(In South Indian languages and Hindi with live orchestra)***

**By Kavita Paudwal & Kumar Debu**

**(Kavita is the talented daughter of Anuradha Paudwal and Debu has flown in specially from Bombay)**

**At the superb & brand new**

## ROYAL ALBERT'S PALACE

**1050 KING GEORGES POST ROAD**
**FORDS, NJ 08863**

**Donations: $100 or $50 per person (includes reception & dinner),**

**<u>(AS WE ARE AN INCLUSIVE ORGANIZATION, ELDERS AND CHILDREN ARE WELCOME FREE / REDUCED DONATION AT YOUR DISCRETION)</u>**

***Alex Abraham (516) 364-7660, Sekhar Gajulapalli (516) 877-1460, Mysore Gandhi 516-295-5126 Radha & S. Giridharan (718) 209-0246, Ganga Mukkavilli (212) 684-2727, Kshama & Gnan Sinha (516) 437-1299, Mysore Nagaraja (201) 666-8464, Padma Reichwald (212) 535-6977, Dama Venkaiah (718) 762-7173, Satya Viswanath (718) 479-9411,B.R. Ramaprasad (908) 647-3056***

**<u>DIRECTIONS</u>**

**FROM LINCOLN OR HOLLAND TUNNELS: NJ Turnpike South to Exit 10-Bear right to Route 514 West. 1/2 mile on 514 West and take 1st Exit for Raritan Center. At 1st light make left onto King Georges Post Road. Pass Ramada Inn. 1 1/2 mile, Royal Albert's Palace is on the right.**

**FROM STATEN ISLAND/OUTER BRIDGE CROSSING: Route 440 changes to Route 287 North in NJ. Take Route 514 West as above.**

**FROM VERRAZONA BRIDGE: Take 278 West to 440 South towards Outerbridge Crossing/Perth Amboy and as above.**

**FROM GARDEN STATE PARKWAY (GOING) SOUTH: Take Exit 129. Stay in the right lane to Route 287 as above.**

**FROM GARDEN STATE PARKWAY (GOING) NORTH: After Exit 123, stay Right for 4 miles to Route 287 as above.**

# అంతర్యామి అంతరంగం

జనని కృష్ణ, Holmdel, NJ

"విన్నపాలు వినవలె వింత వింతలు, పన్నగపు దోమతెర పైకెత్తవేలయ్యా!" - తెల్లవారి ఝామెక్కిందట - దేవదేవుని మేల్కొలుపుతున్నారు. మూసిన గర్భగుడి తలుపుల వెనుక, పడకటింట్లో, పూలపానుపు కన్నా మెత్తని శేషతల్పంపై పవళించిన శ్రీ రంగశాయి రెప్పలు మెల్లిగా విచ్చుకున్నాయి.

ఆవలించి కన్ను తెరిచాడు. వక్షస్థలంపై శ్రీ దేవి ఏచింతా లేకుండా గాఢమైన నిద్రలో వుంది. "వరలక్ష్మీ కుచ చక్రవాకములందొంటి రాయ మెరయు దోషారహిత మేలుకోవయ్యా" సన్నగా పాట వినిపిస్తోంది. చటుక్కున మాలచ్చి పయ్యెదను సరిదిద్దాడు. చుంబనాల ప్రభావంగా చుబుకం మీద కస్తూరి గుబాళింపు బాగా వుంది.

"ఏమొకో చివురుటధరముల ఎడనెడ కస్తూరి తిలకము? భామిని విభునకు వ్రాసిన పత్రిక కాదు కదా?" పాట గుర్తుకు వచ్చింది. అమ్మో! పడకటింటి రహస్యాలు అందరికీ తెలిసేలా వున్నాయి. తలుపులు తెరుస్తారేమో!

"ఇందిరా ", శ్రీ లక్ష్మీ" మెల్లగా పిలిచాడు.

సుఖనిద్రలో వున్న రమాదేవికి పిలుపు వినిపించ లేదు. ఆ పరమాత్మ అరమోడ్పు కన్నులతో ఆలోచనలో మునిగాడు.

ఏమిటో! యీ అమెరికా దేశం వచ్చిన తర్వాత లక్ష్మికి నిద్ర మరీ ఎక్కువైంది. యిండియాలో వుండగా ప్రొద్దున నాలుగు గంటలకల్లా నిద్రలేచి పనులన్నీ చేసుకునేది. యిపుడేమిటో తొమ్మిదయినా నిద్ర లేవదు. యిక్కడకు వచ్చిన క్రొత్తలో స్థలం మార్పని సర్దుకున్నాడు.

ఆ తిరుమలపై వున్నప్పుడు అసలు నిద్రే వుండేది కాదు. రోజంతా పని చేసి రాత్రి 11 గంటలు దాటి పడుకుంటే, ప్రొద్దున 3 గంటలకల్లా నిద్ర లేపేవారు. గుడి మూసిన తర్వాత అందరూ యింటికెళ్ళాక, పద్మావతి మంగాపురం నుంచి ప్రయాణం చేసి, మెట్లెక్కి తిరుమలకు రావాలి కదా! యీలోగా ప్రక్కనేవున్న బీబీనాంచారు పక్కలో చేరేది. పాపం ఉసూరుమంటున్న లక్ష్మిని చూస్తే జాలివేసేది. రోజూ అలమేలుమంగకు కొండనెక్కి దిగడం పైగా సాపత్యం, తనకేమో నిద్ర లేమి భయంకరంగా తయారైనాయి. కష్టపడి పనిచేసి ఎంతగా సంపాదించినా చేసిన అప్పు తీరకుండా వడ్డీకే సరిపోయేది.. అన్ని గంటలు కదలకుండా నిలబడి, అందరి బాధలు వింటూవుంటే ఏమి తలకెక్కేది కాదు. తెలియకుండానే నిద్ర వచ్చేది.

కళ్ళను కప్పేసే నామాలుండబట్టి, తూలిపడకుండా శంకరాచార్యులు కాళ్ళ క్రింద చక్రం వేయబట్టి బ్రతికి పోయాడు. గురువారంనాడు నామాలు తీసివేస్తే దొరికిపోతానని భయం వేసేది.

"వున్నావా, అసలున్నావా, యీ లోకం కుళ్ళు చూడకున్నావా" అని భక్తులు అడిగినప్పుడు "వున్నాను కానీ నిద్ర పోతున్నాను" అని చెప్పాలని పించేది.

పాతికేళ్ళ క్రితం చెల్లెలు కామాక్షికి సారె తీసుకుని కంచికి వెళ్ళడ మయింది. అక్కడ మధ్యాహ్నం 12 గంటలకల్లా గుడి మూసేస్తారు. ఎంచక్కా ఉమా మహేశ్వరులు భోంచేసి నాలుగు గంటల వరకూ గవ్వలాడుకుంటూ కబుర్లు చెప్పారు. అప్పుడు తెలిసింది మేనల్లుడు గణేశుడు అమెరికా వెళ్తున్నట్లు. అది భూలోక స్వర్గమట! విచారించగా తెలిసింది. అక్కడ దేముళ్ళందరికి స్పెషలు వీసాలున్నాయట.

అమెరికా డాలరుకు నలభై రూపాయలట. అప్పులయినా తీరుతాయని శంఖ చక్రాలను పెట్టెలో పెట్టుకుని, పుష్పక విమానంలో అమెరికా ప్రయాణం కట్టాడు. సవతి పోరు వుండదని మహాలక్ష్మి సంబరముతో పొంగి పోయింది. కలియుగ వైకుంఠ మయిన తిరుమల గిరిని వదలి పోవలదనీ, మేమూ వస్తామనీ పరివార మంతా వెంటపడి వేడుకున్నారు. యింతమందికీ వీసాలు యివ్వరనీ, అమెరికాలో ఎవరి పనులు వారే చేసుకుంటారనీ సర్ది చెప్ప వలసి వచ్చింది.

యీ దేశం రాగానే తెలిసింది వినాయకుడు న్యూయార్కులో యిల్లు కట్టుకున్నాడని! తన పెద్దరికం నిలుపుకోవాలని లక్ష్మి కూడ అంతకన్నా పెద్ద యిల్లు పిట్సుబర్గు కొండపై కట్టించి, జలక్రీడలకై కోనేరు కూడ పెట్టించింది. "మావారు కొండలలో నెలకొన్న కోనేటి రాయడని" అందరిచేతా పాటలు పాడించింది. అమెరికాలో మంచు ఎక్కువ. అలవాటు లేని చలికి వణికి పోతుంటే, అగ్ని దేముడు వేడి పుట్టించి ఆదుకొన్నాడు.

గణేశుడు తల్లిదండ్రులు, కుమారస్వామినీ కూడ యీదేశం పిలిపించి, న్యూయార్కులో తనతో వుంచుకున్నాడు. పార్వతీ పరమేశ్వరులు అదృష్టవంతులు. కొడుకులిద్దరూ చెప్పిన మాట పాటించి కంటికి రెప్పవలె తోడుగా వుంటారు. అందుకే ఆది దంపతులైనారు. 'లక్ష్మి' తోడుగా వుండబట్టి ఏలోపం లేకుండా జీవితం సాగిపోతుంది కాని తమ పిల్లలు యింటికే రారు. పెళ్ళవగానే రతిని తీసుకుని విల్లంబులు ధరించి వీధిన పడ్డాడు మన్మధుడు.. శాపగ్రస్తుడై యిల్లూ వాకిలీ లేక బ్రహ్మకపాలంలో దిగాడు విధాత. అందరికీ జాతకాలు వ్రాస్తాడు కానీ తవ విధివ్రాతను మార్చలేడు. కొంతకాలం తర్వాత పిట్సుబర్గులో వంటరితనం ఎక్కువయింది. అయినవారందరికీ దగ్గరగా వుండవచ్చని న్యూజెర్సీలో మరో యిల్లు కట్టించింది ధనలక్ష్మి. తర్వాత బోస్టను, వాషింగ్టను యిలా ప్రతి వూరిలో కూడ కట్టించింది. లక్ష్మి కటాక్షముంటే ఎన్ని యిళ్ళయినా కట్టించగలడు.

న్యూజెర్సీలో యిల్లు కట్టగానే సరస్వతి, వినాయకుడు, శివపార్వతులు, శ్రీ రాముడు, ఆంజనేయుడు, నవగ్రహాలతో బాటు అయ్యప్ప - యిలా బిలబిలమని చుట్టాలందరూ చుట్టూ చేరారు. ఆఖరికి కన్యకా పరమేశ్వరి కూడా వచ్చేసింది. 'కన్య'లకు యీ దేశంలో పెళ్ళవడం కష్టమని ఎంతగా చెప్పినా వినకుండా కట్టుబట్టలతో దిగిపోయింది. యిక్కడ ఏకాంతం అసలు కరువైంది. మొన్నరాత్రి మూషికుడు తింటూ తిరుగుతూ, చప్పుడు చేస్తూవుంటే, కోపం వచ్చిన హనుమంతుడు వాలంతో ఒక దెబ్బ వేశాడు. దాంతో ఆగ్రహించిన గజాననుడు వక్రతుండం సారించి ఆ వాలాన్ని బిగించాడు.. నిద్రాభంగం చెందిన బసవడు రంకెలేయ సాగాడు. ఆ వాలాన్నీ, తొండాన్నీ విడదీసి అందరినీ చక్క బరిచే సరికి రాత్రంతా పూర్తయి తెల్లవారింది. యిక్కడ పరిసరాల ప్రభావం ఎక్కువైంది. ముఖ్యంగా శివరాత్రి వస్తే సరేసరి. ప్రక్కన వున్నవాళ్ళు నిద్రపోవాలని కూడ చూడకుండా రాత్రి పొడుగునా అభిషేకాలు, భారీఎత్తున పూజలు, గోలగోల. దేముళ్ళందరికీ జాగరణ తప్పదు.

పిట్సుబర్గులో ఎంతోనయం. ప్రశాంతంగా వుండేది. రాత్రి 9 గంటలకు పడుకుంటే ప్రొద్దున 9 గంటల వరకూఎవ్వరూ పట్టించుకునేవారు కారు. అందరూ వెళ్ళిన తర్వాత రాత్రిళ్ళు వెంపటి సత్యంగారి వేంకటేశ్వర కల్యాణం కేసెట్ పెట్టుకుని సరదాగా చూచేవారు.. తమ్ముడు సత్యనారాయణుడు చలి భరించలేనంటూ ఫ్లొరిడా వెళ్ళాడు. ఎలా వున్నాడో ఓసారి టాంపా వెళ్ళి చూచి రావాలి. పెద్ద యిల్లే కట్టినాడుట.

యిక్కడ పైన ఎంత వేడిగా వున్నా లోపల శీతలంగానే వుంటుంది. చెమట పట్టదు. దోమలుండవు. గుడిలో కూడ పగటి పూట వంటపని తక్కువ. అందుకే లక్ష్మికి నిద్ర ఎక్కువైంది. వారాంతరములో రద్దీగా వున్నా, మిగిలిన రోజులలో మధ్యాహ్నాలు బాగా విశ్రాంతిగా వుంటుంది. ముగ్గురమ్మలూ కూచొని జడలల్లుకుంటూ వూరిలోని ముచ్చట్లన్నీ చెప్పుకుంటారు.

పరమశివునితో పాచికలాడుదామంటే టి.వి.భారతం చూచిన పిల్లలు పాచికలు పారేశారు. యిక చదరంగమే గతి. శైవం, వైష్ణవం అంటూ మమ్మల్ని విడదీస్తారు. కానీ శివ కేశవుల సంబంధం అవినాభావం. "శివాయ విష్ణు రూపాయ-శివరూపాయ విష్ణవే" అన్నారు కదా. టి.వి. ద్వారా భక్తుల ద్వారా, ప్రపంచంలోని విషయాలన్నీ తెలుస్తుంటాయి. కానీ దేవలోకపు విషయాలే తెలియడం లేదు. ఓసారి నారదుడు వస్తే బావుంటుంది.

ఏమాట కామాటే చెప్పుకోవాలి. యీదేశం చాలా నయం. దేవాలయాలన్నీ శుభ్రంగా వుంటాయి. మంత్రలోపం లేకుండా పూజలు చేస్తారు. యిండియాలో ఎన్నడూ గుడికెళ్ళని వాళ్ళు కూడా అమెరికాలో గుడికి వస్తారు. అదో సరదా. అందరినీ కలిసే కూడలి స్థలం. యిక్కడ భక్తులకు యీతి బాధలు తక్కువ. పూజారులందరికీ దక్షిణ బాగా ఘనంగానే యిస్తారు. అందుకే పూజారులందరూ చక్కగా యిల్లు కట్టుకుని కార్లలో తిరుగుతూ రోజుకు ఆరు వ్రతాలు చేయిస్తున్నారు. మన భక్తులే కదా! బాగు పడనీ!

పది సంవత్సరాల క్రితం అమెరికాలో యిన్ని దేవాలయాలు ఎందుకని కొందరు ప్రశ్నించారు. గుడి ఆలనా పాలనా చేసేవారుండరని భయ పడ్డారు. కానీ వేలసంఖ్యలో బట్వాడా అవుతున్న నేటి యువతరాన్ని చూసి ఆ భయం తీరింది. వీరిలో కొందరయినా గుడి సంరక్షణ పట్టించుకుంటారు. అదేదో కంప్యూటరు ఉద్యోగాలుట. పిల్లందరూ చదువులవగానే అమెరికా వచ్చేస్తున్నారు. యిండియాలో వీళ్ళ తల్లితండ్రులనెవరు చూస్తారు.? క్రొత్తగా వచ్చే జనం పుణ్యమాని గుడి కళ కళలాడుతూంది. వీరిలో చాలమంది ప్రసాదం భక్తులుట. లక్ష్మి చెప్పింది గుడి క్యాంటీనులో భోజనం చవకగా దొరుకుతుందిట. ఆడవారి కబుర్లన్నీ యిలాగే వుంటాయి.

"శ్రియః కాంతాయ కల్యాణ నిధయే నిధయేర్థినామ్
శ్రీ వేంకట నివాసాయ శ్రీనివాసాయ మంగళం"

అమ్మో ఆలోచనలో కాలం తెలిసి రాలేదు. సుప్రభాతం పూర్తయేలా వుంది.

"దేవీ, శ్రీదేవీ. నిద్ర లేవమ్మా" గట్టిగా వూపి నిద్ర లేపాడు.

"అబ్బ, అప్పుడే తెల్లవారిందా స్వామీ!" అంటూ వళ్ళు విరుచుకుంది అష్టలక్ష్మి.

"సుప్రభాతం చదువుతున్నారు. లేచి వేగం తయారవ్వు."

"ఏం తయారవడమో. లేవగానే మొహాన పచ్చి పాలు పోసి, బాదం పప్పు పెడతాడు వైష్ణవ పూజారి. పాలల్లో పుట్టి పెరిగాను. ఏపాలంటే ఆపాలు నాకు రుచించదు. కనీసం బాదంఖీరైనా చేయరు. తిరుపతిలో ఉదయమవగానే హాయిగా వేడి వేడిగా ఘుమ ఘుమ లాడుతూ నేయికారుతున్న పొంగలి పెట్టేవారు. అయినా దేవతలు ఉప్పు కారం తినరని ఏవేదంలో వ్రాసి ఉంది? యీ భక్తులందరూ యిళ్ళలో శుభ్రంగా అన్ని రకాల వంటలు తింటారు. మనకేమో నాన పెట్టిన వడపప్పు, బెల్లం పానకం. కూరముక్కయినా పెట్టరు."

"మానవ మాత్రులతో మనకు సామరస్యమేమిటి నారాయణీ! తరచూ సత్యనారాయణ ప్రసాదం పెడుతూనే వున్నారుగా!"

"మీకేం తీపంటే ఇష్టం అలాగే చెప్తారు. రాత్రి ఆకలేసి తిందామంటే ఏమి లేదు. బొజ్జగణపయ్య తొండం చాచి మన అరటిపళ్ళన్నీ లాక్కుని తినేశాడు. పిల్లడితో పోటీపడ లేక వూరకున్నాను." చీర సవరించు కుంది. "పాపం! ఆకలికి ఆగలేని లంబోదరుడు పాలు ఎక్కువగా తాగితే లోకమంతా వింతగా చూశారు." దేవదేవుని మనసు తిరుమల వైపు తిరిగింది. నిజమే తిరుపతిలో రోజూ పెరుగన్నం, పులిహోర, దోశెలు, చక్కెర పొంగలి సుష్టుగా దొరికేవి. గారెలు విష్ణు చక్రాలవలె కొంచెం గట్టిగా వున్నా రుచిగా వుండేవి. అన్నిటికన్నా గొప్పగా బాస్కెటు బాలు సైజులో వీశ బరువున్న స్పెషలు లడ్డులు. ఏమిటో యింగ్లీషు ముక్కలు దొర్లిపోతున్నాయి. అమెరికా ప్రభావమనుకుంటాను. బాదంపప్పు, జీడిపప్పు, ద్రాక్ష, కలకండ వేసి చేసిన నేతి లడ్డూలు, నోరూరుచుండేవి. ప్రతి నిత్యం వాటితో బంతులాట లాడేవారం. తినగా మిగిలినవన్నీ ఆ పూజారులు తీసుకెళ్ళి కావలసినవారికి పంచేవారు. ఎవరింట చూసినా యిదే టిఫిను. ప్రసాదమంటూ, చవకరకం లడ్డూలన్నీ అమ్మకానికి పెట్టేవారు.

"ఏమిటో అంతా రాజకీయం" నిట్టూర్చాడు దేవదేవుడు.

"ఆ రాజకీయాలు ఈ దేశంలోనూ వున్నాయి ప్రాణేశ్వరా!. శైవం, వైష్ణవం అంటూ పూజారులూ, పదవీ వ్యామోహాలతో ట్రస్టీలు రాజకీయాలు జరపడం చూస్తూనే వున్నాం కదా ప్రభూ!"

అబ్బ! లక్ష్మితో యిదే చిక్కు. మనసులో ఏదీ దాచుకోదు. యిలా నిర్మొహమాటంగా మాట్లాడితే ఆ పచ్చిపాలు కూడా లేకుండా పోతుంది. క్షీరాబ్ధి తనయ కదా - వంకలు పెడుతుంది కానీ నిజానికి యిక్కడి పాలు, రుచిగాను, చిక్కగాను వుంటాయి. ట్రస్టీలు చేయబట్టే కదా , గుడి నిలిచింది. ఎంతయినా ఆంధ్రదేశంలో దేవాలయాలు కళ కళలాడుతున్నాయి. తమిళనాడులో కొన్ని దేవాలయాలకి ఆలనా పాలనా తగ్గిపోతున్నాయి.. శిధిలమవుతున్నాయి. పరమశివుడు కంచిలోనూ, రామేశ్వరంలోనూ గుడి కట్టుకున్నాడు. ఐశ్వర్య ప్రదాతనే కానీ సంపాదనంతా ట్రస్టీల చేతిలో పెట్టి చర్మం ధరించి, చితా భస్మం పూసుకుని, తిరిపెమెత్తుతున్నాడు. యిక అన్నపూర్ణ సరే సరి. అడిగినవారికి లేదనకుండా యిస్తుంటుంది, కానీ తన స్వంతం చూచుకోదు. పాపం ఈ దేశంలో నన్నా నాలుగు రోజులు భోగం అనుభవిస్తున్నారు శివపార్వతులు.

"శ్రీ మత్సుందర జామాతృ మునిమానస వాసినే
సర్వలోక నివాసాయ శ్రీనివాసాయ మంగళం"-----

అప్పుడే తలుపులు తెరిచేలా వున్నారు.

"శ్రీ త్వరగా సింగారం పూర్తి చేసుకుని తల ముడి వేసుకో.

"యీ దీర్ఘ శిరోజాలనల్లేందుకు యిక్కడెవ్వరూ చెలులు లేరు.. మేరీ మాతలా హ్రస్వం చేసుకుంటాను సులభంగా వుంటుంది" పండరినాథుడు వినిపించుకో లేదు.

"భక్తులు ఎక్కువగా వచ్చినట్లున్నారు. త్వరగా పూజకు తయారవాలి. బయట కల కలం విను. చంద్ర సహోదరీ"

"ఈరోజు ఆదివారం మరిచారా స్వామీ. ఆకోలాహలం

"కారుపూజ"లకని. పూజారులందరూ కారుపూజలలో వున్నారు. మీరు కాస్త ఆగాలి."

కలికాలం మహిమ. పూర్వం అశ్వాలకు, రధాలకు వాహన పూజ చేసేవారు. ఈ కాలం అశ్వబలం వున్న యంత్రాలతో కార్లు తయారు చేశారు. అమెరికా వచ్చిన క్రొత్తలో కారులో షికారు కెళ్ళాలని మహాలక్ష్మి మారాం చేసేది. చక్రం తిప్పుకుంటూ సరదాగా కురు క్షేత్రంలో రథం నడిపినంత సులువు కాదు. అమెరికా దేశంలో కారు చక్రం తిప్పాలంటే లైసెన్సు లుండాలిట.

''అయినా కారుకు పూజలేమిటి! యిదో క్రొత్త యంత్రాంగంలా వుందే"

"నిదానంగా వినండి. ఆచోద్యం మీరే చూడండి. మళ్ళీ రాత్రికి కలుస్తాను" అంటూ ఆదిలక్ష్మి అంతర్ధానమై తన గూడు చేరుకుంది.

దూరదృష్టి సారించి చెవులు రిక్కించి విన్నాడు జగన్నాధుడు.

నిస్సానుయైనమః, మాగ్జిమాయైనమః, ఆల్టిమాయానమః, హోండా ఆక్కార్డుయైనమః, టయోటాయైనమః, కరోలాయైనమః, క్రేమీయైనమః, క్రేమీసోదరియైనమః...... "ఆశ్చర్యంగా వుందే యివెక్కడి మంత్రాలు? ఏ వేదంలోనూ లేవే! "

పూజారులందరూ యిలా కారు పూజలు చేస్తుంటే మరి దేవుడి పూజలెవరు చేస్తారు? భక్తుల మాటేమిటి? వారిళ్ళలో వ్రతాలెవరు చేస్తారు? యీ విషయం వెంటనే తేలాల్సినదే. రేపే దేవతలందరినీ పిలిచి, సభ జరిపి, చర్చించి మంచి పథకం వేయాలి. ఏకదంతుడు మినిట్సు బాగా వ్రాస్తాడు.

ఈలోగా కిర్రుమంటూ గర్భగుడి తలుపులు తెరుచుకున్నాయి. ఆలోచనా తరంగాలలో లోచనాలు మూసి, చేయి క్రిందికి చూపుతూ టపీమని దర్శనానికి సరైన భంగిమలో నిలబడ్డాడు సర్వాంతర్యామి, ఆ పరంధాముడు..

"మంగళం కౌసలేంద్రాయ మహనీయ గుణాత్మనే
చక్రవర్తి తనూజాయ సార్వభౌమాయ మంగళం"

**************

## నన్నయ కవిత

నన్నయకవిత్వములో అపూరూపములైన ఛందస్సులు గలవు. వాటిలో ఉత్సాహము అన్న ఛందస్సు లయబద్ధమైన నడక కలిగి యోధుల నడకను స్ఫురింపజేయును. ఆంధ్రమహాభారతము ఆది పర్వము, షష్ఠాశ్వాసములోని ఈ పద్యము పాడి చూడండి.

ఉత్సాహము. ఏల దీనినెడయు జేయ నీ క్షణంబయేగి పాం
చాలు బట్టితెత్త మధిక శౌర్యలీల మెఱయగా
బోలుననుచు బెరిగి రాజపుత్రులరిగి యార్చి పాం
చాలు పురము ముట్టికొనిర సంఖ్య బలసమేతులై.

ద్రోణాచార్యులును ద్రుపదభూపతియు సహాధ్యాయులు అయినను ద్రుపదుడు ద్రోణుని అవమానించెను. అందులకు ప్రతీకారముగా ద్రుపదుని బంధించి తెండు అని తన శిష్యులైన పాండవులను, కౌరవులను ద్రోణుడు నిర్దేశించెను. ముందు కౌరవులు బయలుదేరిరి. ఈ పద్యము కౌరవులు పాంచాలరాజుపై దండెత్తిన విధమును తెలియజేయును. పాంచాలరాజు మహారథుడు. విలువిద్యలో ద్రోణునికి సాటి. అయినను రాబోవు ప్రమాదము తెలిసుకోలేక కౌరవులు ఉత్సాహముతో వెడలిరి అని చెప్పుటకే ఈ ఛందస్సును వాగనుశాసనుడు సృష్టించెను. ఈ పద్యము చదువుతే మార్చింగ్ సాంగ్ వలె ఉంటుంది. ఆంధ్రమహాభారతములో నాలుగు పద్యములే ఈ ఛందస్సులో ఉన్నాయి కాని, వాటిలో ఇదియే భావగర్భితమైనది.

- డా. పూడిపెద్ది జగన్నాధరావు
**Atlanta, GA**


**Lakshmi Nandiwada** M.D., F.A.A.P.
Board Certified in Pediatrics

**Pediatrics and Adolescent Medicine**

24 Plaza 9
Englishtown, NJ 07726

**Tel: (732) 431-0505**

Office hours by appointment
Most Insurances Accepted

**Prem A. Nandiwada** M.D., M.S.
Board Certified in Internal Medicine
Gastroenterology

24 Plaza 9
Englishtown, NJ 07726

**Tel: (732) 625-0210**

267 Hobart Street
Perth Amboy, NJ 08861

200 Perrine Road, Suite 227
Old Bridge, NJ 08857

Participation in most local hospitals
Office hours by appointment
Most Insurances Accepted

# ఆశ

- రాధిక నోరి, Talahassee, FL

"ఆశా.......! ఆ....... శా.......!"

".......... .........."

"ఆశా .......... ! ఓ ....... ఆశాలతా ....... !"

"ఇన్నిసార్లు పిలుస్తున్నా పలకవేమిటి ? ఏం చేస్తున్నావు?" అంటూ కుతూహలంగా వచ్చిన తల్లి మంచంమీద కులాసాగా పడుకుని పుస్తకం చదువుతున్న ఆశని చూసి ఆశ్చర్యపోయింది.

"ఇదేమిటే, పొద్దున్నే ఇక్కడ తీరిగ్గా పడుకుని పుస్తకం చదువుతున్నావా? ఏం పుస్తకం అది?" అని ప్రశ్నించింది కొంచెం చిరాకుపడుతూ.

"యద్దనపూడి సులోచనారాణి సెక్రటరీ అమ్మా! పానకంలో పుడకలాగా నువ్వు మధ్యలో వచ్చి రసభంగం చేశావు" విసుక్కుంటూ అంది ఆశ. జయంతి రాజశేఖరంతో పోట్లాడటానికి రెడీ అయి ఇప్పుడే అతనితో ముఖాముఖీ తలబడటానికి సిద్ధపడపోతోంది. రాబోయే సన్నివేశం మంచి రసపట్టులో వుంటుందనటానికి ఏమీ సందేహం లేదు. 'అమ్మ ఇప్పుడే పిలవాలా' అంటూ మనసులో చికాకుపడింది. "ఇదేం విడ్డూరమే! ఎన్నిసార్లు చదువుతావు ఆ నవలని? ఇంతకీ ఇవాళ ఇంక ఆఫీసుకి వెళ్లవా? ఇవాళ ఎవరో కొత్త ఆఫీసరు వస్తాడని కూడా అన్నావు" అంది తల్లి ఆశకి కొత్త ఆఫీసరు సంగతి గుర్తు చేస్తూ. కొత్త ఆఫీసరు మాట వినగానే టక్కున లేచి కూర్చుంది ఆశ. "చాలా థాంక్స్ అమ్మా ! గుర్తు చేశావు. నేను పూర్తిగా ఆ సంగతే మర్చిపోయాను" అంది. గబగబా తయారయి. ఆమె ఆఫీసుకి వెళ్ళేసరికి కొత్త ఆఫీసరుగారు వచ్చే వేళయిందని అందరూ ఎదురుచూస్తున్నారు. 'ఇంకా నయం, ఆలస్యం అవలేదు. సరిగ్గా వేళకు వచ్చాను' అనుకుంది రిలీఫ్‌గా ఫీలవుతూ. అందరితోపాటు ఆమె కూడా కుతూహలంగా ఒళ్ళంతా కళ్ళు చేసుకుని వాకిలివైపు చూడసాగింది. సరిగ్గా పదిగంటలయ్యేసరికి కొత్త ఆఫీసరుగారు వచ్చేశారు. అతని గురించిన ముఖ్యమైన వివరాలన్నీ ముందుగానే తెలిసినా తీరా మనిషిని కళ్ళెదురుగా ప్రత్యక్షంగా చూసేసరికి ఆశ కొంచెంగా తడబాటు చెందిన మాట మాత్రం నిజం. ఆరడుగుల స్ఫురద్రూపం, sophistication ఉట్టిపడే రూపురేఖలు, తెలివితేటలు, చురుకుతనం ప్రతిబింబించే చూపులు, విదేశాలలో సంపాదించుకున్న విజ్ఞానం అంతా కలబోసిన సంభాషణలు, ఎదుటి వారిని మంత్ర ముగ్ధులను చేస్తూ మర్యాదతో కూడుకున్న మంద్రస్థాయి దాటని కంఠస్వరం - ఆశ ఊహించుకున్న దానికంటే వేయిరెట్లు ఎక్కువ impressive గా వున్నాడు అతను.

"Hello everybody ! I am Vijay. ఇవాల్టి నుండీ మీ అందరితోపాటు నేనిక్కడే పనిచేస్తాను. నన్ను మీ అధికారిలాగా కాకుండా మీలో ఒకడిగా ట్రీట్ చేయండి. I am one among you. We are all one" నవ్వుతూ తనని తాను ఆఫీసులో అందరికీ పరిచయం చేసుకున్నాడు అతను. అతని నిగర్వం, కలుపుకోలుతనానికి అందరూ ముగ్ధులయ్యారు. ఆతర్వాత అందరిలాగానే ఆశ కూడా తన ఆఫీసు రూములోనికి వెళ్ళిపోయింది. విజయ్ ఆఫీసు ఆ పక్కగదే! రెండిటి మధ్య ఉన్న అద్దాల తలుపులలోనుండి అతని గది స్పష్టంగా కనిపిస్తోంది. కాస్సేపటికి తనని విజయ్ పిలుస్తున్నట్లు పిలుపు రాగానే మెల్లిగా అతని ఆఫీసులోనికి అడుగుపెట్టింది. "Please come in. లోపలికి రండి !" అంటూ ఆశకి కుర్చీ చూపించాడు అతను. చేయవలసిన పనులన్నీ అతన చెప్పుంటే గబగబా అన్నీ నోట్ చేసుకుని ఆ తర్వాత వెళ్ళటానికి లేచింది ఆశ.

"మిస్ ఆశా! డాడీ మీ గురించి చాలాసార్లు చెప్పారు. పేరుకి మీరు సెక్రటరీ కాని ఈ ఆఫీసు అంతటికీ గుండెలాంటివారనీ, మీరు లేకపోతే ఈ ఆఫీసులో కాలం స్తంభించి పనంతా ఆగిపోతుందని ఎప్పుడూ అనేవారు. I am glad to have you here to assist me. Please treat me as your friend. Feel free to contact me any time if you need anything" అన్నాడు విజయ్. 'Thank you Sir, అలాగే' అంటూ మెల్లిగా సమాధానం చెప్పి తిరిగి తన ఆఫీసులోనికి అడుగుపెట్టింది ఆశ. విశ్వనాథంగారు తన గురించి ఎప్పుడూ అలాగే అనేవారు. అందరితో కూడా అలాగే చెప్పేవారు. కానీ వారబ్బాయితో కూడా తన ప్రస్తావన ఎప్పుడూ తెచ్చేవారని, తన గురించి ఇంతగా పొగిడేవారని తనకి తెలియదు. తనతో అప్పుడప్పుడు ఆయన విజయ్ గురించి చెప్పేవారు. అతను ఆయనకి ఉన్న ఒకే ఒక సంతానం. తన తర్వాత తన ఆస్తిని, కోట్ల విలువ చేసే తన బిజినెసు అంతా సమర్థతతో చూసుకోవటానికి వీలుగా అతన్ని చిన్న వయసులోనే చదువుకోసం విదేశాలకి పంపించారు. త్వరలోనే అతను ఎం.బి.ఎ. పూర్తి చేసుకుని వస్తాడని, అప్పుడు అన్ని బాధ్యతలు అతనికి అప్పచెప్పేసి ఈ ముసలి వయసులో తను ఏ చీకూ చింతా లేకుండా పూర్తి విశ్రాంతి తీసుకుంటానని ఆయన ఎప్పుడూ ఆశతో అనేవారు. కానీ ఆ కోరిక తీరేలోపే అనుకోకుండా ఆయన Heart attack తో హఠాత్తుగా మరణించటంతో సమయానికి విజయ్ రాలేకపోయాడు. అందుకే ఆశ ఎప్పుడూ విజయ్ గురించి విన్నది కానీ అతన్ని ప్రత్యక్షంగా ఆ రోజు వరకు చూడలేకపోయింది. విశ్వనాథంగారు ఆఫీసులో అందరిలోనూ తనని ప్రత్యేకంగా చూసేవారు. తనని కేవలం ఒక సెక్రటరీలా కాకుండా తన స్వంత కూతురిలాగా treat చేసేవారు. ఎంతో ఆప్యాయంగా మాట్లాడేవారు. "నువ్వు నాకు స్వంత కూతురి కంటే ఎక్కువ. ఈ ఆఫీసు వ్యవహారాలన్నీ ఇంత సమర్థతతో నువ్వు చూస్తున్నావు కాబట్టి సరిపోయింది కానీ ఇంత పెద్ద బిజినెస్‌ని నడిపే ఓపిక, శక్తి ఇప్పుడింక ఈ వయసులో నాకు లేవు" అనేవారు. ఆశతో మాటి మాటికీ "మా విజయ్‌ని ఒకసారి వచ్చి చూసి వెళ్ళమని చెప్పాను. వాడితో చాలా ముఖ్యమైన విషయం ఒకటి మాట్లాడాలి" అన్నారు ఒకరోజు ఆశతో. కేవలం ఆఫీసు వ్యవహారాలే కాకుండా కుటుంబ విషయాలు కూడా తనతో చర్చించటం ఆయనకి అలవాటే! కానీ "విజయ్ వచ్చినపుడు నువ్వు కూడా మాతోపాటు కొంత time spend చేయాలని నా కోరిక. నీగురించి విజయ్‌తో మాట్లాడాలి" అని ఆయన అన్నప్పుడు మాత్రం ఆశ కొంచెం ఆశ్చర్యపోయిన మాట నిజం. 'నాగురించి వారబ్బాయితో మాట్లాడేదేముంది' అనుకుంది వింతగా. ఆమె మనసు ఆమెకు తెలియకుండానే అంతర్గతంగా ఏదో ఊహించి ఇంక దేనికో ఆశపడింది. కానీ అంతలో హఠాత్తుగా విశ్వనాథంగారు కన్నుమూయటంతో ఆయన మనసులో ఉద్దేశం ఏమిటో స్పష్టంగా తెలిసే అవకాశం ఇంక ఆశకి ఎప్పటికీ కలుగదు.

రోజులు చకచకా నడుస్తున్నాయి. ఆశ విజయ్ దగ్గర పనిచేయటానికి, అతని style of work కి బాగా అలవాటుపడింది. విశ్వనాథంగారి లాగానే విజయ్ కూడా ఆశమీద బాగా ఆధారపడటం మొదలెట్టాడు. ప్రతి విషయంలోనూ చివరి నిర్ణయం అతనిదే అయినా ఆశ అభిప్రాయం విననిదే మాత్రం అతను ఒక్క అడుగు కూడా ముందుకు వేయడు. కానీ విశ్వనాథంగారికీ, ఇతనికీ కొన్ని విషయాలలో చాలా తేడాలు వున్నాయి. కొంచెం తొందరపాటు ఎక్కువ విజయ్‌కి. పనులు చకచకా ముగించాలనే తొందరలో అతను అప్పుడప్పుడు చాలా quick decision తీసుకుంటాడు. అలాంటి సందర్భంలోనే ఒకసారి అతను ఒక తప్పు నిర్ణయం తీసుకుని పొరపాటు చేయబోతూవుంటే ఆశ వారించి ఆ నిర్ణయంలోని లోటుపాట్లను వివరించి, దానివల్ల వచ్చే నష్టాలను విశదీకరించింది. ఏ కళను ఉన్నాడో అతను ఆశ మాటలను విన్నాడు. ఆ

తర్వాత దాని ఫలితంగా అతనికి వ్యాపారంలో బోలెడంత లాభం వచ్చి, వాళ్ళ కంపెనీ పేరు, ప్రఖ్యాతులు ఇంకా ఎక్కువైనపుడు మాత్రం అతని సంతోషం అంతా ఇంతా కాదు. ఆనందంతో ఆశని కౌగలించుకున్నాడు. "Thank you Asha for your help and guidance. You saved my reputation and helped me eavn millions worth of profits. I cannot explain how much I owe you" అన్నాడు ఆనందంగా ఆశని గాఢంగా హృదయానికి హత్తుకుంటూ. ఆశకి ఒక్కసారి ఒళ్ళంతా ఝల్లుమన్నట్లు అనిపించింది. అతని అనుకోని ఈ ప్రవర్తనకి ఊపిరాడక వుక్కిరిబిక్కిరి అవుతున్నట్లుగా ఉంది. ఇంతకు మునుపు ఎన్నడూ ఎరుగని ఏదో వింత పరవశం ఆమెను వివశురాలిని చేస్తోంది. అయినా తనను తాను సంబాళించుకోవటానికి ప్రయత్నిస్తూ అతని చేతుల్లో నుండి మెల్లిగా తనను విడిపించుకుంటూ, "Thank you Sir, It's my duty" అంది సిగ్గుపడుతూ. సిగ్గుతో, సంకోచంతో ఆమెకు మతిపోతోంది. ఏదో చెప్పలేని ఆనందం ఇంకేదో వింతమత్తులో ఆమెను నిలువునా ముంచేస్తోంది "no, no, duty మాత్రమే కాదు. You have done so much. It is more than a simple duty" అన్నాడు అతను మనస్ఫూర్తిగా. ఆ తర్వాత ఆశ జీతం, ఇతర బెనిఫిట్స్ బాగా పెరిగాయి. ఆశ థాంక్స్ చెప్పటానికి విజయ్ దగ్గరికి వెళ్ళినపుడు "Please don't mention it. " మీ hardwork కి, intelligence, dedication ఇది ఏమాత్రం సరిసాటి కాదు I just tried to express my appreciation in this petty way" అన్నాడు అతను ఎంతో సిన్సియర్‌గా. ఆశ హృదయం సంతోషంతో దూదిపింజలాగా గాలిలో తేలిపోవటం మొదలెట్టింది.

ఆరోజు విజయ్, ఇంకా కొంతమందితో తన బిజినెస్ మీటింగు పూర్తి చేసుకుని చాలా అలిసిపోయి తన ఆఫీసులోనికి వచ్చింది ఆశ. కొంచెం మంచినీళ్ళు తాగి 'అబ్బా' అనుకుంటూ ఒళ్ళు విరుచుకుంటూంటే విజయ్ పిలుస్తున్నాడన్న కబురు వచ్చింది. 'ఇంతలోనే మళ్ళీ ఏమైంది' అనుకుంటూ ఆమె Conference hall లోనికి వెళ్ళేసరికి అక్కడ ఆఫీసులో అందరూ గుమిగూడి వున్నారు విజయ్‌తో సహా. 'ఇలా అందరూ సమావేశమయ్యారెందుకు?' అనుకుంటూ ఆమె ఆశ్చర్యపోతూ లోపలికి అడుగుపెట్టగానే 'surprise' అంటూ అందరూ గట్టిగా అరిచారు. ఏం జరుగుతోందో గ్రహించటానికి ఆశ ప్రయత్నించేలోపే Happy Birthday to you అంటూ అందరూ రాగయుక్తంగా పాడటం మొదలెట్టారు. ఆశ సంభ్రమంలోంచి తేరుకోక మునుపే విజయ్ అందంగా రిబ్బను కట్టిన ఒక Knife ని ఆమెకి అందించి, ఇంకా తడబాటులోంచి తేరుకోని ఆమెను అంటీ అంటనట్టుగా పట్టుకుని కేకు వున్న table దగ్గరికి నెమ్మదిగా తీసుకెళ్ళాడు. సంతోషంతో ఆశ గుండె వేగంగా కొట్టుకుంటోంది. ఆమె కేక్ కట్ చేసిన తర్వాత అందరూ కబుర్లు చెప్పుకుంటూ తిన్నారు. అందరికీ థాంక్స్ చెప్పి ఒక్కసారి విజయ్ వైపు చూసింది ఆశ. చిలిపిగా నవ్వుతున్నట్లున్న అతని చూపులతో ఒక్క క్షణంపాటు తన చూపులు ముడిపడినట్లు అనిపించి కంగారుగా తన చూపులను పక్కకు తిప్పేసుకుంది. ఆఫీసులో ఇలాంటి Birthdday Party లు ఇంతకు మునుపు ఎప్పుడూ ఎవ్వరికీ జరగలేదు. అందుకే ఆశకి ఇదంతా కొత్తగా వుంది ఇప్పుడీ హడావుడి అంతటికీ కారణం విజయేనని ఆమె సునాయాసంగా వూహించింది. సాయంత్రం ఆశ ఇంటికెళ్ళే సమయానికి విజయ్ ఆమె ఆఫీసులోనికి వచ్చాడు. "Happy Birthday again ఆశా! I hope you enjoyed that surprise" అన్నాడు. "Thanks again Sir, నాకు నిజంగా అది సర్‌ప్రైజే" అంది కంగారుగా ఆశ. ఆమె గుండె మళ్ళీ వేగంగా కొట్టుకోవడం మొదలైంది. ఏదో తెలియని తడబాటుతో ఉక్కిరిబిక్కిరి అవుతోంది ఆమె. Please accept this small gift ఆశా! ఇది చూడగానే మీకు చాలా బాగుంటుంది అనిపించింది" అంటూ అందంగా gift wrap లో pack చేసిన ఒక చిన్న పాకెట్టు ఆశకు అందించాడు విజయ్. ఆశ అప్రయత్నంగానే దాన్ని అందుకుంది. ఆమె గుండె చేసే చప్పుడు ఆమెకే వినిపిస్తోంది. "Wont you please open it ?" అని విజయ్ అడుగుతుంటే ఒక్కసారి ఉలిక్కిపడి మెల్లిగా వణికే చేతులతో ఆ పాకెట్టుని తెరచింది. ఇరవై మూడు చిన్న చిన్న పగడాలు పొదిగిన చిన్న లాకెట్టు అది. అంత ఖరీదైన ఆ బహుమతిని చూసి మతిపోయినంత పనైంది ఆశకు. "ఇది........ ఇది........ ఇంత ఖరీదైనది ..... నాకు... ఇప్పుడెందుకు....." అంటూ ఆమె మాటలకోసం వెతుక్కుంటూంటే "Please ... Please don't say any more. ఇది మీ అందానికి, అర్హతకీ ఎంతమాత్రం సాటి రాదు. దాన్ని చూడగానే మీరు గుర్తొచ్చారు. మీకు బాగుంటుంది అనిపించింది. కొనేశాను. అంతే ! Please let me have the pleasure of seeing you with that in your neck" అన్నాడు గబగబ విజయ్. ఆశకు ఏదో అనాలని ఉంది. కానీ ఎంత ప్రయత్నించినా పెదవులు తెరుచుకోవటంలేదు. మాటలు బయటకు రావటం లేదు. కొంతసేపటికి చాలా ప్రయత్నం మీద ఎలాగో గొంతు పెగల్చుకొని, "మీ అభిమానానికి thanks ఎలా చెప్పాలో తెలియటంలేదు. ఇంత ఖరీదైన బహుమతి అంగీకరించాలంటేనే మొహమాటంగా కూడా వుంది." అంటూ సంకోచంగా ఇంకా ఏదో అనబోతున్న ఆశను అక్కడే ఆపేస్తూ, "Please don't mention it. ఎంత ఖరీదైనా మీ అందానికి సాటి రాదని ముందే చెప్పానుగా. Please enjoy" అంటూ ఆశ భుజం సున్నితంగా తట్టి విజయ్ వెళ్ళిపోయాడు. ఆశకు మళ్ళీ ఒక్కసారి ఒళ్ళంతా ఝల్లుమన్నట్లు అనిపించింది. ఇదంతా ఒక అద్భుతమైన కలలాగా వుంది ఆమెకు. గుండె వేగం ఇంకా తగ్గలేదు. అరచేతుల్లో చిరుచెమటలు పోస్తున్నాయి. తడబడుతున్న అడుగులతో. మనసు. శరీరం ఆకాశంలో విహరిస్తుంటే ఎలా ఇంటికి చేరిందో ఆమెకే తెలియదు. అశ్రద్ధ చేయకుండా తన దగ్గరున్న గొలుసులో ఆ లాకెట్టుని వెంటనే అమర్చింది. ఆ లాకెట్టు గుండెలకు తాకుతున్నప్పుడు గమ్మత్తుగా అనిపిస్తోంది. 'మీ అందానికి సాటి రాదు' అన్న విజయ్ మాటలు గుర్తొస్తున్నాయి.

ఆ మర్నాడు ఆశ ఇంకో రెండు గంటల్లో మొదలవబోయే మీటింగు గురించిన వివరాలన్నీ నోట్స్ తయారుచేసి దాని సంగతులన్నీ చెప్పటానికి విజయ్ ఆఫీసులోనికి వెళ్ళింది. అతను ఆరోజు చాలా త్వరగా ఆఫీసుకి వచ్చాడు కాబోలు, చకచకా ఏదో రాసుకుంటున్నాడు. ఆశ లోపలికి అడుగుపెట్టగానే ఆ అలికిడికి తలెత్తి ఆమెవైపు చూసి, "Good morning ! Oh! you look absolutely stunning today" అన్నాడు మెచ్చుకుంటున్న చూపులతో ఆశవైపు చూస్తూ. ఆశకు మళ్ళీ ఒక్కసారి ఒళ్ళంతా ఝల్లుమన్నట్లు అనిపించింది. సిగ్గుతో బుగ్గలు ఎరుపెక్కాయి. అప్రయత్నంగా మెళ్ళో ఉన్న లాకెట్టుని చేతులతో తడిమింది. "నేను ముందే చెప్పానుగా మీరు పెట్టుకోవడం వలన ఆ లాకెట్టుకే అందం వస్తుందని. It looks like I am absolutely right on that" అన్నాడు కొంటెగా విజయ్. సిగ్గుతో ప్రాణం పోతున్నట్లుగా ఉంది ఆశకు. కాస్సేపటికి ఎలాగో తేరుకుని "మీరు మరీ అతిశయోక్తులు మాట్లాడుతున్నారు సర్. ఈ లాకెట్టు చాలా అపురూపంగా ఉంది. కానీ దానిలోని ఈ ఇరవైమూడు పగడాలు మాత్రం నువ్వు ఇరవై మూడేళ్ళ ముసలిదానివైపోయావు సుమా అని గుర్తు చేస్తున్నట్లుగా వుంది" అంది మెల్లిగా. ఆమె కళ్ళు ఇంకా దించుకునే వుంది. ఎంత ప్రయత్నించినా సిగ్గుతో చూపులు పైకి లేవటం లేదు. విజయ్ గట్టిగా నవ్వాడు. "మీ ఆడపిల్లలు వయసు గురించి ఎంత conscious గా feel అవుతారు! విదేశాలలో అయితే డెబ్బై ఏళ్ళ వాళ్ళు కూడా I am seventy years young' అంటారు. You should take age that way. Age is not what you are, but what you feel" అన్నాడు విజయ్ ఇంకా నవ్వుతూనే. ఈసారి మెల్లిగా అతని నవ్వులో నవ్వు కలిపింది ఆశ. అతి ప్రయత్నం మీద చూపులు మెల్లిగా పైకెత్తి విజయ్ చూపులతో కలవగానే ఒక్కసారి కంగారుపడి మళ్ళీ చూపులు చప్పున కిందకు దించేసుకుంది. 'ఇతని సమక్షంలో నేనెందుకిలా feel అవుతున్నాను? ఏమవుతోంది నాకు? ఇలా మాటి మాటికీ మనసు అదుపు తప్పి తడబాటు కలుగుతోంది, ఎందుకు?' అనుకుంది నెర్వసుగా.

రోజులు గుర్రంలా వేగంగా పరుగులు తీస్తున్నాయి. ఆశ ప్రతీ రోజూ, ప్రతీక్షణం ఇదే మాదిరిగా feel అవుతూనే ఉంది. ఆరోజు ఒక పెద్ద business deal ని విజయవంతంగా ముగించి, ఆ accounts అన్నిటినీ విజయ్‌కి చూపించి వివరిస్తోంది ఆశ. ఆమె పేరుకి సెక్రటరీనే కానీ ఆమె చేయని పనిలేదు. ఆఫీసు లావాదేవీలలో ఆమెకి తెలియని విషయం లేదు. Accounts అన్నీ చూడటం అయిపోయిన తర్వాత కాగితాలన్నీ బొత్తిగా సర్ది ఇంక వెళ్ళటానికి లేవబోయింది ఆశ. ఆమె కూడా విజయ్‌తోపాటు ఆరోజు చాలా అలిసిపోయింది. "ఆశా! మీ help లేకపోతే ఈ business deal ఇంత తేలికగా, ఇంత త్వరగా ముగించగలిగేవాడిని కాదు. డాడీ మిమ్మల్ని పదే పదే ఎందుకు పొగిడేవారో నాకు ఇన్ని రోజుల నుండీ బాగానే అర్థం అవుతోంది. ఈ కంపెనీ ఇంత బాగా సాగటానికి, ఈ వ్యవహారాలన్నిటికీ నేను కొత్తవాడినయినా అలా ఏమాత్రం feel అవకుండా ఇంత సమర్థతతో ఇవన్నీ నిర్వహించగలగటానికి కేవలం మీ సలహా, సహాయాలే కారణమని నా గట్టి నమ్మకం. I cannot express my appreciation in any words. I thank you so much. Asha I truly mean it. I owe all of this to you" మెత్తటి స్వరంతో మంద్రస్థాయిలో మనస్ఫూర్తిగా పలికాడు విజయ్. ఆశ మళ్ళీ తడబడిపోయింది. మెల్లిగా గొంతు విప్పి "సర్, అది నా డ్యూటీ. మీరు అన్నిసార్లు ఎందుకు...." అంటూ ఇంకా ఏదో అనేలోపే, "నో, నో అలా అనకండి. మీరు డ్యూటీ కంటే ఎక్కువే చేస్తున్నారు" అన్నాడు విజయ్ ఎంతో సిన్సియర్‌గా. ఒక నిమిషంపాటు ఆగి "ఆశా! నన్ను మాటి మాటికీ సర్ అని పిలవద్దు. నేను ఇక్కడికి వచ్చిన మొదటి రోజునే అందరికీ చెప్పాను. మీకు మరీ మరీ చెప్పాను. నన్ను ఒక యజమాని లాగా కాక ఒక స్నేహితుడి లాగా చూడమని. Please call me by my name, Vijay, your friend Vijay" అన్నాడు. విజయ్ చాలా emotional గా. అతని కంఠస్వరం, అతని మాటలు ఆశ మనసులోని ఏవో లోతులను తాకాయి. ఆమెలో ఏవో తీయటి కోరికలను రేపి ఆమెను ఏదో తెలియని మధుర స్వప్న లోకంలోనికి తీసుకువెళ్ళాయి. ఆమెకు మళ్ళీ ఒళ్ళంతా ఝుల్లుమన్నట్లు అనిపించింది. బుగ్గల్లోకి వెచ్చని ఆవిరి పూదినట్లయింది. ఏం చెప్పాలో తెలియక, ధైర్యంగా అతని వైపు సూటిగా చూడలేక, ఏం చేయాలో పాలుపోక సందేహంగా అక్కడే మౌనంగా నిలబడింది. విజయ్ కూడా ఇంక వెళ్ళటానికి సిద్ధం అయ్యాడు. కారు తాళాలు చేతిలోకి తీసుకుంటూ "ఆశా! వచ్చే శనివారం మీరు free గా వున్నారా? మా ఇంట్లో ఒక చిన్న పార్టీ ఏర్పాటు చేస్తున్నాము. నాకు చాలా కావలసినవారిని, నేను చాలా ఇష్టపడేవారిని, నా మనసుకి బాగా దగ్గర అని అనుకున్నవారిని మాత్రమే ఆహ్వానిస్తున్నాము. You are so much special to me. I feel totally handicapped without you. I want you to come to that party. Please, మీరు తప్పక వస్తారని, నన్ను నిరాశపరచరని అనుకోవచ్చునా?" ఆశ చేయిని పట్టుకుని మెల్లిగా అన్నాడు విజయ్. ఆశకి ఇది కలో నిజమో తెలియటంలేదు. తను ఏం వింటోందో, ఏం చూస్తోందో, అదంతా నిజమో కాదో నమ్మశక్యంగా లేదు. మెల్లిగా అతని చేతిలోంచి తన చేయిని విడిపించుకుని, ఒక చేయిని ఇంకో అరచేత్తో నొక్కుకుంటూ చేష్టలుడిగినట్లు అలాగే నుంచుండిపోయింది. విజయ్ రెండడుగులు గుమ్మం వైపు వేసి, మళ్ళీ వెనక్కి వచ్చి, "I have a special, sweet and surprising news for you" గుసగుసగా ఆశ దగ్గరగా వచ్చి ఆమెను ఊరిస్తూ అన్నాడు. ఆశ తెప్పరిల్లి చూసేంతలో అతను వెళ్ళిపోయాడు. ఆశకి మళ్ళీ ఒళ్ళంతా ఝుల్లుమంటోంది. శరీరం అంతా గాల్లో తేలిపోతోంది. కారణం ఏమిటో తెలియకుండానే సిగ్గు ముంచుకు వస్తోంది. చూపులు మాటిమాటికీ కిందికి వాలిపోతున్నాయి. పెదవులపై అప్రయత్నంగా సన్నటి చిరునవ్వు మెరుస్తోంది. కలలో నడుస్తున్నట్లు, మేఘాల్లో తేలిపోతున్నట్లుగా అనిపిస్తోంది ఆమెకు.

ఆ వారం రోజులు అలాగే ఫీల్ అయింది ఆశ. ఆ వారం అంతా ఆఫీసులో ఆమెకి ఎక్కువసార్లు విజయ్ ఎదురవ్వలేదు. ఒక ముఖ్యమైన పనిమీద ఒక పది రోజుల్లో అతను ఢిల్లీ వెళ్ళాలి. ఆశ కూడా అతని ప్రయాణానికి అన్నీ సమకూర్చటంలో చాలా బిజీగా వుంది. ఢిల్లీ ప్రయాణం గురించి ఏవో అడగటానికి, ఏవో కాగితాల మీద ప్రయాణం ముందు సంతకాలు పెట్టటానికి విజయే రెండు మూడుసార్లు ఆశ ఆఫీసులోనికి వచ్చి గబగబా ఆ పనేదో పూర్తి చేసుకుని కంగారుగా వెళ్ళిపోయాడు. శుక్రవారం మాత్రం వెళ్ళబోయేవాడల్లా ఒక్క క్షణం ఆగి, 'రేపటి సంగతి గుర్తుందిగా? I am counting on you. Please don't disappoint me. There will not be any party without you" అన్నాడు ఆమె కళ్ళల్లోకి సూటిగా చూస్తూ. ఆశకి మళ్ళా ఒళ్ళంతా పులకరించినట్లయింది. అతని చూపుల్లో చిక్కుబడిపోయిన తన చూపులను మెల్లిగా విడదీసుకుని, తన reaction ని అతనికి తెలియనివ్వకుండా తన కళ్ళను చప్పున దించుకుని వస్తాను అన్నట్లుగా తల వూపింది. 'ఏముంటుంది ఆ పార్టీలో? ఏమిటి ఆ పార్టీకి అంత ప్రాధాన్యత ? ఏమిటి అతను చెప్పబోయే ఆ surprising news? వున్నట్లుండి హఠాత్తుగా నేను ఆమెను పెళ్ళిచేసుకోదలుచుకున్నాను అంటాడా? ఇన్నాళ్ళూ ఆఫీసులో నాకన్ని విషయాలలోనూ సలహా, సంప్రదింపులు అందిస్తున్న ఈ ఆశను నా జీవితంలో కూడా నాకు తోడు నీడగా, నా సహచరిగా ఉండటానికి ఆహ్వానిస్తున్నాను అంటాడా? ఈమె లేనిదే నేను లేను. నా జీవితం, నా ఉనికి, నా ఊపిరి, నా ఆశ అన్నీ ఈ ఆశే అంటాడా? చనిపోయిన మా డాడీ కోరిక ఇది. కనీసం ఇప్పుడన్నా ఆ కోరిక తీర్చి ఆయన ఆత్మకి శాంతి చేకూరుస్తాను అంటాడా? అప్పుడు..... అప్పుడు.... తనేం చేస్తుంది? సిగ్గుతో తలమునకలవుతూ అతని అల్లరి చూపుల్లో ఒదిగిపోతుందా? పదిమంది ముందు అతను చొరవగా తన వేలికి ప్రధానపుటుంగరం తొడుగుతుంటే తను అతని కళ్ళల్లోకి పరవశంగా చూస్తూ ఈ ప్రపంచాన్నే మరిచిపోతుందా?' -- కళ్ళెం లేని గుర్రంలా ఆలోచనలు అదుపు తప్పి, హద్దులు మరచి పరుగులు తీస్తున్నాయి ఆశలో. ఏదో తెలీని పరవశం ఆమెను నిలువునా వివశురాలిని చేస్తోంది. 'You are so much special to me', 'There will not be any party without you', 'నా మనసుకి బాగా దగ్గర అని అనుకున్నవారినే ఆహ్వానిస్తున్నాము' -- విజయ్ మాటలు ఆశ చెవుల్లో పదే పదే ప్రతిధ్వనిస్తున్నాయి. 'అంటే.... అంటే..... తను అతనికి చాలా స్పెషల్ అన్నమాట. తను అతని మనసుకి బాగా దగ్గరైందన్నమాట. తను లేకపోతే అతను వుండలేడన్న మాట' -- ఇలా మాటిమాటికీ అనుకుని తనలో తను మురిసిపోతోంది. చివరలో వెళ్ళబోతూ అతను తన చెవి దగ్గర ఏదో special, sweet and surprising news ఉందని గుసగుసగా అనటం గుర్తొచ్చి సిగ్గు ముంచుకొచ్చింది ఆశకు. మనసులో ఏదో చిత్రమైన అలజడి, హృదయంలో ఏదో తెలీని తపన, శరీరం అంతా ఏదో చెప్పలేని హాయి - ఆశ అసలు ఈ ప్రపంచంలో లేదు. ఆమె ఏం మాట్లాడుతోందో ఆమెకే తెలియటం లేదు. ఆమె మనసు, శరీరం ఏవో తెలియని వింత లోకాల్లో విహరిస్తున్నాయి.

ఆ మర్నాడు అలా ఆ స్వప్నావస్థలోనే పార్టీకి ఎలాగో తయారయి విజయ్ వాళ్ళింటికి వెళ్ళింది ఆశ. ఆమె వెళ్ళేసరికి ఉన్న కొద్దిమంది అతిథులతోనే వాళ్ళిల్లు అంతా హడావిడిగా వుంది. ఆశ బిడియంగా, సంకోచంగా లోపలికి అడుగుపెడుతుంటే విజయ్ ఎదురయ్యాడు ఆమెకు. "హల్లో ఆశా! 'Thanks for coming. You look marvelous in this dress" అన్నాడు ఆశ చేయిని సుతారంగా నొక్కుతూ, ఆమెకళ్ళలోకి సూటిగా చూస్తూ. ఆశ ఎవరైనా చూస్తారేమోనని కంగారుగా తన చేయి లాక్కోబోతూంటే అతను ఆ చేయి మళ్ళీ ఇంకోసారి నొక్కి వదిలేశాడు. "Excuse me, ఇప్పుడే వస్తాను" అంటూ లోపలికి వెళ్ళాడు. అసలు ఈ పార్టీ ఎందుకో స్పష్టంగా ఎవ్వరికీ తెలియదు. 'marriage announcement చేస్తాడు కాబోలు. ఎవరో ఆ అదృష్టవంతురాలు!' అంటున్నారు ఎవరో. వింటున్న ఆశకు తడబాటు ఎక్కువైంది. గుండెలో ఏదో

సవ్వడి మొదలైంది. అరచేతుల్లో చిరుచెమటలు పోస్తున్నాయి. 'పదిమందిలో తమ సంగతి బహిర్గతం చేసేముందు ఒక్కమాట తనతో అంటే తన నోటి ముత్యాలు రాలిపోతాయా? తను నిరాకరించదని తన మీద అంత నమ్మకమా? లేక తన కొంటె చూపుల గారడీమీద అంత విశ్వాసమా?' ఆశ ఇలా ఆలోచిస్తోంది. ఇంతలో విజయ్ అందరి ముందుకీ వచ్చాడు. "ఫ్రండ్స్! సాధారణంగా అందరూ పార్టీ ఎవరికైతే ఇస్తున్నారో వారికి ఆ వివరాలేవీ తెలియకుండా సర్‌ప్రైజ్ చేయాలని చూస్తారు. కానీ దీనికి వ్యతిరేకంగా నేను మీ అందరి దగ్గర నుండి కారణాన్ని దాచి స్వయంగా నేనే ఈ పార్టీ ఇస్తున్నాను. ఇక్కడ సర్‌ప్రైజ్ ఏమిటంటే ఈ పార్టీ కారణం నాకు, ఇంకొకరికి తప్ప ఇంక ఎవ్వరికీ తెలియదు. కారణం తెలియకపోయినా నా ఆహ్వానాన్ని మన్నించి మీరందరూ వచ్చినందుకు నేను చాలా కృతజ్ఞుడిని. ఇంక ఎంతోసేపు మిమ్మల్ని సస్పెన్స్‌లో ఉంచను. ఇవాళ ఈ సందడి, సంబరాలకి కారణం...... ఇదుగో.... ఈమె" అంటూ గుమ్మం వెనుక నుండి ఒక యువతిని బయటకు లాగాడు. ఆమె పూర్తిగా బయటకు రాగానే ఆమె భుజాల చుట్టూ తన చేతులు బిగించి తనకు దగ్గరగా లాక్కున్నాడు. అందరూ బిగ్గరగా చప్పట్లు కొడుతున్నారు. ఆశకి ఆకాశం విరిగి మీద పడ్డట్లు,తన కాళ్ల కింద భూమి కంపిస్తున్నట్లు, పెద్ద భూకంపం వచ్చి తను ఏదో తెలీని అగాధంలోకి కూరుకుపోతున్నట్లు అనిపిస్తోంది. కళ్ళు బైర్లు కమ్ముతున్నాయి. అందరి చప్పట్ల హోరుతోపాటు విజయ్ మాటలు కూడా ఆమె చెవుల్లో పడుతున్నాయి. "ఈమె పేరు రేఖ. నా భాగ్యరేఖ, నా ప్రేయసి, నాకు కాబోయే భార్య, నా జీవిత సర్వస్వం - మరి ఇంకా ఎలా వర్ణించాలో తెలియటంలేదు. అమెరికాలో మేము ఇద్దరం కలిసి చదువుకున్నాము., అప్పటినుండీ పరిచయం, ఆ పరిచయం గాఢమైన స్నేహంగా, ఆ స్నేహం మధురమైన ప్రేమగా మారాయి. డాడీతో చెప్పి, వారి అనుమతితో ఆ ప్రేమను శాశ్వతమైన బంధంతో ముడి వేయాలనుకున్నాను. కానీ వారి హఠాన్మరణంతో నాకు ఆ అదృష్టం లేకపోయింది. ఇప్పుడు రేఖ ఇంకో వారం రోజుల్లో మళ్ళీ అమెరికా వెళ్ళిపోవాలి. అందుకే డాడీ సంవత్సరీకాలు ఇంకా కాకపోయినా కనీసం కొద్దిమంది ముఖ్యుల మధ్యన్నా ఈ ఫార్మాలిటీ పూర్తి చేద్దామని ఈ పార్టీ ఏర్పాటు చేశాను. అమెరికాలో రేఖ కమిట్‌మెంట్స్ అన్నీ ఇంకొన్ని నెలల్లో పూర్తవుతాయి. అప్పటికి డాడీ సంవత్సరీకాలు కూడా పూర్తవుతాయి. ఆ తర్వాతే మా పెళ్ళి. Anyway ఈ angel తనకు అర్హుడిగా నన్ను ఎన్నుకోవటం నా అదృష్టంగా భావిస్తున్నాను. ఈ అదృష్టాన్ని నిలుపుకోవటానికి, ఆ అర్హతని ఋజువు చేసుకోవటానికి నా జీవితాంతం నా శాయశక్తులా కృషి చేస్తానని మీ అందరి ముందూ రేఖకి మాట ఇస్తున్నానను." అతిథుల చప్పట్ల మధ్య రేఖ చేతిని తన చేత్తో గట్టిగా నొక్కిపట్టుకుంటూ, మధ్య మధ్య ఆమె కళ్ళల్లోకి పరవశంగా చూస్తూ అన్నాడు విజయ్. అందరూ వరుసగా వారిరువురి దగ్గరకు వెళ్ళి, వారితో మాట్లాడి, వారిని అభినందిస్తున్నారు. ఆ తర్వాత బఫే టేబిల్ దగ్గరకు వెళ్ళి భోజనం వడ్డించుకుంటున్నారు. ఆశకి ఆ భోజనం ఏదీ తినాలని లేదు. ఆసలు ఆకలే లేదు. మనసంతా చేదుగా ఉంది. ఎంత హుషారుగా ఈ పార్టీకి వచ్చిందో, ఇప్పుడంత నిరాశగా ఉంది. ఇంతలో రేఖని తీసుకుని విజయ్ ఆశ దగ్గరకు వచ్చాడు. ఆశను చూస్తూ, "ఆశా! Please meet my dream girl రేఖ" అంటూ రేఖను పరిచయం చేశాడు. ఆ తర్వాత రేఖ వైపు తిరిగి, 'రేఖా! ఈpretty doll ఎవరో తెలుసా? ఆశ. నిజంగా ఆఫీసులో నా ఆశాదీపమే అనుకో. ఈమెmemory, quickness, correctness ముందు కంప్యూటర్లు కూడా ఎందుకూ పనికిరావు. ఆశ సహాయం, సంప్రదింపులు లేకపోతే డాడీ పోయిన కొద్దికాలంలోనే నేను బిజినెస్‌లో ఇంత success పొందగలిగేవాడిని కాదు. ఆశ నా కుడి భుజమే కాదు, నా అన్ని భుజాలూ, అన్ని చేతులూను. ఆశ లేకపోతే నేను ఒక్క క్షణం కూడా ఆఫీసులో ఉండలేను. నా ఊపిరి ఆగిపోయి, కాలం స్థంభించి, పనంతా ఆగిపోతుంది. ఒక్క మాటలో చెప్పాలంటే She is the heart of my office. ఆమె లేకపోతే నా ఆఫీసంతా ప్రాణంలేని శరీరమే!" అలా ఇంకా ఎంతసేపు ఆశని పొగిడేవాడో రేఖ ముందు. ఆశ అతని వాగ్ధాటిని ఆపుతూ, "సర్, ఇంక ఊరుకోండి. దయచేసి ఒక అతి సామాన్యమైన మనిషిని అలా అందలాలు ఎక్కించకండి. "I am no more than an ordinary secreatry" అంది మెల్లిగా గొంతు పెగుల్చుకుని. కట్టుకున్న ఆశాసౌధాలన్నీ కూలిపోగా, అల్లుకున్న రంగుల ఊహలన్నీ చెల్లాచెదరైపోగా, కన్న మధుర స్వప్నాలన్నీ కరిగిపోగా నిరాశా నిస్పృహలు ఆమె గొంతులో ధ్వనించాయి. "You are certainly so precious to him. I am delighted to meet you" రేఖ చిరునవ్వుతో ఆశ రెండు చేతులూపట్టుకుని స్నేహ పూర్వకంగా అంది. అంత దగ్గర నుండి రేఖ అందాన్ని బాగానే పరిశీలించింది ఆశ. రేఖ గట్టిగా గాలి వీస్తేనే కందిపోయేటంత సౌకుమార్యంతో, సన్నజాజి తీగలాంటి నాజూకుతనంతో, తాకితేనే మాసిపోయే శరీరఛాయతో, మెరమెరలాడే సౌందర్యంతో ఆకాశంలో నుండి దిగివచ్చిన అప్సరసలాగా ఉంది. ఆ అందానికి తగ్గట్లుగా, తమ హోదాలకు ఏమీ తీసిపోనట్లుగా ఆడంబరంగా అలంకరించుకోవటంతో ఆమె అందం ద్విగుణీకృతంగా మెరిసిపోతోంది. ఆమె మిలమిల ముందు తను వెల వెలా పోతోంది. ఆశకి దుఃఖం ముంచుకొని వస్తోంది. కళ్ళల్లో నీళ్ళు వూరుతున్నాయి. శరీరం కంపిస్తోంది. జ్వరం వచ్చినంత నీరసంగా వుంది. తనలోని ఈ మార్పును ఎవరూ గమనించకూడదని శతవిధాలా ప్రయత్నిస్తోంది. రేఖ, విజయ్ అతిథులందరితోనూ మాట్లాడుతున్నారు. ఆశకి అక్కడ ఇంక ఒక్క నిముషం కూడా వుండాలని లేదు. తన సర్వస్వం పోగొట్టుకున్నదానిలాగా 'ఇంకేం మిగిలింది ఇక్కడ' అనుకుంటూ ఇంటికి వెళ్లటానికి సిద్ధమయింది. మెల్లగా వారితో వెళుతున్నానని చెప్పి ఇంటి ముఖం పట్టింది ఆమె.

ఆశ ఆలోచనలు అనేక విధాల పరుగులు తీస్తున్నాయి. 'ఇన్నాళ్ళూ తను అవివేకంగా ఆశలు పెంచుకుంది! ఆకాశం, భూమి కలుసుకున్నట్లే ఉంటాయి కానీ అవెప్పుడూ కలవవు. అలాగే విజయ్ ఎక్కడ? తనెక్కడ? ఈ అంతరాన్ని తను ఎలా మర్చిపోగలిగింది? వయసు, ఆకర్షణ తన ఆలోచనలను తప్పుదారి పట్టించాయా? ఒక యజమాని తన కింద పనిచేసే ఒక అతిసామాన్యమైన సెక్రటరీని వలచి, వరించటం నవలల్లో, సినిమాల్లో తప్ప నిజ జీవితంలో ఎప్పుడైనా చూసిందా? చదువు, అందం, హోదా, డబ్బు, ఏవిధంగా చూసినా రేఖ అతనికి అన్నివిధాలా తగిన జంట. తనలో ఏముంది? ఆఫీసు వ్యవహారాల్లో అందరి మనస్తత్వాలను అంత తెలివిగా, త్వరగా పసికట్టే చురుకుతనంగల తను విజయ్ విషయంలో మాత్రం అతని ఆంతర్యాన్ని సరిగ్గా అంచనా వేయకుండా ఇంత తెలివి తక్కువగా ప్రలోభానికి ఎలా గురైంది? అందరి లాగానే తను కూడా వయసు గారడీలో చిక్కుకుపోయిందా? మిరుమిట్లు కొలిపే ఆ జిలుగుల మెరుపులకి తట్టుకోలేక తను వాస్తవాన్ని సరిగ్గా చూడలేని గుడ్డిదైందా? విజయ్ అమెరికాలో చాలా ఏళ్ళు వున్నాడు. అక్కడి సంస్కృతి, అక్కడి పద్ధతులు వేరు. అక్కడ అందరితోనూ ఇలా చనువుగా వుంటారు కాబోలు. అది కేవలం స్నేహం తప్ప వేరే ఇంకేమీ కాదు కాబోలు. కేవలం ఆ స్నేహాన్ని పురస్కరించుకునే విజయ్ తనతో చనువుగా వుంటే తను ఆ చనువును అపార్థం చేసుకుంది. అతని స్నేహాన్ని ప్రేమగా అపోహపడింది. సరైన అవగాహన లేక అతని మాటలకి, చేష్టలకి ఏవేవో అర్థాలను ఆపాదించుకుంది. ఫలితంగా ఇప్పుడీ ఆశాభంగాన్ని, బాధను అనుభవిస్తోంది. వాస్తవాన్ని గ్రహించకుండా లేనిపోని అత్యాశలకు పోతే దాని ఫలితం ఇలాగే వుంటుంది. ఈ నిరాశ, నిస్పృహలలో నుండి తనెప్పటికి కోలుకోగలదు? తన జీవితం మళ్ళీ ఇదివరకులాగా మామూలుగా అవుతుందా? జరిగినదంతా ఒక పీడకలలాగా మర్చిపోయి తను మునుపటిలాగా విజయ్‌తో ఏమీ జరగనట్లు మసలగలదా? భగవంతుడా! నాకు ఈ ఆశాఘాతంలోంచి తట్టుకునే శక్తినివ్వు. నిజానిజాలను గ్రహించి సరైన నిర్ణయాలను తీసుకునే తెలివినివ్వు. అత్యాశలకు పోకుండా వాస్తవంలో బతకగల తెగువనివ్వు. నా మనసు, ఆశలు, ఆలోచనలు, ప్రవర్తన ఎప్పుడూ సరైన దోవలో నడిచే వరాన్నివ్వు. ఈ ఆశాభంగాన్ని తట్టుకుని ఇంకోసారి ఇలాంటి పొరపాటు చేయని ఆత్మస్థైర్యాన్నివ్వు' -- ఇలా రకరకాలుగా ఆలోచిస్తూ ఇల్లు చేరింది ఆశ.

# IMMEDIATE CARE PSYCHIATRIC CENTER



**What is ICPC?**

It is a psychiatric outpatient facility which provides immediate psychiatric treatment for children, adolescents, adults and geriatrics with psychiatric disorders. ICPC services are provided by expert psychiatrists who are ready to assist you promptly. Let us help you explore what is keeping you from enjoying life.

**Feel the difference!**

Crisis stabilization.
We have a 24 hour answering service in the event of an emergency.
Referral Services
Our competent billing department can assist you with insurance reimbursement and payment schedules.
WE CARE!

**Services**

**CHILD, ADOLESCENT, ADULT, GERIATRIC**
**PSYCHIATRIC EVALUATION**
**&**
**PHARMACOLOGICAL MANAGEMENT**

**TREATMENTS/THERAPY**

**OBSESSIVE COMPULSIVE**
**MANIAC DEPRESSIVE(BIPOLAR)**
**PHOBIAS**
**PANIC DISORDERS**
**GENERALIZED ANXIETY**
**POST-TRAUMATIC**
**POSTPARTUM DEPRESSION**
**AFFECTIVE DISORDERS**
**ALZHEIMER/DEMENTIA**

Telephone: (973) 335-9909
Fax: (973) 335-9910

www.Drtopatient.com/Drsrao

Srinivasa K. Rao M.D.
Psychiatry
Immediate Care Psychiatric Center
24R Hill Road
Parsippany, NJ 07054

## కలత

*(ఒక్కవారం వ్యవధిలో, ఇద్దరు స్నేహితులు*
*ఇహలోకంనుండి దూరమైన*
*సందర్భాన, మనసు కరగి, వారి కుటుంబాలతో*
*పంచుకునే ఒక కన్నీటి బిందువు)*

అంతరాంతరమునుండి ఆవేదనొకటి వెలువడి
అవనియంతయు నిండె ఆర్తనాదమ్మై
అలవోలె చెలరేగి, కలలన్ని చెరిపేసి
నిలచిపోయె నేడు, కరగని శిలవోలె.

చేయుంది, జీవనపథాన తోడిచ్చి
చేయి వదలి నీవేగితివి, నాకిక తోడేది
కలకాలము కలిసుందమని బాస చేసి
కలసిపోయితివి కనరాని గగనాల నేడేమి?

కన్నులేడ్వగలేవు, కలతబారినను నేడు
మిన్నులన్ని చూచె, కన్నులింతింతచేసి
కరగని మంచుశిలగ మారె కన్నీళ్లు నేడు
కరగిన, ఆ కన్నీట ఈ పృథివి మునిగిపోవ!!

*(కనీసం ఏడ్వడానికి కూడ ఓపికలేదన్న*
*స్నేహితురాలి వ్యథ తీర్చలేని అసహాయతతో)*

\- ఉమా రామానుజం

## పొందుట

చెప్పనిదేమో చెప్పితనంచూ
చేయనిదేమో చేసితినంచూ
చెప్పుచేతలా రూపునె చెరచీ
క్రియాశక్తినే కించన పరచీ
రమ్మని పిలిచిన రానీ నిన్నూ
పొందుట ఎట్లందూ!
నేను నిన్ను
పొందుట ఎట్లందూ!

తెలిసినదేమో తెలియనిదంచూ
తెలియనిదేమూ తెలిసినదంచూ
తెలివి తీరునే తికమక పరచీ
అచ్చపు తెలివిని హాస్యము జేసీ
రమ్మని పిలిచిన రానీ నిన్నూ
పొందుట ఎట్లందూ!
నేను నిన్ను
పొందుట ఎట్లందూ!

కొంతమందినీ గొప్పగ జూచీ
తక్కినవారిని తక్కువజేసీ
అంతట నున్నా బ్రహ్మము
నచ్చట మాత్రమె జూచీ
బ్రహ్మబావమునె భగ్నము జేసీ
రమ్మని పిలిచిన రానీ నిన్నూ
పొందుట ఎట్లందూ!
నేను నిన్ను
పొందుట ఎట్లందూ!

విశ్వనాథ అచ్యుతదేవరాయలు
**Los Angeles, CA**


**NIRMALA AKKAPEDDI, MD**

*Board Certified Internist*

**66 Sunset Strip, Suite 400**
**Succussana, NJ 07876**
**(973) 584-3545**

*Evening & Weekend*
*Appointments Available*
*Most HMOs are Accepted*
*On Staff at*
**Morristown Memorial Hospital**






**All Smiles**

**General, Cosmetic & Implant Dentistry**

**VISHALI NANDIWADA, D.M.D.**

**High Quality Personalized Care**

**Hours by Appointment**

**24 Plaza 9**
**Englishtown, NJ 07726**
**(732) 431-2622**

**Kalanjali School of Dance**
*(An Academy of Indian Classical Dance)*

Classes offered in Bharatanatyam, Kuchipudi Styles
**By**
**Smt. Sudha Devulapalli**
*Weekdays & Weekends*
**At Kendall Park & Edison**
**(732) 398-0849**
*Registration is now going on for beginners and advanced levels*

శ్రీ మతి దేవులపల్లి సుధచే
భరతనాట్యం, కూచిపూడి పద్ధతులలో నృత్యశిక్షణ
కెండల్ పార్క్, ఎడిసన్, న్యూజెర్సీ లలో

**Matrimonials................................. Aug/Sep '00**

**Address for correspondence when the advertisers request to send to an address:** 1 Woodlake Drive, Piscataway, NJ 08854. When responding to this address please send us the particulars of the respondent. TFAS, TJ or any of its members are not responsible for any consequences arising out of this column.

New Procudures for Advertising in Matrimonials:
For immediate family ( like brothers, sisters, daughters and sons) of members of of good standing TFAS the matrimonial ad appears 3 consecutive times free of charge. A written request is needed for continuation for another set of three issues. For others, the ad donation is $10 per insert per issue. As the procedures are being changed from this issue, you will not find the ads ending with nos. 4- 6 in this Matrimonials, in the next issue.

**Coding: 1st ltr: Male or Female; Next two digits: Year, Next two digits: Month in which the ad appeared first. Next three digits: ID ; Next digit: No.times it appeared.**

**F000412732:** Seeking match for a 20 yrs. old girl, BE (Civil), Telugu Brahmin, 5', lives in India from brahmin boys. Please call (410) 435-0578 or write to S.P. Allamaraju, 6209 York Rd. Baltimore, MD 21212 for details.

**F000412832:** Seeking a match for a 26 yr. old innocent divorcee, MBA (Systems Management including computer programming) pursuing Ph.D. in management in SK. University, Anantapur. Preferably Kammas, Please call 011 91 8554 24567 with details and ask for Nagaraj.

**M00041013**: Telugu brahmin parents invite correspondence for their son, 6', 26 yrs., US raised citizen, computer professional, doing MBA (Finance) in a prestigious Univ. from Telugu brahmin, non-kousika gothra, fair, US raised/born professionals, include photo with bio.

**M0071021:** Seeking alliance from slim and good looking Arya Vysya Software Professionals for a good looking groom 27 yrs., 5'5" working on H1 visa as software professional. Please contact (973) 394-0830 (H)/(201) 888 7838 (cell)




For all your beauty needs:

*Facials, Waxing, Threading, Haircuts*

*Treatments include Galvanic (for dry skin, spots)*

*High Frequency (for dandruff, pimples),*

*Brushing (for deep cleansing, spots, oily skin)*

Call Shamla at 732-238-1914

*Very reasonable prices*

Located in East Brunswick


**The Telugu Fine Arts Society,Inc.**
(A TAX EXEMPT & NOT FOR PROFIT CORPORATION)
10 TAYLOR RUN, HOLMDEL, NJ 07733
(732) 957-0404

తెలుగు కళా సమితి

## MEMBERSHIP APPLICATION FORM

From__________ To__________ (New/Renewal)
(Month/Year) (Month/Year)

MEMBER: (Dr./Mr./Mrs./Ms.) __________ Last Name __________ First Name

SPOUSE: (Dr./Mr./Mrs./Ms.) __________ Last Name __________ First Name

SPOUSE: (Dr./Mr./Mrs./Ms.) __________ Maiden Last Name __________ Maiden First Name

CHILDREN/ DATE OF BIRTH __________ __________

ADDRESS: __________
Number Street Apartment No.
__________
City State/Zipcode

PHONE: __________ Home (Member) __________ Office (Member)
__________ E-Mail __________ Office Phone (Spouse)

OCCUPATION: __________ Member __________ Spouse

I do not have any objection to publish my name/spouse's name/children's names/ children's ages/dates of birth/address/phone number/e-mail number/my occupation/spouse's occupationin TFAS annual directory.
(PLEASE STRIKE OUT UNWANTED ITEMS)

SIGNATURE: __________ DATE: __________

MEMBERSHIP DUES: ( ) LIFE US $150 ( ) ANNUAL US $35/Year
CANADIAN MEMBERS: ADD US$50 FOR LIFE AND US$10 FOR ANNUAL

Please make check payable to Telugu Fine Arts Society and mail it along with duly completed application form to: TFAS, C/O Mr. Ramakrishna Seethala, 17 West Kincaid Dr. West Windson, NJ 08550

Children of members automatically become members of TFAS Youth Association. Children above 18, working and living away from home should seek membership separately.

## MOVED?

Telugu Jyothi is sent on US Bulk Mail which normally takes about 2-3 weeks before it reaches the addressee. ***US post office do not redirect bulk mail.*** When it is returned to us, it costs $0.50 each time. ***Please send us your new address everytime you move promptly.***

Effective Date:__________

Name:__________

**New Adress**: Street:__________

City, State, Zip:__________

Phone & E -Mail:__________

**Old Address**: Street:__________

City, State, Zip:__________

Mail to: TFAS C/O Dr.Ramakrishna Seethala, 17 West Kincaid Dr. West Windsor, NJ 08550. Your cooperation is well appreciated

# సారీ (Saree)! సో సారీ (Sorry)!!

శశి, Fairlawn, NJ

తెలుగూ కల్చరల్ ప్రోగ్రాం అని చెప్పి ధారాళంగా ఇంగ్లీషులో లెక్చర్స్ యిస్తున్న కార్యకర్తల గురించి ఆవేశంగా మంజూతో విమర్శిస్తున్న నేను ఎవరో పిలిచినట్లై వెనక్కి తిరిగిచూచాను. అదేమిటో గుమ్మడికాయల దొంగంటే బుజాలు తడుముకున్నట్లు మన గురించి ఎవరైనా ఏదైనా అనుకుంటే ఆమడ దూరంలో వున్నా మనకు తెలిసిపోతుందనుకుంటాను.

మావారూ, మంజూ వాళ్ళాయన మావైపు నవ్వుతూ చూస్తూ ఏదో అనుకుంటున్నారు. ''అమ్మో! వాళ్ళేదో మనగురించే చెప్పుకుంటున్నారు పదండి అడుగుదాం'' అంటూ అటు వెళ్ళాము.

ఏదో నవ్వుతూనే అనుకుంటున్నారు కదా ఈవిడకెందుకు ఉలుకు అనుకోకండి. కర్ణుడికి సహజ కవచకుండలాల్లాగ మా వారికి మంచికి, చెడ్డకి అన్నింటికీ పెదాలమీద అలా చిరునవ్వు వుంటూనే వుంటుంది. అందుకే ఒక్కోసారి అంటూంటాన్నేను ఎలాంటి విషాదవార్తనైనా నవ్వుతూ చెప్పే యిండియన్ న్యూస్‌రీడర్‌గా బాగా పనికి వస్తారండి మీరు అని.

''ఏవిటీ! ఏదో చెప్పేసుకుంటున్నారు?'' అని అడిగాను. ''నీ సారీ గురించే'' అన్నారు మావారు ''ఏమిటట'' అని అడిగాను.

'' వీళ్ళిద్దరూ చెప్పుకుని ఒకే షాపులో కొన్నట్లున్నారు. మా మిసెస్‌కీ అటువంటి సారీ ఉంది అంటున్నారు రావుగారు.''

'' ఇదేమిటండోయ్, మీరెప్పటినుండి ఆడవాళ్ళ చీరెలు గుర్తుంచుకోవటం మొదలుపెట్టార'' అని ఆశ్చర్యంగా అంది మంజు. తను ఏమైనా అనుకుంటుందేమోనని ''సరేలే రావుగారికి ఆ మాత్రమైనా గుర్తుంది. మావారికి నా చీర ఒక్కటికూడా గుర్తుండదు'' అని అన్నాను గుణుస్తున్నట్లు. ''బాగుందోయ్. నువ్వు షోకేసులో బొమ్మలాగ ఒక చీర ఒకసారికంటే ఎక్కువ కట్టవాయె. ఇక నాకేం గుర్తుంటుంది! సరే కాని, మనమిక బయలుదేరుదామా? మళ్ళా హరీషును పికప్ చేయాలి.''

అందరికీ బై చెప్పి బయటకు వచ్చేసరికి అప్పటికే అరడుగు స్నో పడివుంది. హరీ! ఇప్పుడు ఇంటికి వెళ్ళగానే మళ్ళీ చీరలోనుండి పేంటు, షర్టులోకి వేషం మార్చాలి కాబోలు అనుకున్నాను. ప్రొద్దున్నే ఆయన్ను ఎలాగో ఒప్పించి తీసుకవెళ్ళాను ప్రోగ్రాంకి, సాయంత్రం హరీష్‌ను నేను పికప్ చేసుకుంటానని.

XXXXX

కారుసీట్లోకి వాలి కళ్ళుమూసుకున్నాను. నిజమే. ఆయన అన్నట్లు ఒకచీర ఒకసారి కంటే ఎక్కువ కట్టే అవకాశమేరాదు. ఏదో ఈ కల్చరల్ ప్రోగ్రామ్స్, సాహితీ సమావేశాలు, గెట్ టుగెదర్స్ పుణ్యమా అని అప్పుడప్పుడైనా చీరలు కట్టే అవకాశం వస్తుంది. లేకపోతే ఈపాటికి చీర ఎలా కట్టుకోవాలో కూడా మర్చిపోయేదాన్నేమో అంటే అతిశయోక్తికాదు.

మొదట్లో నా దేశసంస్కృతి. నేను ఎందుకు కాదనుకోవాలి అనుకుంటూ చీర కట్టుకుని వెళ్ళేదాన్ని వర్కుకి. కానీ ఆ బస్సులో, అదే మిగిలిని ప్రయాణీకులు వింతగా చూడకపోయినా నాకు నేనే వాళ్ళలో విడిగా తీసిపెట్టినట్లు అనిపించి డ్రెస్సులు, పేంటూ షర్టూ వేసుకోవడం మొదలుపెట్టాను అదీకాక చీరలో స్నోలో నడవడం కష్టంగా వుండేది. అందుకే కాబోలు బీ ఎ రోమన్ వైల్ యూ ఆర్ ఇన్ రోమ్ అని సరిపెట్టుకుంది. కనీసం శని ఆదివారాలయినా సారీ కట్టుకుందామంటే పిల్లల్ని బాల్‌గేమ్స్‌కి, డ్రాప్ చేయడం, పికప్ చేయడం, మ్యూజిక్ క్లాసెస్, కరాటే లెసెన్సు, గ్రోసరీ షాపింగు యిలా అనుకుంటూ, ప్రొద్దున్నే నైటీనుండి పేంటూ షర్టులకి పరకాయప్రవేశం. ఇక చీరలు మార్చి, మార్చి కట్టే అవకాశం ఎక్కడ?

చిన్నప్పటినుండి నాకు చీరల పిచ్చి ఎక్కువే. అందులో కాటన్స్, నేత చీరలంటే మరీనూ. కానీ గంజిపెట్టి యిస్త్రీ చేసుకునే వీలూ, తీరికలేక అవి తీసుకరాను అందుకే ఇండియా వెళ్ళినపుడు రోజూ కాటన్‌చీరలే కడుతాను. అమ్మయితే ఒకటే గొడవ. ''నువ్వు వచ్చావని చూడటానికి ఎవరో ఒకరు వస్తారు కాస్త మంచి చీరలు కట్టుకో తల్లీ'' అని. ఒకరోజు యిలాగే సాయంత్రం వరకూ కూర్చుని, ఏం తోచటం లేదని సినిమాకు బయలుదేరాం. ''అదేమిటి, చీరైనా మార్చుకోకుండా అలాగే వెళ్ళిపోతావా?'' అంది అమ్మ. ''అబ్బా పోనీలే అమ్మా నాకూ ఈ కాటన్ సారీసే యిష్టం'' అని అన్నాను. ''అసలు మీ అమ్మాయిని ఒక నేతచీరలు నేసేవాడికి కట్టబెట్టాల్సింది అత్తయ్యగారూ'' అని ఈయన జోకు చేశారు. ఈయన మాటతీరు తెలియని మా డ్రైవరు బాబుగారు బలే మాట్లాడుతారు అని ముప్పై మెలికలు తిరిగిపోయాడు. ''అబ్బో యిదేనా, ఈయన నా చీరల పిచ్చిగురించి చాలానే జోకులు చేస్తుంటారు. ఒకసారి అమ్మ నీకు నైటీ అలవాటుకదా, యిలా వుక్క, వేడి అంటూ ఆ చీరలోనే పడకుంటావెందుకే'' అంటే ఈయనగారు వెంటనే అందుకుని ''అబ్బో, మీ అమ్మాయికి గుఱ్ఱం మీద రాకుమారుడిలా రాత్రిళ్ళు నేను కలలోకి వస్తానట. అందుకే ఎప్పుడూ యిలా నాకోసం అలా తయారయివుంటుంది'' అన్నారు.

కారు ఆగినట్లు అనిపించి ''ఓ అప్పుడే యిల్లు వచ్చేసిందా'' అంటూ ఆలోచన్లనుండి తేరుకుని లేచాను. ''ఇల్లు రాలేదు. మనమే యింటికి వచ్చాము'' అన్నారు మావారు నవ్వుతూ. మీ అరువుజోకుకి నేనేమీ నవ్వనులెండి అన్నట్టు ఆయనవైపు ఒక చూపు విసిరి ఇంట్లోకి నడిచాను.

చీర మడతపెట్టి హేంగ్ చేస్తూ అనుకున్నాను వీటిలో సగం పైగా ఇంకా కట్టనేలేదు. మళ్ళీ అవి అలాగే ఇండియా తీసుకువెళ్తే అమ్మమ్మ గోలపెడుతుంది. పోయినసారి వెళ్ళినపుడూ అంతే. అమ్మమ్మ ఒకటే గొడవ. '' అదేమిటే, కొన్నచీరలు అసలు మడతలైనా విప్పలేదు అలాగే తీసుకవచ్చేసావు, తిరిగి మళ్ళీ కొంటున్నావు వేలూ, లక్షలు తగలేసి. అయినా ఇదేం చోద్యమే తల్లీ, మా చిన్నప్పుడు యింటిముందుకి నారాయణపేట, వెంకటగిరి చీరల మూటలు వస్తే వాటిలోనే కొనుక్కునేవాళ్ళం. మీలాగ చీరలకోసం కంచి, బెంగుళూరు, మైసూరు అంటూ అంతంతదూరం వెళ్ళలేదే తల్లీ'' అని ఆశ్చర్యపోయింది.

''నీకు తెలియదులే అమ్మమ్మా, అప్పుడే ఇది కొని రెండు మూడు సంవత్సరాలయింది కదా పాలి ఫ్యాషన్ అయిపోయాయి. లేటెస్టువి కొనుక్కోవాలి మళ్ళీ'' అంటే ''ఆ మాత్రం దానికి అన్నేసి కొనుక్కోవడమెందుకే?'' అని అడిగింది. ''ఏదో ఆశ అమ్మమ్మా, షాపులో చూచినపుడు వాటి డిజైన్లూ, అవీ చూసి ముచ్చటపడి ఎప్పుడైనా కట్టుకునే అవకాశం రాకపోతుందా అని కొనేసుకుంటాను. కానీ అన్ని అవకాశాలు రానేరావు ఒక్కోసారి. అందుకే తిరిగి తీసుకరావడం అవుతుంది'' అన్నాను.

''ఏమిటోనమ్మా, మీ జీవితాలు అజీర్తిరోగి ముందు పంచభక్ష్యపరమాన్నాలు వెండిపళ్ళెంలో వున్నా తినలేనట్లు, వుండీ అనుభవించలేనితనం'' అని గొణుక్కుంటూ వెళ్ళింది.

XXXXXX

''ఏమోయ్, టైమవుతుంది. వస్తున్నావా లేదా. కాఫీ చేసాను వేడిగా తాగి వెళ్లువుగానిరా''. మావారి పిలుపుకి ఆలోచన్లనుండి తేరుకుని కిచెన్లోకి నడిచాను.

ఒక సంస్కృతినుండి వేరొక సంస్కృతికి రవాణా అయినప్పుడు ఈ సందిగ్ధాలు తప్పవు మరి. వాతావరణ పరిస్థితులననుసరించి వేషభాషలు నడవడికలు కూడా మారుతాయి. దీనికి అంతెక్కడ.!!!!!!!!!!

# SUBRAHMANYAM GANTI
## M.D.,F.A.A.P

*Kind and Gentle Care for Your Child*

**Board Certified in Pediatrics**
**Limited to infants, children and adolescents**

*Williamsburg Commons*
*2C Auer Court*
*East Brunswick, NJ 08816*
**(732) 390-0211**

&

*906 Oak Tree Road*
*Suite E*
*South Plainfield, NJ 07080*
**(908) 822-1181**

*By Appointment Only*
*Weekends & Evenings Available*

*Most Insurances Accepted*

*Affiliated to JFK, Muhlenberg, St. Peters & Robert Wood Johnson Hospitals*

# క్షణం ఆగండి

యశోదమ్మా ! నీ చిన్ని కన్నయ్య
మా ఇండ్లలో వెన్న దొంగిలించాడమ్మా
అంటూన్న గోపికల నేరారోపణలు వింటూ
అమ్మ చీర కుచ్చెళ్ళ మాటున
బ్రహ్మాండాన్నే దాచేసి నవ్వాడు కొంటె కన్నయ్య
సామ్రాజ్యాన్ని తన నీడలో సాకి
ఇల్లాలిగా కన్న తల్లిగా సాగిన
పాంచాలి చీర కుచ్చెళ్ళను
పేరోలగంలో పట్టిలాగి పాశవికత నవ్వితే
ఆ చీరనే ఇచ్చి విశ్వ మానినీ, మాన
సంరక్షణ చేశాడుట కన్నయ్య
కష్ట సుఖాలు కలసి పంచుకుందామని
కొంగులు ముడివేస్తే
కష్ట కాలంలో తన కొంగు చింపి
తప్పించుకున్నాడట నలుడు.
కథలు గాథలు కావచ్చు, కాని
మరపురాని అనుభవాల స్మృతులు
వర్షాతపాలకు తన శిరస్సుకు ఆతపత్రం
హర్షంతో పసివానికల తుడిచే వస్త్రం
జలుబుతో తుమ్మినా అసహ్యించుకోక
శుభ్రపరిచే అంగవస్త్రం
ఆకలితో అలమటించే తన వారికోసం
అడుక్కోవడానికనువుగా మారిన జోలె
జగడాలతో నిండిన జగాన్ని
క్షణమైనా మరచి నిదురపోరాయని
బుజ్జినాన్నను చిచ్చికొట్టి జోలపాడటానికి
దూలంపైనుండి వేసి పానుపుగా జేసిన పూయల
యజమాని కసురులతో
రోజంతా అర్ధాకలితో శ్రమించి
కన్నవాడికి కడుపునిండా పాలివ్వలేకపోయినా
చింతచెట్టు నీడలో చల్లగాలి ఆదరణతో
చన్నుకుడిపే మాసికల పయ్యెద
కన్నవారు కట్టుకున్నవారి కోరికలు తీర్చలేనినాడు
కలికి కోరిక తీర్చడానికి సహాయపడి
అంతకుని లోకానికి పంపే అంతిమ ఆయుధం
ధనిక వర్గం దర్పం పట్టుచీర
మధ్యతరగతి ఆడంబరం జరీచీర
పేదల పెన్నిధి ముతక చిరుగుల చీర
ఏ చీరయినా ముదితల మానం దాచే
అందం పెంపొందించే సాంప్రదాయ మందారమే
సంజ వెలుంగులో ఖద్దరు చీర
దేశభక్తికి ప్రతీక
చెంగావిరంగుచీర
శృంగారానికాటపట్టు
మధురానగరిలో పట్టినకొంగు
మధురభక్తికి పరాకాష్ఠ
అన్ని కొంగుల కొసమెరుపులు
గృహస్థాశ్రమాన్ని తీర్చిదిద్దే తెరచాపలే
అర్ధాంగి కాబోతున్నదని తెలిపే పరికిణీ చీర
పెండ్లి కూతురు ప్రత్యేకత ప్రకటించే మధుపర్కం
మొదటి రాత్రి పవిత్రత అందం తెల్లచీర
బాలింతరాలి పాలవాసనలతో గుబాళించే నడికట్టుచీర
త్యాగానికి విలువపెంచే కాషాయ చీర
బంతిపూల అంచుతో ఆకుపచ్చచీర కట్టి
చుక్కలు కుట్టిన నీలాంబరం రెవికె తొడిగి
నింగినేలల మధ్య నిండినంత
విశ్వమాతృప్రేమతో వంగిన ముదితల
వంతల చింతల కన్నీళ్ళతో
తడిసిన ఎదపై ప్రవహించే జలధి
తరంగాల ముడుతల పయ్యెద
రెండు కొంగులు ముడివేస్తే జంట
రెండు కొంగులు పగబడితే మంట
నల్లచీర దుఃఖాన్ని తెలియజేస్తే
నీలంచీర ప్రేమను ప్రకటిస్తుంది
తెల్లచీర సిరిని
పచ్చచీర సంపదను
ఎర్రచీర రౌద్రాన్ని
పసుపుచీర మంగళాన్ని
కలనేత చీర
సుఖదుఃఖాలనే పడుగుపేకలతో
నేయబడింది జీవితం
ఆకాశంలో హరివిల్లులా
ఆనందాన్ని అందాన్ని ఆవిష్కరిస్తుంది జీవితం
అనే సత్యాన్ని పదేపదే హెచ్చరిస్తుంది.
ఝాన్సీలక్ష్మి కన్న కొడుకును
చీరతో వీపుకు కట్టి
ఒకే వ్యక్తిగా వ్యవస్థగా
కత్తిచేతబట్టి కదన రంగాన
సామ్రాజ్యాలనే గడగడలాడించిన
బ్రిటిషుసామ్రాజ్యాన్నే ఎదిరించింది
రుద్రమదేవి ఆంధ్రసామ్రాజ్యాన్ని
ఏకైక వనితగా విస్తరింపజేసింది
గార్గి, మైత్రేయి, మల్లమాంబ, మొల్ల
దుర్గాబాయి, సరోజిని, ఇందిర
అందఱూ వనితలే
ఎండకన్నెరుగని అబలలే - అయినా
నాగరికత రూపుమార్చిన, నారీ శిరోమణులు
చీర సింగారించిన స్త్రీజాతి చూడామణులు
ఇంతటి చీర (అందాన్ని) చక్కదనాన్ని
అనురాగాన్ని ఆత్మగౌరవాన్ని
అనుభవాల తెరమరుగులను
అబలల నిర్బలత్వంగా దౌర్భాగ్యంగా భావించి
ఉన్నఊరినీ కన్నవారినీ మరచిన మూర్ఖులలా
కట్టి విడచిన చీరలా విడిచిపారేసి
అడుగులకు మడుగులొత్తడంగా భావించి
ఆడవారి అస్వతంత్రతగా జమకట్టి
'నైటీల' స్వీటు డ్రీమ్సులో తేలిపోతూ
'నైకీషూ'ల అడుగుజాడలలో
నక్కినక్కినడుస్తోంది నేటి స్త్రీ సమాజం
భావ విప్లవాన్ని మరచి
వేషం విప్లవాన్ని పల్లవిస్తోంది
అదే సరి సమానతగా చాటి చెప్తోంది.
'అనాది నుండి నీకు తోడుగా వాదోడుగా
నీ గౌరవం కాపాడుతూ నీకాచ్ఛాదనగా
నీలో భాగంగా మసలిన నన్ను
ముసలిదాన్నిగా భావించి కసిరేశావా
అసహ్యంగా వుందని విసిరేశావా"
అంటూ ఆక్రోశిస్తోంది మీతోటి అబల
ఆగండి క్షణం - వినండి చీర ఆర్తనాదం

- గురజాడ సత్యకుమారి
**Freemont, CA**

---

## శ్రీ మెహరుబాబా చరణ స్మరణం

శీతల చరణం
కోమల చరణం
మధుర చరణం
మెహెరు చరణం

మెహెరు చరణం
పరమ శరణం
పాప హరణం
భవతరణం

చరణ స్మరణం
జ్ఞానస్ఫురణం
మాయ మరణం
జాగరణం

మంత్రవాది శ్రీ రామమూర్తి
**Edison, NJ**

# SRINIVAS S. VASIREDDI, M.D.

*Diplomate American Board of Internal Medicine and Gastroenterology*

606 Roosevelt Avenue
Carteret, New Jersey 07008

2080 Route 35
Holmdel, New Jersey, 07733

Tel: (732) – 796 -0025
Fax: (732) – 796- 0024
Web: www.Mydoctor.com/Vasireddi

*ADMITTING and CONSULTATIVE Privileges at*

- *JFK, Bayshore, Raritan Bay Medical Center ( Perth Amboy and Old Bridge), Rahway and Robert –Wood-Johnson University Hospitals.*

---

Dr. Bala Jonnalagadda, M.D., F.A.A.P.
(female doctor)
Experienced Board Certified Pediatrician



**Friendly, Caring Service for Newborns, Infants, Children, and Adolescents**

Services Include:

- FREE Prenatal Consult
- Well Visits
- Immunizations
- Sick Visits
- School Physicals
- Sports Physicals
- Travel Vaccines

DAY, EVENING, & SATURDAY
APPOINTMENTS AVALIABLE
WALK-INS WELCOMED
24 HOUR EMERGENCY COVERAGE
MOST INSURANCE PLANS/ HMO/
MEDICAID ACCEPTED
CALL: (732) 545-9878
LOCATION: 330 Livingston Avenue
New Brunswick, NJ 08901
*AMPLE PARKING AVALIABLE

# పదవీ విరమణం

నెరిపింది వృత్తిరీత్యా హృద్రోగ వైద్యం
ఏనాడూ పెట్టలేదు హృదయపూర్వకంగా దేవుడికి నైవేద్యం
తప్పదు నాకు త్వరలోనే పదవీ విరమణం
దాని వెనుకనే వచ్చే జరామరణం

ఇంతవరకూ చేయకుండా వదిలిపెట్టిన పనులు
కట్టకుండా తప్పించుకున్న ఆదాయపు పన్నులు
దంతవైద్యులని ఆహ్వానిస్తున్న నోటిలో పన్నులు
కాటరాక్ట్‌లతో దృష్టి తగ్గుతున్న కన్నులు

ఇన్నాళ్ళూ నిన్ను తప్పించుకుంటూ తిరిగిన సతీమణి
అంటుంది, 'నీకీ ఇంట్లో ఏమ్మాత్రంలేదు చెలామణి'
కన్నావు కలలు ఏవిటేవిటో
అవుతావు తప్పక ఒక కౌచ్ పొటేటో.

చల్లారక తప్పదు నీ వేడి రుధిరం
రాకతప్పదు నీకు ఆ బధిరం
పెంచుతావు తప్పకుండా ఒక సిరిబొజ్జ
తెలుసుకో కాదు నీ జీవితం ఒక పూలసెజ్జ

అమ్మ అన్నట్లు తిన్నాను వెండివణ్ణం మామిడిపప్పూ
కానీ చేయకతప్పలేదు నాకు ఈ అప్పూ, సప్పూ.

పోవాలి పుత్రదారగృహాదుల మీద మమకారం
ప్రతీ విషయంలో నేనూ, నా అనే అహంకారం
ఇంత లేటుగా చేసి ఏమిలాభం పూజా పునస్కారం?
గోచరించదు కదా అవ్యక్తమైన ఆ పరమాత్ముని నిరాకారం!

సన్యాసి
**Sacramento, CA**

**November 13, 1998.**

( ఈ భావనలు అజరామరం. అందుకే ఆలస్యానికి రచయితకు క్షమాపణలతో ప్రచురిస్తున్నాం.... కి.ర. )

# గతం పుటలు

గతం పుటల్లో
అక్షరాల రాశులు
జీవితంలో ఘట్టాలను
సాక్షాత్కరిస్తూ
ఆనందాలనూ
విషాదాలను
తలపిస్తూ కలబోస్తూంటే
మనస్సు ఉక్కిరిబిక్కిరవుతోంది
తలపులు తల్లడిల్లుతున్నాయి
ఆనందాక్షరాలను ప్రోగుచేసుకుని
విషాద హాలాహలం తరిమెయ్యాలని
సమరం మొదలెట్టాను
కానీ
గతం పుటల్లోవన్నీ శిలాక్షరాలు
చెక్కుచెదరని ఆ జీవితపుటలన్నీ
నా ఆరాటానికి నవ్వుకుంటున్నాయి
మారని గతంకోసం నా వెతమాని
వర్తమానం పుటలను
సరిచూసుకుంటున్నాను.
మరి నేటి వర్తమానం రేపటికే
గతమవుతుందని
అవగతమయ్యే సరికే
క్షణాలకు రెక్కలొచ్చి విహంగంలా
దూసుకుపోతుంటే
ప్రేక్షకురాలిగా విభ్రాంతితో
వీక్షిస్తూనే ఉన్నాను.

డాక్టర్ తెన్నేటి సుధ
**Hyderabad, AP**

# దివ్య దీపావళి

తిమిరాలు హరియించు దీపావళీ
అపురూప కాంతుల హారావళీ
అనురాగ జ్యోతుల తారావళీ
ఆనందమే దివ్య దీపావళీ.

నారీమణీ సత్యభామామణీ
నరకుని దునిమిన తేజోమణీ
ఆ యుక్తి ఆ స్ఫూర్తి ఆ ధైర్యశక్తీ
మనమిపుడు జూపాలి మహిళామణీ.

చంద్రిక చల్లెను చల్లని పన్నీరు
మల్లిక తీర్చెను ముత్యాల ముగ్గులు
రాధిక కట్టెను రంగుల తోరణాలే
దీపిక పేర్చెను తీపాల ప్రమిదలు.

పాపాయి కన్నులు కాకరపూవులు
బుజ్జాయి నవ్వులు రంగు మతాబులు
చిన్నన్న మాటలు తారాజువ్వలు
అమ్మల మనసులు వెన్నెల దీపాలు.

వదినమ్మ మరదళ్ళ సరససల్లాపాలు
బావామరదుల హాస్యఛలోక్తులు
అమ్మమ్మ ప్రేమంపు తీపి మిఠాయిలు
ఇంటింట నిండెను పండుగ సరదాలు.

సిరినీ హరినీ మరి మరీ ధ్యానించి
సిరిమల్లెలతో పూజించితిమి
సిరులను తూగాలి సర్వ జనావళి
ఆ దినమే దివ్య దీపావళీ.

-సత్యవతి చల్లా
**Matawan, NJ**

**సార్** నాకివ్వాళ రెండు వందలు యడ్వాన్స్ కావాలి. కాదనకుండా యివ్వండి - చాలా అవసరం' - అని విన్నవించుకున్నాడు కాంపౌండర్ వెంకట్రావు. డిస్పెన్సరీ డాక్టరుతో.

'అంత అవసరమే మొచ్చిందయ్యా - మీ ఆవిడ ఊరికి వెళ్తానందా ?'

'కాదు, సార్. ఈమధ్య వొంట్లో బావుండటం లేదు - మంచి డాక్టరెవరికైనా చూపించుకుందామని !'

-ఐ అహల్య
ఏలూరు-2

**నాన్నా** నన్ను మా స్కూలు డ్రామాకి సెలక్ట్ చేశారు - నాకో మంచి పోర్షన్ యిచ్చారు' - అని ఉత్సాహంగా చెప్పాడు విజయ్, తండ్రితో.

'హీరోవా, విలనా, హీరో ఫ్రెండా ? ఏ కారెక్టర్ యిచ్చార్రా ?' అని తండ్రి అడిగాడు.

'అవేమీ కాద, నాన్న పాత్ర.'

'నాకది వొద్దు - మాట్లాడేదైనా యివ్వండి - అని అడుగు మీ టీచర్ని.'

-యమ్ విజయశ్రీ
కర్నూలు-4

### ఎకానమీ

**X:** థాంక్స్ టు అమెరికా. అమెరికా ఎకానమీ వల్ల మన ఇండియా దేశస్థులు కొందరు బిలియనీర్ల లిస్టులోకి వెళ్తున్నారు.

**Y:** థాంక్స్ టు ఇండియా. ఇండియా ఎకానమీ వల్ల విదేశాల్లో ఉన్న కొందరు ఇండియన్స్ కోటీశ్వర్ల అవుతూనే ఉన్నారు కదా.

**X:** అదెలా?

**Y:** ఏముంది? మనీని డీవాల్యువేట్ చేసుకొంటూ పోతూనే వుందిగదా!

### సర్వేశ,

అమెరికానుండి చుట్టపుచూపుగా విచ్చేసిన అల్లుడు గంటగంటకూ సర్వేశ అని జపించడం విన్న సుందరమ్మగారు, అల్లుడి దైవభక్తికి మురిసిపోతూ కూతురితో ''ఏమే అమ్మడూ, మీ ఆయనకు ఎంత దైవభక్తి!'' అన్నారు మెచ్చుకోలుగా. ముసిముసిగా నవ్వుతూ '' నిజమే, మీ అల్లుడికి దైవభక్తి మెండు. సర్వేశ అంటే స్పానిష్ భాషలో బీర్. దాన్ని గురించే ఆయనగారు తలుస్తూంట.''

- బి. బోస్

**PROVIDING SPECIALIZED PEDIATRIC PERSONAL CARE OF INFANTS, CHILDREN AND ADOLESCENTS FOR OVER 15 YEARS**

# DR. VIJAYA RADHAKRISHNA MD. FAAP

**Board Certified Pediatrician and Associate Professor Of Pediatrics at UMDNJ**

Actively teaching medical, PA students and Pediatric residents

Children with disorders including asthma, hyperactivity and attention deficits, childhood nutrition, receive utmost care and counseling. Registered nurses offering online telephone advice during office hours. Also provide Free Prenatal pediatric counseling for expectant parents.

Dr. VAIDEHI JONNA HAS SPECIAL TRAINING IN ADOLESECENT GYNECOLOGY

*Dedicated & Experienced Associates*

**DR. KALPANA REDDY KONDA, DR. VAIDEHI JONNA**
**&**
**DR. RAVI CHENNAPRAGADA**

*Admission Privileges as Senior Pediatrician at Four Hospitals*

| | |
|---|---|
| NEW BRUNSWICK: | RWJH AND ST PETER'S UNIVERSITY HOSPITALS |
| EDISON: | JOHN F KENNEDY MEDICAL CENTER |
| PLAINFIELD : | MUHLENBERG REGIONAL MEDICAL CENTER |

*We Accept Over 20 Health Care Insurance Plans*
*Two Fully Modernized Offices with State of Art Diagnostic Equipment and Computers*

**155 Stelton Road**
**Piscataway, NJ 08854**

**(732) 752-8442**

**2 D Auer Court**
**Willamsburg Commons**
**East Brunswick NJ 08816**
**(732) 390 -7552**

*Monday - Saturday (Day and evening Hours), Separate waiting Room for sick and well care*
*Best of all we communicate in Indian languages*



Sekhar Vemparala MBA, CFP, ChFC, CLU

# American Express Financial Advisors Inc.

## Personal Financial Advice offered in the area of:

1. Estate Planning
2. Asset Management
3. Tax Management

Call today to arrange for a complimentary consultation to discuss your situation.
*Financial advice for changing times.*

**Sekhar Vemparala MBA, CFP, ChFC, CLU**
61 South Paramus Road, Mack Center IV, Paramus NJ 07652

**(800) 437-8526**

AMERICAN EXPRESS®
FINANCIAL ADVISORS

# Shanthi Travel, Inc.

194 DIAMOND BRIDGE AVENUE
HAWTHORNE, NEW JERSEY 07506

**Phone: (973) 423-4444**
**Fax: (973) 423-4459**

AUTHORIZED AGENT FOR AIR INDIA
DELTA, LUFTHANSA & SINGAPORE AIRLINES

FRIENDLY & COURTEOUS SERVICE

FULLY COMPUTERIZED

WE SPEAK TELUGU, HINDI, KANNADA & URDU

ALL DOMESTIC & INTERNATIONAL TRAVEL

TICKETS SENT BY FEDERAL EXPRESS FOR NEXT DAY DELIVERY

COMPLETE VACATION & BUSINESS TRAVEL

Please call
**Satyam Srikonda CTC**
**Shanthi Srikonda CTC**

HOURS
Mon. – Fri. : 10 am - 6 pm
Saturday : 10 am - 2 pm

PLEASE CALL (973) 423-4444 ANY TIME FOR EMERGENCIES

AMERICAN EXPRESS **Travel Agency** Representative

Member ASTA American Society of Travel Agents